RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న"తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 357 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, ఏప్రిల్, 4, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## 38 సొరంగాలు.. - 927 వంతెనలు దాటుకుంటూ..

# వందే భారత్ ట్రైన్

- 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలు...

- జెండా ఊపి ప్రారంభించనున్న మోడీ



**శ్రీనగర్,ఏప్రిల్,3: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటివందే భారత్ రైలును జెండా ఊపిప్రారంభించనున్నారు. దీనితో 272కి.మీ. పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జమ్మూ రైల్వే స్టేషన్‌లో మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున జమ్మూ-కాత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. రైలులింక్ ప్రాజెక్ట్‌గతనెలలో పూర్తయిందని అధికారులు తెలిపారు.** జనవరిలో కాత్రా-కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ అండ్ శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునిక, సమర్థవంతమైన రైలు సేవలను అందిస్తుందని అధికారులు చెబుతున్నారు. దీని గురించి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న ఉధంపూర్ చేరుకుంటారు.

## తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు...

# చర్యలు నిలిపివేయాలి

### 400 ఎకరాల భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**అత్యవసరంగా ఆ భూమిలో కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేమొచ్చిందని ప్రశ్న**

**ఒక్కరోజులో వందల ఎకరాల్లో చెట్లు కొట్టేయడం సాధారణ విషయం కాదన్న సుప్రీంకోర్టు**





**న్యూఢిల్లీ,ఏప్రిల్,3: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చర్యలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను పంపించారు. హైకోర్టు నివేదికను జస్టిస్ గవాయ్ ధర్మాసనం పరిశీలించింది.** చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. కంచ గచ్చిబౌలి వ్యవహారానికి సంబంధించి వార్తా కథనాలను అమికస్ క్యూరీ జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. ఈ కేసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఆ భూమిలో అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏమి వచ్చిందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఒకవేళ అది అటవీ ప్రాంతం కాకపోయినప్పటికీ, చెట్లు కొట్టే ముందు అనుమతులు తీసుకున్నారా అని అడిగింది. ఒక్కరోజులో వందల ఎకరాల్లో చెట్లు కొట్టేయడం సాధారణ అంశం కాదని వ్యాఖ్యానించింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమాధానం చెప్పాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

## కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు...

**కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు**

- కేసీఆర్ పై 2011లో రైల్ రోకో కేసు
- తెలంగాణ హైకోర్టులో ఊరట
- కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం..



**హైదరాబాద్,ఏప్రిల్,3,తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. ఉద్యమ సమయంలో ఆయనపై నమోదైన రైల్ రోకో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. 2011అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్రఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్‌లో రైల్ రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉండగా, కేసీఆర్ పిలుపు మేరకు రైల్ రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. అయితే, రైల్ రోకో జరిగిన సమయంలో కేసీఆర్ అక్కడ లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం, కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

## భద్రాచలంలో రామయ్య కల్యాణానికి

# సర్వం సిద్ధం...



**ఖమ్మం,ఏప్రిల్,3,తెలంగాణ పత్రిక : దక్షిణ అయోధ్య భద్రాచలంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో కల్యాణ బ్రహ్మోత్స వాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు ఆలయ అధికారులు. రామయ్య కల్యాణం ఊరూవాడా నిర్వహించినా కానీ భద్రాచలంలో జరిగే వేడుక ప్రత్యేకతే వేరు. 16వ శతాబ్దంలో పోకల దమ్మక్క అనే భక్తురాలు ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో తాటాకు పందిరి వేసి స్వామివారికి పూజలు చేసింది. ఆ ప్రాంతంలోనే కంచర్ల గోపన్న 1674లో ఆలయాన్ని నిర్మించారు.**

### స్వామివారి దర్శన వేళలు

తెల్లవారుజామున 4.30 గంటలకు సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలుపుతా రు...ఈ సేవలోపాల్గొనాలి అనుకుంటే రూ.200 టికెట్,ఉదయం 5.30 నుంచి 7.00 గంటల వరకు బాలభోగం నివేదిస్తా రు. ఉదయం 8.30నుంచి 9.30గంటల వరకు సహస్ర నామార్చన-ఈ సేవకు దంపతులకు ప్రవేశం ఉంటుంది. టికెట్ రూ. 200, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. మధ్నాహ్నం 3నుంచి రాత్రి 9.30వరకు భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. రాత్రి 7గంటలకు దర్బారు సేవ జరుగు తుంది.. ఈ సేవను చూసేందుకు రూ.100 టికెట్ పై ప్రత్యేక దర్శనం ఉంటుంది. టికెట్లులేనివారుంటే పడమర మెట్లవైపు నుంచి రాజగోపురం గుండా మూల విరాట్టును దర్శించుకోవచ్చు. స్థానికులకు మంగళ, బుధ, గురువారాల్లో సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు తమ గుర్తింపు కార్డుతో 100 రూపాయల టికెట్ మార్గంలో ఉచిత దర్శనం చేసుకోవచ్చు. పర్ణశాల సందర్శించే భక్తులకు 60ఏళ్లు దా టిన వృద్ధులతో పాటూ చంటి పిల్లల తల్లుల కు, దివ్యాంగులు ప్రత్యేక దర్శనం కల్పిస్తారు. భద్రాచలం నుంచి అ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో చేరుకోవచ్చు.ప్రముఖుల ప్రొటోకాల్ దర్శనాల కోసం ప్రత్యేక విభా గాన్ని ఏర్పాటు చేశారు. ఏరూ. 100టికెట్‌పై ఉదయం 7 గంటలకు (ఆదివారం మినహా) భద్రుడి మండపంలో నిర్వ హించే అభిషేకంలో పాల్గొనవచ్చు.

## ఎల్ఆర్ఎస్ ద్వారా వెయ్యి కోట్లు దాటిన ఆదాయం



**హైదరాబాద్,ఏప్రిల్,3,తెలంగాణ పత్రిక :** తెలంగాణ లేఅవుట్ల క్రమబద్ధీకరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. అధికారులు తెలిపినప్రకారం మున్సి పాలిటీల పరిధిలో మొత్తం 15.27 లక్షల ఎల్ఆ ర్ఎస్ దరఖాస్తులు రాగా, వాటిలో 15, 894 తిరస్కరణకు గురయ్యాయి. వాటిలో 6.87 లక్షల ప్రాసెస్ అయ్యాయి. ఎల్ఆర్ఎస్ ఫీజు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 8.65 లక్షలు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు. ప్రొసీడింగ్స్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58,032గా ఉన్నాయి.

## విద్యార్థులకు అండగా బీజేపీ: రఘునందన్

**హైదరాబాద్,ఏప్రిల్,3,తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల వ్యవహారానికి సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన ఉత్తర్వులపై బీజేపీ నేత,మెదక్ లోక్‌సభ సభ్యుడు రఘునందన్ రావు స్పందించారు.కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల విషయంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే ఈకోర్టు ఆదేశాలు వెలువడ్డాయని రఘునందన్ రావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ భూముల పరిరక్షణ కోసం తాము సైతం పోరాటం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు.

## సన్న బియ్యంతో సంబర పడుతున్న ప్రజలు..



**తెలంగాణపత్రిక ఏప్రిల్ 3: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనేతొలిసారిగా నిరుపేదలకు సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో పేద ప్రజలకు సన్న బియ్యం పథకం పేదలకు వరంల మారిందని ప్రశంసలు వినిపిస్తున్నాయి. నిరుపేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న బియ్యంపక్కదారి పడుతున్న వైనంపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసేందుకు ఇస్తున్న బియ్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాల ని దేశంతో ప్రారంభించిన సన్న బియ్యం పథకం సత్ఫలితాలను ఇస్తుందని చెప్పవచ్చు.ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా చౌక ధర దుకాణాల్లో దుడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం ఇవ్వడం పేదల మోహన్ లో నవ్వులు విరుస్తున్న. సన్న బియ్యం పథకం సత్ఫలితాలను ఇస్తుందనే చెప్పవచ్చు.**

## మంత్రి పదవి రేసులో జానారెడ్డి..?



**హైదరాబాద్, ఏప్రిల్,3,తెలంగాణ పత్రిక :** మంత్రి పదవుల రేసులోకి జానారెడ్డివచ్చారు అయితే ఆయన కోసం కాదు రంగారెడ్డి జిల్లా కోసం ఆయన లేఖ రాశారు. మంత్రి వర్గంలో రంగారెడ్డి జిల్లాకు ప్రాతి నిధ్యం కల్పించాలని కోరుతూ ఆయన లేఖరాశారు. నల్లగొండ జిల్లాకుచెందిన జానారెడ్డి రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కావాలని,హైకమాండ్ కు సిఫారసు చేయడం వెనుక అంతు బట్టని రాజకీయం ఉందని అనుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారు. ఇబ్రహీంపట్నం నుంచిమల్ రెడ్డి రంగారెడ్డిమాత్రమే గెలిచారు. ఆయన మంత్రిపదవి కోసం సీరియస్ గా ప్రయత్ని స్తున్నారు. కానీరెడ్డి సామాజికవర్గంలో ఎక్కువ మంది ఆశావహు లు ఉండటంతో ఆయనపేరు పరిశీలనలోకి రావడంలేదు. జానారెడ్డి ఇప్పుడు పవర్ ఫుల్‌గా కనిపిస్తూండటంతో ఆయ నను మల్ రెడ్డి సంప్రదించినట్లుగా తెలుస్తోంది. అదే సమయ ంలో మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అవకాశాలను కూడా దెబ్బకొట్టినట్లుగా ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## నల్గొండలో రేషన్

# రాజకీయం..!?

### ఎంపీ రఘువీర్ ను అవమానించారని ప్రోటోకాల్ రగడ...!


### జానారెడ్డి ఎంట్రీతో రసవత్తర పోరు - జిల్లా రాజకీయాల్లో కొత్త సమీకరణాలు..?



**నల్గొండ,ఏప్రిల్,3,తెలంగాణ పత్రిక:** నల్గొండ జిల్లాలో ప్రారంభమైన రేషన్ పంపిణీ కార్యక్రమం రాజకీయ రగడకు దారితీసింది.తాజాగా నల్గొండ జిల్లాకనగల్ మండలం, జి యడవెల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమంలో ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డిని అవమానించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్టేజిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అయన ఫోటో ప్రచురితం చేయకుండా అవమానాపరిచారని, ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు వ్యవహరించారని ఎంపి అనుచరులు మండిపడుతున్నారు.ఈ వ్యవహారం నల్గొండ జిల్లా రాజకీయాల్లో కొత్త చిచ్చు రేపింది. ప్రస్తుతంఈ వ్యవహారం నల్గొండ జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జానారెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి రాజకీయ సమీకరణాలు ఈ వివాదానికి ఆజ్యం పోస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారితీశాయి. మంత్రి మాట్లాడుతు గత ప్రభుత్వం 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 5లక్షల రూపాయలతో ఇందిర మ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. అయితే,ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్రంగా విబేదిస్తున్నాయి..గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను మంత్రి తక్కువచేసి మాట్లాడుతున్నారని,ఇది సరికాదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాక, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డిని అవమానించడం కూడా రాజకీయంగా బిఆరెస్ నేతలు ఉపయోగించుకుంటున్నారు. ఈ వ్యవహారం జిల్లా రాజకీయాల్లో తీవ్రచర్చనీయాంశంగా మారింది. నల్గొండ జిల్లాలో జానారెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి రాజకీయ సమీకరణాలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోస్తున్నాయట.

## సుహాసినికే... టీడీపీ పగ్గాలు..?!

### నందమూరి కుటుంబానికి కీలక బాధ్యతలు..



**హైదరాబాద్,ఏప్రిల్,3,తెలంగాణ పత్రిక :** తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబుప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారాలోకేష్‌ను ప్రమోట్ చేస్తూనే..నందమూరి కుటుంబాన్ని కలుపుకెల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు ఏపీ రాజకీయాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. అటు వెండితెరను సైతం ఏలింది ఆ కుటుంబం. అయితే ఇప్పుడు నందమూరి కుటుంబం నుంచి సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేదు. అదే ఆ కుటుంబ అభిమానులకు లోటు. తెలుగుదేశం పార్టీలో నందమూరి కుటుంబం ప్రాతినిధ్యం పెరగాలన్నది వారి నుంచి వస్తున్న డిమాండ్. అయితే దీనిని పరిగణలోకి తీసుకున్నారట చంద్రబాబు. అందుకే నందమూరి కుటుంబానికి కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరోవైపు నందమూరి కుటుంబంలో ఉన్న విభేదాలు ఒక్కొక్కటి సమసి పోతుండగా.. తామంతా ఒక్కటేనని చెప్పేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి



సదాశివపేట, ఏప్రిల్ 3( తెలంగాణ పత్రిక): ఈరోజు వెల్టూరు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీజిఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిద్దన్న, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, ఎమ్మార్వో సరస్వతి, నవీన్, ప్రభు డీలర్, గ్రామ పెద్దలు, మహిళలు,లబ్ధిదారులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## చేర్యాల పట్టణంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి



చేర్యాల, ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీకి ఘనంగా నివాళులర్పించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షణం క్షణం హైందవ సామ్రాజ్య స్థాపనే ధ్యేయంగా అవిశ్రాంత పోరాటాలు చేసిన ధీరుడు కణం కణం స్వాభిమాన ప్రకటనమే ధర్మంగా జీవించిన వీరుడు పరాయి పాలకుల గుండెల్లో సింహస్వప్నమై నిదురించిన హైందవ కేసరీ మొగిలాయిల ఆరాచకత్వాన్ని అంతమొందించే ఆయుధమై నిలిచి భారతీయుల శౌర్య పరాక్రమాలకు పరాకాష్టగా నిలిచిన సాహస ఝరి హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఖిపుణ్యతిథి సందర్భంగా వారికి వినమ్ర నివాళులు సమర్పించిన అభిమానులు ఈకార్యక్రమంలో పాల్గొన్న బొంగరం జితేందర్ రెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, మాలిపెద్ది బాలలింగం, దేశపతి చైతన్య శర్మ, రాళ్ల బండి చందు, పెద్ది రమేష్, దాసరి అనిల్, పూసనాల వీరేశం, వడ్లకొండ సంజీవులు, యాంసాని శివకుమార్, చిట్ట నాగరాజు, ఓరిగంటి శ్రీకాంత్, గర్నపల్లి బాలకృష్ణ, వడ్లకొండ ఆంజనేయులు, జగదీశ్వర్, గందె శ్రీనివాస్, సాయికుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారులి

## న్యాల్కల్ దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03 దొరల దురాగతాలపై తిరగబడిన బహుజన ఆత్మగౌరవ ప్రతీక,నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు స్వర్గీయ దొడ్డి కొమురయ్య గారి జయంతి సందర్భంగా మాల్గి గ్రామ బి ఆర్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ వారితో పాటు మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి కురుమ సంఘం నాయకులు ఘలప్ప సిద్దూ అనిల్ సాయినాథ్ పంచాక్షరి శాలివాన్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్.ఎ-2పరీక్షా పత్రాలు పంపిణీ...

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3,, (తెలంగాణ పత్రిక):: సదాశివపేట మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఈనెల 9 నుంచి 17 వ తేదీ వరకు జరుగు సమ్మెటివ్ అసెస్మెంట్ (ఎస్.ఎ)-2 పరీక్షా పత్రాలు సదాశివపేట మండల వనరుల కేంద్రం లో అందుబాటులో ఉన్నాయని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.అట్టి పరీక్షా పత్రాలను వారి పాఠశాలకు తీసుకు వెళ్ళవలసిందిగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేసారు. పరీక్షలను టైం టేబుల్ ప్రకారం అన్ని పాఠశాలల్లో నిర్వహించి, ఆ పేపర్లను వెంటనే మూల్యాంకనం చేసి మార్కులను రికార్డు చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మోసిన్ రామకృష్ణ శివశంకర్,అక్బర్,సిఆర్పి రాజేశ్వర్ మొదలగువారు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.



# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు...

**- ఈ పథకం నిరుపేదల కుటుంబాలకు ఒక వరం...ఎమ్మెల్యే-లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**



మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3,, (తెలంగాణ పత్రిక):: మెదక్ జిల్లాపాపన్నపేట మండలం కేంద్రాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ పాపన్నపేట మండలానికి సంబంధించిన 45 రేషన్ షాపుల గాను 15,556 రేషన్ కార్డులు కలవని దీని ద్వారా 50 వేల 102 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు.. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించాం. అని వివరించారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. అనే ఉద్దేశంతో ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. అని చెప్పారు.ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాం. అని వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలని సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి అధికారులు ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ప్రభుత్వం తొలగించాలి

## గ్రామ ప్రజలమంతా కలిసి ప్రత్యక్షంగా మేమే తొలగించేస్తా....

**- సామరస్యంగా గాందేవాదంతో నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని ఆగ్రహించిన గ్రామాల మహిళలు ప్రజలు ప్రత్యేకంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు..-ఉద్యమాల పురికి గడ్డ పునికి ఉచ్చుకున్న నల్లవల్లి గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలి...**



సంగారెడ్డి,/గుమ్మడిదల ఏప్రిల్, 03 తెలంగాణ పత్రిక డంపింగ్ యార్డ్ ప్రభుత్వం తొలగించే నిర్ణయం తొందరగా తీసుకోకుంటే గ్రామ ప్రజలమంతా కలిసి ప్రత్యక్షంగా మేమే తొలగిస్తామని సామరస్యంగా గాంధీయవాదంతో నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని ఆగ్రహించిన గ్రామ ప్రజలు మహిళలు యువకులు రైతులు ప్రత్యక్షంగా పోరాటానికి సిద్ధం కావాలని ఉద్యమాల పురిటిగడ్డ పునికిబుచ్చుకున్న నల్లవల్లి గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమయ్యే సమయం ఆసన్నమవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు గురువారం నాటికి 58 రోజులు నిరవధిక సమ్మెలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులతో పాటు ప్రాంత ప్రజా ప్రతినిధులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు కేవలం జిల్లా సిపిఐ(ఎం) పార్టీ నాయకుల మద్దతుతో ఇన్ని రోజులు సామరస్యంగా గాందేయ మార్గంలో నిరవధిక సమ్మెలు కొనసాగించామని ఇక రాష్ట్ర ప్రభుత్వం సామరస్యంగా వెళితే స్పందించకపోవడంతో మండల ప్రజలమంతా కలిసి ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది వెంటనే మరో కారంచేడు ఉద్యమం లాగా కాకముందే రాష్ట్ర ప్రభుత్వం పచ్చని పల్లెటూరు వాతావరణం లో విషం చిమ్మే డంపు యార్డును ఏర్పాటు చేస్తే సామాన్య రైతులు మహిళలు కూడా ఊరుకునే పరిస్థితిలో లేమంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం కొలువుతీరిన నూతన ప్రభుత్వం కనీసం



ప్రజల సమస్యలు పరిష్కరిస్తారాని గత 58 రోజుల నుండి నిరవధిక సమ్మెలు చేసుకుంటూ సంబంధిత శాఖ అధికారులందరి వద్దకు వెళ్లి తమ గోడును ప్రాంతంకు జరిగే నష్టాన్ని వివరించినట్లు తెలిపారు ఎక్కడ వెళ్లిన నాడు నేడు అంటూ కాలయాపన చేస్తున్నారని ప్రాంత ప్రజల ఓపిక నశించిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇక ప్రత్యక్ష పోరుకు దిగితేనే ప్రభుత్వం దిగివస్తుందని రానున్న రెండు మూడు రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేసుకుని రంగ ప్రవేశం చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేసి ప్రాంత ప్రజలు రైతుల మనోభావాలను గుర్తించి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డ్ ను తొలగిస్తున్నట్లు ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే...

మెదక్ జిల్లా ప్రతినిధి,, ఏప్రిల్ 3,, (తెలంగాణ పత్రిక):: ప్రజల ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకం నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలవుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. గురువారం శంకరంపేట (%=%) మండలంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలి భవిష్యత్ తరాలు ఉన్నత స్థానంలో ఉండాలని అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఏడుపాయల అమ్మవారి దేవాలయం, మెదక్ చర్చి, శంకరంపేట మండలం అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంటాయన్నారు 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేసుకున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవాలి డాక్టర్ గా బయటకు రావాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళా సోదరీమణులు ఆశీర్వాదం ఉండాలని, భవిష్యత్తులో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు శంకరంపేట ఆర్ మండలంలో 25 రేషన్ షాపులకు గాను 11,411



కార్డుదారులకు 38,662 కుటుంబ సభ్యులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, ఎక్కడా కూడా లాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..

## అమరజీవి దొడ్డి కొమరయ్య త్యాగం వెలకట్టలేనిది

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 03 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం రాజపేట మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం,దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు.పీడిత వర్గాల విముక్తి కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాన్ని వెలకట్టలేమన్నారు.దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు సాగాలన్నారు.



## హెచ్ సి యు కార్యక్రమం కి తరలిన ఏబీవీపీ నాయకులు ముందస్తు అరెస్ట్



తెలంగాణ పత్రిక/ కొల్చారం/హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (HCU) భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతంఇది విద్యార్థి హక్కులపై దాడి!ఇది అధికార దుర్వినియోగం!క్యాంపస్‌లో 400 ఎకరాలభూమినిప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. అధికార బలంతో, అక్రమ అరెస్టులతో, ప్రకృతిని నాశనం చేయాలని చూస్తే ఊరుకునే పరిస్థితి లేదు,విద్యార్థులపై దమనకాండ ఆపాలి!%ఎజఖ% భూములను రక్షించాలి! విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుంది! రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదు అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్ కిరణ్, ఎబివిపి కార్యకర్త భాను ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



సదాశివపేట, ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక ): టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో వెంకటపురం గ్రామంలో మార్కండేయ నగర్ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 11,25000 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారు ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్దన్న, తాజా మాజీ ఎంపీటీసీలు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇమ్రాన్, మాజీ సర్పంచులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శైలేందర్ రెడ్డి, శివకుమార్, యూసఫ్, మండల నాయకులు నవీన్, సంజీవరెడ్డి, అశోక్, మధు, తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ....





మెదక్ జిల్లా ప్రతినిధి,, ఏప్రిల్ 3,, (తెలంగాణ పత్రిక):: హత్నూర మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన ?13,15,000 విలువైన చెక్కులను తెలం గాణ పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ప్రభుత్వ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ కుటుంబాలకు ఈ సహాయం ఎంతో దోహదం చేస్తుందనీ అన్నారు. ప్రజా సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తానని ఆవుల రాజిరెడ్డి గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి నిబద్ధతతో పని చేస్తుందని ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,టపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీం,మండల పార్టీ అధ్యక్షులు కర్రె క్రిష్ణవిట్టల్ రెడ్డి సత్యం,హరీష్ వర్ధన్,వీరాస్వామిఆంజనేయులు, వరిగుంతమ్ క్రిష్ణ సురేందర్ రెడ్డి,శ్రీను నాయక్, సాదిక్,భాస్కర్ పయాజ్ యాదవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు..

## రామానగరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సత్తుపల్లి, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి మండలం, రామానగరం గ్రామం లో ఐకేపి డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఏవో, ఏఈవో, వెలుగు సిసి, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఇబ్బందుల్లో నల్ల సముద్ర నౌకా ఒప్పందం?

నల్ల సముద్ర ప్రాంతంలో నౌకల స్వేచ్ఛా రవాణా, ఇంధన వ్యవస్థలపై అమెరికా, రష్యా, ఉక్రెయిన్ మధ్య కుదిరిన ఒప్పందం ఇబ్బందుల్లో పడిందా అంటే వస్తున్న వార్తలు దాన్నే సూచిస్తున్నాయి. పరస్పరం ఇంధన వ్యవస్థల మీద దాడులు చేసుకోకూడదనేది ఒధన వ్యవస్థలపై పరస్పరం దాడులు జరుపుకున్నాయా లేదా అన్నదాన్ని పక్కన పెడితే మిగిలిన దాడులు యథాప్రకారం కొనసాగుతూనే ఉన్నాయి.ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో శాంతికి సుముఖంగా ఉన్న కూటమి పేరుతో గురువారం నాడు పారిస్‌లో సమావేశమైన దేశాల వైఖరి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. రష్యా కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిందని, ఉక్రెయిన్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ గురించి స్పందించలేదని సమావేశం జరగక ముందే ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ధ్వజమెత్తాడు. ఉక్రెయిన్‌కు మరో రెండు బిలియన్ల యూరోల మిలటరీ సహాయాన్ని ఫ్రాన్సు ప్రకటించింది. ఆయుధాలను వేగంగా తరలించటానికి నిర్ణయించింది. ఇది అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. బ్రిటన్, ఫ్రాన్సు దేశాల చొరవతో జరుగుతున్న పారిస్ సమావేశం ఉక్రెయిన్‌లో శాంతి స్థాపక దళాల ఏర్పాటు గురించి చర్చించనుంది. అక్కడ నాటో దళాలకు అలాంటి పాత్రను అంగీకరించేది లేదని రష్యా ముందుగానే స్పష్టం చేసింది. తాజా దాడులను ఉటంకిస్తూ మాస్కో వైపు నుంచి నిజమైన శాంతికి ప్రయత్నాలు లేవని, అందువలన కొత్త ఆంక్షలు అమలు జరపాలని పారిస్ సమావేశానికి వెళ్లే ముందు జెలెన్‌స్కీ చెప్పాడు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగిసిన వెంటనే రష్యాతో పశ్చిమ దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావటానికి దశాబ్దాలు పడుతుందని, ఎందుకంటే విశ్వాసం లేకపోవటమే అన్న నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే వ్యాఖ్య పరిస్థితి సంక్లిష్టతను వెల్లడిస్తున్నది. అలాంటి ఐరోపా దేశాలు అమెరికా మాటలను నమ్మి పుతిన్‌తో రాజీకి వస్తాయా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ పూర్వ రంగంలో పారిస్ సమావేశం పరిస్థితిని సమీక్షించటం తప్ప వెంటనే నూతన కార్యాచరణను చేపట్టే అవకాశాలు పరిమితం.ఇదిలా ఉండగా ఉక్రెయిన్ పోరులో రష్యా అతి పెద్ద భాగస్వామిగా ఉన్న చైనా వైఖరి మార్చుకుంటున్నట్లు కొంత మంది ఊహాగానాలతో మీడియా వార్తలను నింపుతున్నారు.దీనిలో ప్రధాన అంశం. దీన్ని ఉల్లంఘించినట్లు రెండు దేశాలు బుధవారం నాడు పరస్పరం ఆరోపించుకున్నప్పటికీ అమెరికా రంగంలోకి దిగితే పరిస్థితి చక్కపడవచ్చు. అయితే తమ వ్యవసాయ, ఎరువుల ఎగుమతి లావాదేవీలకు సంబంధించి తమ రిజర్వు, వ్యవసాయ బ్యాంకులు, ద్రవ్య సంస్థల మీద ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తేనే తమ వైపు నుంచి ఒప్పందం అమలు జరుగుతుందని అంటూనే మార్చి 18 నుంచి తాము ఎలాంటి దాడులు చేయలేదని రష్యా అంటోంది. అదంతా నిజం కాదు, ఆ రోజు నుంచి ఇప్పటికి ఎనిమిది ఇంధన వసతులపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ ప్రత్యారోపణ చేయగా క్రిమియా లోని గ్యాస్ నిల్వలతో సహా తమ పైప్‌లైన్ల మీద జెలెన్‌స్కీ సేనలు దాడి చేసినట్లు పుతిన్ యంత్రాంగం ప్రకటించింది. మధ్యవర్తిగా ఉన్న అమెరికా వైపు నుంచి ఇది రాసిన సమయానికి ఎలాంటి స్పందన, ప్రకటన వెలువడలేదు. ఈ ఒప్పందంతో ఐరోపా యూనియన్‌కు ఎలాంటి ప్రమేయం, పాత్ర లేదు. రష్యా సైనిక చర్యకు ప్రతిగా అమెరికాతో పాటు ఐరోపా దేశాలు కూడా ఆంక్షలు అమలు జరుపుతున్నాయి. బేషరతుగా ఉక్రెయిన్ నుంచి పుతిన్ సేనలు వైదొలిగితేనే తాము వాటి ఎత్తివేత గురించి ఆలోచిస్తామని ఐరోపా యూనియన్ ఇప్పటికే ప్రకటించింది. దీని గురించి అమెరికా నుంచి ఎలాంటి ప్రతిపాదన వెలువడలేదు. అందువలన ఏం జరుగుతుంది, ఒప్పందం ఎలా అమలు జరుగుతుందనేది ఎవరూ చెప్పలేని స్థితి. ఇంధన వ్యవస్థలపై పరస్పరం దాడులు జరుపుకున్నాయా లేదా అన్నదాన్ని పక్కన పెడితే మిగిలిన దాడులు యథాప్రకారం కొనసాగుతూనే ఉన్నాయి.ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో శాంతికి సుముఖంగా ఉన్న కూటమి పేరుతో గురువారం నాడు పారిస్‌లో సమావేశమైన దేశాల వైఖరి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. రష్యా కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిందని, ఉక్రెయిన్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ గురించి స్పందించలేదని సమావేశం జరగక ముందే ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ధ్వజమెత్తాడు. ఉక్రెయిన్‌కు మరో రెండు బిలియన్ల యూరోల మిలటరీ సహాయాన్ని ఫ్రాన్సు ప్రకటించింది. ఆయుధాలను వేగంగా తరలించటానికి నిర్ణయించింది. ఇది అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. బ్రిటన్, ఫ్రాన్సు దేశాల చొరవతో జరుగుతున్న పారిస్ సమావేశం ఉక్రెయిన్‌లో శాంతి స్థాపక దళాల ఏర్పాటు గురించి చర్చించనుంది. అక్కడ నాటో దళాలకు అలాంటి పాత్రను అంగీకరించేది లేదని రష్యా ముందుగానే స్పష్టం చేసింది. తాజా దాడులను ఉటంకిస్తూ మాస్కో వైపు నుంచి నిజమైన శాంతికి ప్రయత్నాలు లేవని, అందువలన కొత్త ఆంక్షలు అమలు జరపాలని పారిస్ సమావేశానికి వెళ్లే ముందు జెలెన్‌స్కీ చెప్పాడు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగిసిన వెంటనే రష్యాతో పశ్చిమ దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావటానికి దశాబ్దాలు పడుతుందని, ఎందుకంటే విశ్వాసం లేకపోవటమే అన్న నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే వ్యాఖ్య పరిస్థితి సంక్లిష్టతను వెల్లడిస్తున్నది. అలాంటి ఐరోపా దేశాలు అమెరికా మాటలను నమ్మి పుతిన్‌తో రాజీకి వస్తాయా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ పూర్వ రంగంలో పారిస్ సమావేశం పరిస్థితిని సమీక్షించటం తప్ప వెంటనే నూతన కార్యాచరణను చేపట్టే అవకాశాలు పరిమితం.ఇదిలా ఉండగా ఉక్రెయిన్ పోరులో రష్యా అతి పెద్ద భాగస్వామిగా ఉన్న చైనా వైఖరి మార్చుకుంటున్నట్లు కొంత మంది ఊహాగానాలతో మీడియా వార్తలను నింపుతున్నారు. భారత్, చైనా తటస్థంగా ఉన్నాయి తప్ప రష్యాకు మద్దతు ఇచ్చాయనటమే పెద్ద వక్రీకరణ. రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు. అమెరికా–రష్యా రాజీపడి దగ్గరైతే ఐరోపా దేశాలు చైనాకు దగ్గర కావచ్చని గతంలోనే జోశ్యాలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు పశ్చిమ దేశాల దళాలను నియోగించాలన్న ప్రతిపాదనకు చైనా మద్దతు తెలిపినట్లు చెప్పటానికి ఆధారాలేమిటో తెలియదు. ఈ సంక్షోభం త్వరగా పరిష్కారం కావాలని చైనా గతంలోనే బహిరంగంగా ప్రకటించింది తప్ప ఎవరికీ మద్దతు ఇవ్వలేదు, ఖండించనూ లేదు. అయితే పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నది, అదే భారత్ కూడా చేసింది. శాంతి స్థాపక వ్యవహారాల చొరవలో తమ ప్రమేయం గురించి సీ జిన్‌పింగ్ వాకబు చేస్తున్నట్లు జర్మన్ పత్రిక ఒకటి రాసిన ఆధారం ఐరోపా వ్యవహారాల్లో చైనా ప్రమేయా నికి అమెరికా అంగీకరిస్తుందా? దాని అనుయాయులుగా ఉన్న పశ్చిమ ఐరోపా ధనిక దేశాలు సరేనంటాయా? ఇప్పటికైతే ఊహాజనితమే, ప్రపంచ రాజకీయ చిత్రపటమే మారిపోతుంది !

## యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నూనె కుమార్ యాదవ్



కొండపాక, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక): అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చింతల రవీందర్ యాదవ్ ను బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కలిసి శాలువాతో సన్మానించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం యాదవ సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్ హైదరాబాదు నుండి కరీంనగర్ వెళ్తుండగా మార్గ మధ్యలో దుద్దెడ హరిత హోటల్ వద్ద కాసేపు ఆగారు. ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్, మామిండ్ల ఐలయ్య యాదవ్ కలిసి మాట్లాడుతూ నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికై, మొట్టమొదటిసారిగా సిద్దిపేట జిల్లాకు విచ్చేసిన సందర్భంగా చింతల రవీందర్ యాదవ్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. నూతనంగా అధ్యక్షులు యాదవజాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడే, సేవా దృక్పథంగల చింతల రవీందర్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికల కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలపట్ల, ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలపట్ల యాదవ జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని త్వరలోనే జిల్లాలు, మండలాలు, గ్రామాల వారిగా కమిటీలను వేసి తెలంగాణ రాష్ట్రంలో యాదవ సంఘాన్ని పటిష్ట పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్, జిల్లా యువత అధ్యక్షులు రాము యాదవ్, జిల్లా నాయకులు మీసం నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు కలిగిన అందరికీ సన్నబియ్యాన్ని అందజేయాలి

### - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



కొండపాక, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక): జిల్లాలో రేషన్ కార్డు కలిగిన అందరికీ సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరపాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి పేర్కొన్నారు. గురువారం కొండపాక మండలంలోని బందారం గ్రామంలో గల చౌక ధరల దుకాణం నంబర్ 3815010 నందు సన్నబియం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. చౌక ధరల దుకాణంలో 621 రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని, ప్రతినెల 580 మంది రేషన్ కార్డు దారులు తప్పకుండా సరుకులు తీసుకుంటారని, ఈ నెల సన్న బియ్యం 125 క్వింటాళ్లు వచ్చాయని, రేషన్ డీలర్ బైతి స్వామి కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లాలో అన్ని రేషన్ షాపులలో రేషన్ కార్డుదారులకు అందజేస్తున్నామని, పంపిణీ వ్యవస్థలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ఈ– పాస్ మెషిన్ లలో అప్లోడ్ చేశాకే బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు సరుకులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ కు తెలిపారు. అలాగే రిజిస్టర్లు తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సైతం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేస్తున్న ఆరు కిలోల సన్న బియ్యం తీసుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం సన్న బియ్యం పంపిణీ చేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి


### - సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎన్నికల ఇచ్చిన కనీస వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో పెండింగ్ వేతనాలు వెంటనే జమ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి తునికిమహేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి మాట్లాడుతూ ఎన్నికల ముందర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తాం.. అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని విమర్శించారు. అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 19 తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్, జిల్లా నాయకులు, ప్రభాకర్,రాజమౌళి,కనకయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిది "బుల్డోజర్" పాలనే..!

### - విద్యార్థులకు మద్దతుగా సిద్దిపేటలో బిఆర్ఎస్వి ర్యాలీ- జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రజా పాలన కాదు... కేవలం బుల్డోజర్ పాలనే అని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి అన్నారు. హెచ్ సి యూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నాం..సెలవు దినాలలో బుల్డోజర్లు పంపి అడవులను ధ్వంసం చేయడం రేవంత్ సర్కార్ కి సిగ్గుచేటు అని ఎద్దేవా చేస్తూ విద్యార్థులకు మద్దతుగా గురువారం సిద్దిపేటలో బిఆర్ఎస్వి ర్యాలీ నిర్వహి.. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి విరమింప చేశారు. ఈసందర్భంగా చిన్నకోడూరు మండల అధ్యక్షుడు గుజరాజు, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, నారాయణరావుపేట మండల అధ్యక్షులు ఆకుల సతీష్, నంగునూరు మండల అధ్యక్షులు గోవిందరం రవితో కలిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి మాట్లాడారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన ఆస్తిని, పర్యావరణం లేకపోతే ఇతర రాష్ట్రాల్లో జరిగిన విధ్వంసం జరుగుతుందని ఎన్నో కళ్ళబుల్లి మాటలు చెబుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేసి ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న భూములను అమ్మడం దేనికి అని ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రాంత ప్రజల ఆయువు హెచ్ సి యూ అటవీ ప్రాంతం, అటువంటి యూనివర్సిటీ భూమిని రేవంత్ రెడ్డి తన ఆదాయ సమీకరణల కోసం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించుటను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. హెచ్ సి యూ భూమిని యూనివర్సిటీకి కేటాయించాలని విద్యార్థులు చేస్తున్న స్వచ్ఛంద నిరసనను రేవంత్ రెడ్డి సర్కారు పెయిడ్ ఆర్టిస్టులుగా.. గుంట నక్కలుగా పోల్చడం సరికాదని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై పోలీసు బలగాలతో కేసులు నమోదు చేస్తూ, అడ్డు వచ్చిన విద్యార్థులను ఇష్టరీతిగా కొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నాడు రాష్ట్రంలో పదవులు పొందడం కోసం రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇదే హెచ్ సి యూ యూనివర్సిటీకి వచ్చి విద్యార్థులకు అండగా ఉంటామని చెప్పి వెళ్ళాడు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు వీపులు పగలగొడుతుంటే ఎందుకు పెదవి విప్పడం లేదన్నారు. ఎన్నో రకాల వన్య ప్రాణులకు ఔషధ మొక్కలకు నిలయమైన హెచ్ సి యూ అడవిని వందలాది బుల్డోజర్లతో నేలమట్టం చేయడానికి ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత ప్రజా సమస్యల మీద కాదు..

రాష్ట్రంలో ఉన్న భూముల పైన దృష్టి సారించిందన్నారు. హెచ్ సి యూ భూములను తిరిగి యూనివర్సిటీకి అప్పగించేంతవరకు విద్యార్థులతో కలసి బిఆర్ఎస్వి పోరాటం చేస్తుందని.., రాష్ట్ర ప్రభుత్వం మరింత మొండిగా వ్యవహరిస్తే మరో విద్యార్థి ఉద్యమానికి సిద్దిపేట విద్యార్థి విభాగం కదిలి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు భూక్య బిక్షపతి నాయక్, పెరిక మధు, పడిగె ప్రశాంత్, తప్పట పరుశురాములు, గుర్రం సతీష్ కురుమ నరేష్, పిట్ల రాకేష్, పడిగ లింగం,

దుర్గం దినేష్, కుంచం రమేష్, పిట్ల వంశీ, చెట్టుపల్లి భానుచందర్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, దబ్బేట మహేష్, పిట్ల భాస్కర్, బత్తుల ఆకాశ్, పాపగారి శ్రీకాంత్, సంపంగి శ్రీకాంత్, పొన్నాల నాగరాజ్, ఎరుపుల హరికృష్ణ, కార్ రమేష్, పరశురాములు, గణపురం సాయి, కొట్టం ఎలారెడ్డి నరేష్ గుండెల్లి నాగరాజు, యోగేష్, దాసరి రమేష్, సాయి రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తైబజార్ వేలం పాట పంచాయతీ కార్యదర్శి చక్రపాణి

కొండపాక, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక ): గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కొండపాక మండలం దుద్దెడ గ్రామపంచాయతీలో నేడు తైబజార్ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. డీఎల్పిపిఒ ఆదేశాలతో దుద్దెడ గ్రామపంచాయతీ వద్ద ఉదయం 10:30 గంటలకు వేలంలో పాల్గొనే వారు పది వేల రూపాయలు డిపాజిట్ చేయాలనీ ఆయన సూచించారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొని గ్రామాభివృద్ధికి సహకారం అందించాలన్నారు.

## ఉప్పు లింగాపూర్ లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



వెల్దుర్తి మండలం ఏప్రిల్ 03తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఉప్పులింగాపూర్ గ్రామంలో గురువారం జిల్లా గ్రంథాలయ బోర్డ్ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నిరుపేదలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందజేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి సన్న బియ్యం పంపిణీ చేపడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తల్లారి మల్లేష్, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గ గౌడ్, సుదర్శన్, డీలర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ మహాసభను విజయవంతం చేయాలి



సదాశివపేట ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక)ఈనెల 27న వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ కార్యక్రమం గురించి గురువారం సదాశివపేట పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 27న జరిగే మహాసభకు సదాశివపేట పట్టణం నుండి పెద్ద సంఖ్యలో ముఖ్య కార్యకర్తలు తరలి వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఇంద్రమోహన్ గౌడ్, సాతాని శ్రీశైలం, మోబిన్, నజీర్, విద్యాసాగర్ రెడ్డి, ప్రకాష్, సత్యం, యువత అధ్యక్షులు నాని, బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇన్చార్జిలు నాగుల విజయకుమార్, దిడిగె నాగేష్, అవినాష్, బరాడి శివ, ఫణి కృష్ణ, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ సమసమాజ స్థాపనకు దొడ్డి కొమురయ్య కృషి



నంగునూరు, ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక): తెలంగాణలో స్వేచ్ఛ, సమ సమాజ స్థాపన కోసం దొడ్డి కొమురయ్య ప్రాణ త్యాగం చేశాడని కురుమ సంఘం నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు బెదురు తిరుపతి అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని నిజాం రజాకార్లతో తలపడిన నిప్పు కణిక అని పేర్కొన్నారు. తెలంగాణ స్వేచ్ఛ, సమ సమాజం కోసం ప్రాణ త్యాగం చేసి అమరుడు అయ్యాడని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు నకీర్త రాజమల్లు, కొన్నె సంపత్, బెదురు పర్శరాములు, బెదురు రాజు, నకిర్త రాజు, ఒరిగంటి ప్రశాంత్, ఎట్లా సాయి, బెదురు అజయ్, బెదురు శ్రీను, బెదురు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మగ్దుంపూర్ లో దొడ్డి కొమురయ్య జయంతి

నంగునూరు, ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక): దొడ్డి కొమురయ్య జయంతిని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో కురుమ సంఘం నాయకులు గురువారం నిర్వహించారు. డోలు వాయిద్యంతో దొడ్డి కొమురయ్య చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా కొమురయ్య త్యాగాన్ని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం గ్రామంలోని కర్మ సంఘం కార్యాలయం వద్ద కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య చేసిన కృషిని నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు అచ్చిన సత్తయ్య, వాసర శ్యాంప్రసాద్, బట్ట బాలకిషన్, జాప నర్సింలు, బర్మ రాజు, కొత్త భగత్, బట్ట రమేష్ పాల్గొన్నారు.



# అమిత్ షా ను మంత్రి వర్గం నుండి తొలగించాలి...

## టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, ఏప్రిల్ 3(తెలంగాణ పత్రిక): అమిత్ షా ను మంత్రి వర్గం నుండి తొలగించాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నాగరాజు పల్లి, ఖానాపూర్, అంక్షాపూర్, గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ భారత రాజ్యాంగ సంరక్షణ, దేశ ప్రజా సంరక్షణ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి జాతీయ నాయకులను"సాధారణీకరించడానికి" బిజెపి నాయకత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను "అవమానించేలా" పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు హెూంమంత్రి అమిత్ షా ను నరేంద్రమోడీ తక్షణమే మంత్రి పదవి నుండి తొలగించాలని పేర్కొన్నారు. "బిజెపి-ఆర్ఎస్ఎస్ దశాబ్దాలుగా అంబేద్కర్‌ను అవమానించి, రాజ్యాంగాన్ని ఎలా కించపరుస్తూ వచ్చిందో" ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసత్వం మరియు విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలను పట్టణాలను ఐక్యత, సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్రను జాతీయ పార్టీ ఆదేశాలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. "హెూం మంత్రి క్షమాపణ చెబుతారని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ విషయంలో జోక్యం చేసుకుంటారని మేము ఆశించాము" కాని హెూం మంత్రికి మద్దతు ఇవ్వడం ద్వారా, డాక్టర్ అంబేద్కర్‌ను అవమానించడంలో మోడీ భాగస్వామి అయ్యారని మండిపడ్డారు. భారతీయ జనసంఖ్యలో 90 శాతం మందికి వ్యతిరేకంగా బిజెపి ఎలా కుట్ర పన్నిందో కరపత్రాల ద్వారా వెల్లడిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జిలు బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పేట శంకర్, నాయకులు అచ్చిన సత్తయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్, రాగుల కృష్ణ, గాండ్ల రమేష్, తిప్పని రాజేశ్వర్, రంగు అశోక్, కుసుంభ రాజేశం, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర లింగం, ఘనపురం రమేష్, గార్లపాటి విక్రమ్ రెడ్డి, బొంగోని సతీష్ గౌడ్, ఆరెపల్లి సురేష్, భాస్వరాజ్ రాములు, మోతెకాని కనకయ్య బంగారు నర్సింలు, రజినీకాంత్, గూడెపు కనకయ్య, గొట్టం రంగారెడ్డి, ఇమ్రాన్, భూశిరెడ్డి వెంకట్ రెడ్డి, భూశిరెడ్డి నర్సింహా రెడ్డి, పిల్లి నర్సింలు, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కరించడంలో విఫలమయ్యాయి

**- టీజి జెన్కో వారు ఆరవ దశ నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి. - టీజీ జెన్కో వారు ఆరవ దశ నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించి ఆర్టిజన్ లుగా గుర్తించాలి. - ఆరవ దశ నిర్మాణ కార్మికులకు బిఎస్పి అండగా ఉంటుంది. - బీఎస్పీ.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణ కేంద్రంలోని. అంబేద్కర్ సెంటర్ ఆవరణలో టీజీ జెన్కో ఆరవ దశ నిర్మాణ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని బీఎస్పీ నాయకత్వం సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ మాట్లాడుతూ, 2008 నుండి 2013 వరకు జరిగిన ఆరవ దశ నిర్మాణ కార్మికులకు జెన్కో వారు నాడు దశలవారీగా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని,ఆ హామీనీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్, చేశారు 12 సంవత్సరాల నుండి కార్మికులు ఉపాధి కల్పించమని అడుగుతుంటే,జెన్కో యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని,అన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దాంట్లో విఫలం అయ్యారని విమర్శించారు, కార్మికులను ఓట్లు అడిగినప్పుడు ఉన్న ఉత్సాహం కార్మికుల సమస్యల పరిష్కరించడంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులకు లేదని దుయ్యబట్టారు,అనేక చట్టాలు కార్మికులకు అనుకూలంగా ఉన్నప్పటికీ కూడా కార్మికులు దిక్కులేని వారిగా ఉంటున్న పరిస్థితి ఈ ఆధిపత్య కులాల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వాల హయాంలో నెలకొన్నదని అన్నారు, ఈ సమస్యను పరిష్కరించలేనంత బలహీనతగా అసమర్థతగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు, ఇప్పటికైనా కార్మికుల దయనీయ పరిస్థితిని అర్థం చేసుకొని సమస్య తీవ్రతను గుర్తుతెరిగి టీజీ జెన్కో యాజమాన్యం వారు ప్రభుత్వం వారు తక్షణమే కార్మికుల కు ఉపాధి కల్పించాలని ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశాడు, లేనియెడల భవిష్యత్తులో ఆరవ దశ నిర్మాణ కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు, కార్మికులు ఐక్యతతో ఉద్యమాన్ని ముందుకు కొనసాగించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో డిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, పాల్వంచ మండల బీఎస్పీ అధ్యక్షులు కోల్లపూడి ప్రవీణ్, పార్టీ నాయకురాలు వద్ద గూగులోత్ సరోజ, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



రాయికోడ్ ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక):: ప్రజల ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా చేపట్టిన సన్న బియ్యం పథకంమండల సమర్ధవంతంగా అమలవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి పథంలో నడవాలి భవిష్యత్ తరాలు ఉన్నత స్థానంలో ఉండాలని అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.మండలం అభివృద్ధి పథంలో ముందు వరుసలో చేసుకున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవాలి డాక్టర్ గా బయటకు రావాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళా సోదరీమణులు ఆశీర్వాదం ఉండాలని, భవిష్యత్తులో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు మండలంలో రాయిపల్లి సంగాపూర్ సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, ఎక్కడా కూడా లాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ విభాగం కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు యూత్ ప్రెసిడెంట్ విదర్షన్ రెడ్డి మాజీ సర్పంచ్ యాదవరెడ్డి మాజీ విలేజ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి గట్లోల వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ శివులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..

# ఒక మహిళను గ్యాంగ్ రేప్ చేసిన ఎనిమిది మంది దుర్మార్గులు దుర్మార్గంను ఇప్పటి వరకు శిక్షించని పాలక ప్రభుత్వం

**- దుర్మార్గులను ప్రభుత్వం తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి- బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు కౌశిక్ డిమాండ్..**



చర్ల ఏప్రిల్ 03 ( తెలంగాణ పత్రిక) రాష్ట్ర పిలుపులో భాగంగా చర్ల మండల కేంద్రంలో ఉన్న లక్ష్మీ కాలనీ గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ పాల్గొని మాట్లాడుతూ మహిళలకు రక్షణ కరువైందని, నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ పేట గ్రామంలో ఓ మహిళ దేవాలయానికి దేవున్ని దర్శనానికై గుడికి వెళ్లి వస్తున్న క్రమంలో కామవాంచతో గంజాయి మత్తులో ఎనిమిది మంది యువకులు దుర్మార్గంగా, కిరాతకంగా ఆ మహిళను అతి దారుణంగా గ్యాంగ్ రేప్ చేశారు. మద్యం తాగుతూ లైంగిక దాడికి పాల్పడ్డ దుర్మార్గులు అంతటితో ఆగకుండా గంజాయి మత్తులో మునిగి తేలుతూ తెల్లవారుజామున నాలుగు గంటల వరకు ఒకరి తర్వాత మరొకరు లైంగిక దాడికి పాల్పడ్డారని, ఈ దుర్ఘటనను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ దేశంలో మహిళా చట్టాలు ఉన్నప్పటికీ వారిని ఇంకా శిక్షించకపోవడం, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల మానప్రాణాలకు రక్షణ కల్పించలేని పరిస్థితుల్లో ఉండడం సిగ్గుచేటు అన్నారు. ఈ సంఘటన జరిగి వారం రోజులు కావాస్తున్నపటికి ఆ ఎనిమిది మంది దుండగులను ఎందుకు ఇంతవరకు ఉరి తీయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. తక్షణమే గ్యాంగ్ రేప్ చేసిన ఎనిమిది మంది దుర్మార్గులను చట్టపరంగా ఉరితీయాలని బహుజన సమాజ్ పార్టీగా డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల మహిళల మాన ప్రాణాల రక్షణకై వారి చట్టాలను కాపాడుకునేదానికై బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ ఎస్ పీ పార్టీ నాయకులు తోట మల్ల స్వామి, జూపల్లి ఇమ్మానియేల్, చింతల మౌనిక, తోటమల్ల రమణ, భోగాల చిన్నారి, జూపల్లి అన్నపూర్ణ, తోట మల్ల సుభద్ర, కట్టం రమణ, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డున్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం

**- సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించినఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్.**



చిన్న శంకరంపేట ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) చిన్నశంకరంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని గురువారం చిన్నశంకరం పేట మండల కేంద్రంలోని 26 నెంబర్ ప్రజా పంపిణీ చౌకధరల దుకాణంలో ని సన్నబియ్యాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డున్న ప్రతి కుటుంబానికి, సన్నబియ్యం పేదోళ్లందరికి బియ్యం పంపిణీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ,ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు.రైతు పండించిన సన్నాలకు రూ 500 అందిస్తున్నట్లు పేర్కొన్నారు.మన ప్రాంతంలో పండించిన సన్న వడ్లను మన ప్రాంతంలో సన్న బియ్యాన్ని నిరుపేద ప్రజలకు చౌకధరల దుకాణం ద్వారా ఉచితంగా అందిస్తున్నదని, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజి రెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మోహన్ నాయక్, రాజకుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవనంకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా...



సత్తుపల్లి, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతన ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవనం కు గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని అభివృద్ధి పనులకు సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి , రాష్ట్ర మంత్రి బట్టికి, తుమ్మలకి, పొంగులేటి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నర్సింగ్ కాలేజీ నిర్మాణం చేపట్టటం ఎంతో సంతోషం గా వుంది అని, అందరు మంచిగా విద్యా రంగం లో రాణించి జీవితంలో స్థిరపడాలి అని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, కంటే నాగలక్ష్మి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, పద్మ జ్యోతి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు, కమల్ పాషా, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరియు సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

# దగాపడ్డ దళితుల మేల్కొలుపు యాత్ర బంగారు చలక లోఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాలు హక్కులు కోల్పోయి అనాథల్లా బ్రతకొద్దు పోరాడి సాధించుకుందాం

**- షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. బొమ్మరి శ్రీనివాస్ మాదిగ**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక )) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండలం బంగారుచిలక గ్రామంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దగాపడ్డ దళితుల మేల్కొలుపు యాత్ర బంగారుచలక దళితవాడలో బుధవారం జరిగింది.ఈ యాత్రలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సగం భూభాగం వెనకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడ్డది ఎస్సీ కులాలే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీలకు ఒకే విధమైన అభివృద్ధి చేయాలని డిపాండ్ చేశారు.ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ ఉద్యోగ ఉపాధి రాజకీయంగానే కాక,నివాసం ఉంటున్న ఇంటిపై సాగు చేస్తున్న భూమిపై హక్కులు కల్పించాలని ప్రజా పాలన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలను అభివృద్ధికి దూరం చేస్తున్నా ప్రభుత్వాలపై పోరాడి సాధించుకుందామని పిలుపునిచ్చారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి పాత బంగారు చెలక గ్రామ కమిటీ కన్వీనర్ గా మల్లిపెద్ది అజయ్,కే చిరంజీవి,సహాయ కన్వీనర్ జి ప్రవీణ్, గౌరవ సలహాదారులు గుంటమల్ల కన్నయ్య,వీరస్వామి, రాములు బాబు, 11 మందితో కమిటీ ఏర్పడింది.కొత్త బంగారుచేలక గ్రామ కమిటీ కన్వీనర్ మహంకాళి చిన్న ముత్తయ్య,కో కన్వీనర్ ఈదుల కన్నయ్య,సహాయ కన్వీనర్ వల్లూరి శ్రీను గౌరవ సలహాదారులుగా ఈదుల తిరుపతయ్య,దార శ్రీనివాసరావు, మహంకాళి ముత్తయ్య 9 మందితో కమిటీ ఏర్పడింది. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు గోడ్ల మోహన్ రావు, కండె రాములు, సలిగంటి కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చౌక దుకాణాల్లో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి



కల్లూరు, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):ఉచిత సన్న బియ్యం అందించే చౌక దుకాణాల్లో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలని కల్లూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో కల్లూరు మండలం తహశీల్ధార్ కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించడం జరుగుతుందని, ఉచిత సన్న బియ్యం అందించే చౌక దుకాణాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టుట మరియు లబ్ధిదారులకు ఇచ్చే బిల్ రిసిప్ట్ విషయంలో దుకాణదారులు అలసత్వం వహిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి ఫోటో, రిసిప్ట్ విషయంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు ఉన్నా చౌక దుకాణదారులు ఈ నిబంధనను తుంగలో తొక్కుతున్నారని , ఇట్టి విషయమై కల్లూరు మండలం తహశీల్ధార్ ఈ నిబంధనను తుంగలో తొక్కే దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.మండవ వెంకట్రామిరెడ్డి, జాల అప్పారావు, కల్లేపల్లి భీమరాజు, రెడ్డి వినయ్, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, తుమ్మలపూడి పుల్లారావు, దేవర రమేష్, బానోతు రాజ్ కుమార్, బానోతు రామకృష్ణ, చెన్ను వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆనంగి నరసింహారావు, గుండపనేని అనిల్ కుమార్, దేవళ్ళ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్స్ ను అభినందించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 03ఏప్రిల్ ( తెలంగాణ పత్రిక) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి ఆదేశాను ప్రకారం పారా లీగల్ వాలంటీర్స్ బి.బిక్షమయ్య మరియు ఎం. జానకిరామ్ కాంట్రాక్టర్స్ కాలనీ పాల్వంచలో ఉన్న అగాపే స్కూల్ లో " మనో న్యాయ క్లినిక్ " ను ఏర్పాటు చేయడం జరిగింది. క్లినిక్ ను ఏర్పాటు చేయడం మొదలు అక్కడి సమస్యలను స్కూల్ టీచర్ క్రిసోలైట్ ను అడిగి తెలుసుకొని దరఖాస్తును స్థానిక మున్సిపల్ కమిషనర్ కు అందజేసి సమస్య పరిష్కారం అయ్యే అంత వరకు కృషి చేశారు. ఫలితంగా ఆగాపే స్కూల్ కు పైప్ లైన్ ద్వారా వాటర్ ట్యాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం వారిని ప్రత్యేకంగా అభినందించారు. పారా లీగల్ వాలంటీర్స్ తమ కార్యక్రమాలను సేవాభావం తో మరింతంగా విస్తృత పరచాలని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# మిడ్ డే మిల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్,



సత్తుపల్లి, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి పట్టణం పరిధిలోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో గురువారం నెల రోజులు "మిడ్ డే మిల్స్" కార్యక్రమాన్నిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు..సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు చల్లగుళ్ళ నరసింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, పట్టణం కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, సారధి రెడ్డి, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఆడపిల్లలు ఉన్న ఇల్లు బంగారు కుటుంబం: ఏ సి డి పి ఓ రత్తమ్మ



కల్లూరు ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక) ఆడపిల్లలు ఉన్న కుటుంబం బంగారు కుటుంబం అని ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ ఎసిడిపివో రతమ్మ అన్నారు. సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో ఆడపిల్లకు జన్మనిచ్చిన బాలింత దుగ్గిరాల శిరీష,ప్రవీణ్ దంపతుల గృహములో నిర్వహించిన మా ఇంటి మణి దీపం కార్యక్రమం లో రత్తమ్మ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆడపిల్లలను ప్రోత్సహించాలని భేటీ జన్మోత్సవ కార్యక్రమంలో భాగంగా న్యూ పోర్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాంను ప్రతి బుధవారం బాలింతల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించి, అభినందిస్తున్నామ న్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్, పల్లెదవ డాక్టర్ సదా ఆధ్వర్యంలో బాలింత,శిరీష ప్రవీణ్ దంపతుల కుటుంబాన్ని ఘనంగా సన్మానించి స్వీట్ బాక్సు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంధ్యారాణి, భవాని, ఏఎన్ఎం విజయ్ కుమారి, గ్రామ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, అంగన్వాడీ టీచర్లు జ్యోతి,పద్మ, మంగా మణి,కృష్ణవేణి, యశోద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## సన్న బియ్యం పంపిణీ చేసిన సోలిపురం సాగర్ రెడ్డి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 03. వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి ఆర్ఐ కరుణాకర్ రెడ్డి పాల్గొని సన్న బియ్యం పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు రూ. 40 వరకు ఖర్చు చేసిందని, ధనవంతులు తినే సన్నబియ్యం ఇకపై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు బద్దం ప్రభాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 3. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన మన్యం లింగయ్య గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు కే కరుణాకర్ సెట్ , డి అంజయ్య చారి, ఎం ముత్యాలు బి శ్రీశైలం ఆర్ సత్తయ్య సిహెచ్ శ్రీనివాస్ కే నరేష్ పి సంపత్ జి లక్ష్మణ్ మర్రి నరసింహ యం మొగులయ్య ఏ స్వామి ఎండి షరీఫ్ వెలిమినేటి పెంటయ్య కె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 3. వలిగొండ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో రేషన్ దుకాణంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని డివిజన్ మేనేజర్ హరికృష్ణ డిటిసి బాలమణి డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఏలగల రాజయ్యతో కలిసి జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్ఓ వనజాత మాట్లాడుతూ. ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు.



## పారా లీగల్ వాలంటీర్లతో సమీక్షా సమావేశం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 03 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) పారాలీగల్ వాలంటీర్లతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. మార్చి నెలకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పిల్లల ఆశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలను మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ

# ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 3 . యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో రామాలయం వద్ద గట్టు నరసయ్య సుజాత డీలర్ షాపు దగ్గర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాల ద్వారా పంపిణీ చేస్తూ నా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభమా అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ షాపులో దొడ్డు బియ్యం పంపిణీ వలన కొన్ని అవకతవకలు ఏర్పడుతున్నాయి ప్రభుత్వము ఆలోచన చేసి సన్న బియ్యం పంపిణీ చేస్తే ఎలాంటి అవకతవకలు పాల్పడ అవకాశం లేదని ఎందుకంటే దొడ్డు బియ్యం అమ్మి కొన్ని డబ్బులు కలుపుకొని సన్న బియ్యం చాలామంది తీసుకుంటున్నారు దీనివలన దళారులు చాలా దోపిడీ చేసే అవకాశం ఉన్నందున ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ నిర్ణయం మేరకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని భారతదేశంలో సన్న బియ్యం ఇవ్వడం ఒక తెలంగాణలో మాత్రమే ఉన్నదని ఇది గర్వంగా చెప్పుకో దగ్గర విషయము అని అన్నారు ప్రతి ఒకరు ఈ సన్నబియ్యాన్ని ఎలాంటి దుర్వినియోగం చేసుకోకుండా వినియోగించుకోవాలని కోరినారు. ఎమ్మెల్యేని డీలర్లు సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ రమేష్ మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మండల నాయకులు పలుసం సతీష్ పాశం సత్తిరెడ్డి కనుక కిష్టయ్య బత్తిని సహదేవు కాసుల వెంకన్న తుమ్మల శ్రీనివాస్ కొండూరు భాస్కర్ రేసు బుచ్చిరెడ్డి పులిపలుపుల రాములు పాశం స్వామి జక్క జంగారెడ్డి జాంగిర్ రమేష్ సత్యనారాయణ బత్తిని లింగయ్య కొండూరు సాయి పాలకూర్ల వెంకటేశం మల్లికార్జున్ తిరుపతయ్య ప్రభుత్వ అధికారులు ఆర్డిఓ ఎమ్మార్వో ఎండిఓ రేషన్ షాప్ జిల్లా అధికారి తదితరులు పాల్గొన్నారు.

## దయ గల గోడ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



కల్లూరు, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక): కల్లూరు పట్టణంలో మెయిన్ రోడ్ నందు దయ గల గోడ ను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దయ గల గోడ నిర్వాహకులు దంతాల సుధాకర్,అమర్లపుడి చక్రవర్తి మాట్లాడుతూ దయార్ధ హృదయం తో ప్రజలు వారికీ ఉపయోగపడని వస్తువులను ఇక్కడ ఇవ్వొచ్చని, అలాగే పేద వారు తమకు ఉపయోగపడే వస్తువులు ఉచితంగా తీసుకుపోవచ్చని , కాబట్టి మీ ఇంట్లో వుండే పుస్తకాలు, బట్టలు, స్టీల్ సామాన్లు, చెప్పులు, ఇతర వస్తువులు ఏవైనా ఇవ్వండి అవి లేని వారికీ ఉపయోగపడతాయి అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమం పేద వారికోసం నిర్వహిస్తున్నందుకు దయ గల గోడ సేవా నిర్వాహకులకు ధన్యవాదములు తెలిపారు... ప్రజలు కూడా రోజు వారి జీవితం లో కాస్త సమయం సేవా కార్యక్రమాలకు ఉపయోగస్తే ఎంతో మంది పేద వారికీ సహాయం చేసినవారం అవుతాము అని తెలిపారు... మీ ఇంట్లో మీకు ఉపయోగపడని వస్తువులు ఉంటే ఇక్కడ ఇచ్చి 10 మందికి అందించండి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు..

## పుల్లయ్య బంజర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### - ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



కల్లూరు, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక): కల్లూరు మండలం, పుల్లయ్య బంజర్ గ్రామంలో ఐకెపి – డిఆర్ డీఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ సన్నరకం క్వింటాకు రూ. 2320/– మరియు కామన్ గ్రేడ్ దొడ్డు రకం క్వింటాకు రూ. 2300/– అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పక్షపాతి అని అన్నారు. రైతులకు 2 లక్షలు రూపాయలు రుణమాఫీ పూర్తి మరియు రైతు పంటకు బోనస్, రైతు భీమా, రైతు బందు ఎలా ఎన్నో పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుదన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రైతులు ఎంతో సంతోషం గా వున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో, తహశీల్ధార్, ఎంపీడీఓ, ఏడి , ఏవో, ఏఈవో, ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణం, మండలం, పుల్లయ్య బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజవర్గ బీఎస్పీ అధ్యక్షుడుగా కురుమేల్ల శంకర్ నియమాకం

### - అభినందనలు తెలిపిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు.- పార్టీలోకి ఆహ్వానించిన. బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు. తడికేల శివకుమార్



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల పరిధిలోని. బీసీ సంక్షేమ సంఘం ఆఫీసు నందు. బీసీ నాయకుడు. ఉద్యమకారుడు. కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి. బీసీ సంఘాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తి. ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టి. బీసీ సంఘాన్ని బలోపేతం చేసిన యువ నాయకుడు. తీన్మార్ మల్లన్న స్ఫూర్తితో. ముందడుగు వేస్తున్న. మన యువ నాయకుడు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. ప్రజల కష్టసుఖాలు ఎదిగిన నేత. ఈరోజు బీఎస్పీ పార్టీ ఆయన చేసిన సేవలు గుర్తించి. కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులుగా. నియమించడం జరిగింది. నాయందు నమ్మకముతో. ఈ పదవి ఇచ్చినందుకు. పార్టీ అధిష్టానానికి. జిల్లా అధ్యక్షుడికి. రుణపడి ఉంటాను అని. ఈ నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని. ఆయన అన్నా రు. ఇకనుంచి. కాంగ్రెస్ పార్టీ. ప్రవేశపెట్టిన 6 గంట గ్యారెంటీలో భాగంగా. ప్రజల్లో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై. గలమెత్తి కొట్లాడే యువ నాయకుడు. ప్రజల పక్షాన కొట్లాడే నాయకుడు. ఈ నియోజకవర్గంలో పని చేయడానికి వచ్చిన. మన యువ నాయకుని నియోజకవర్గ ప్రజలు ఆస్వాదించాలని. ఆయనకు మద్దతుగా అండదండ లాగా ఉండాలని. ఈ నియోజకవర్గంలో ప్రజలను. కోరుకుంటున్నాను. బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు తడికేల శివకుమార్.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలి



తెలంగాణ పత్రిక,మాడ్గులపల్లి ఏప్రిల్ 3: రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు అలుగునూరి ఈదయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 26 జనవరి న రైతు భరోసా నిధులు మొదలుపెట్టి మార్చి 31 వరకు రైతులందరి ఖాతాలోకి రైతు భరోసా నిధులు జమ చేస్తామని చెప్పి, మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు మాత్రమే డబ్బులు జమ చేసి మిగతా రైతులను మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నటువంటి వారు ఇలా మాట తప్పితే సమాజం జరగబోయే స్థానిక ఎలక్షన్లో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తారన్నారు. రోజుకో కొత్త డ్రామా లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ,పరిపాలన సంక్షేమ పథకాలను అమలు చేయలేక 100 శాతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైతున్నారని అన్నారు, గత బిఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క రైతు కూడా ఎదురు చూడకుండా 12సార్లు రైతుబంధు పైసలు రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వానాకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టి ఈ యాసంగి వేస్తాం అన్నది కూడా వేయకుండా రైతులను మోసం, మరో పక్క రైతులు సాగు చేసిన వరి పొలాలు సాగునీరు అందక ఎండిపోయి, అన్ని అధికమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులందరికీ ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బేగంపేటలో పిడుగు పాటుకు పాడి ఆవు మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 03 రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన రైతు గడ్డమీది ఉప్పలయ్యకు సంబంధించిన పాడి ఆవు గురువారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందింది. సుమారు 80,000 రూపాయల విలువైన ఆవు మృతి చెందడంతో రైతుకుటుంబ రోదిస్తున్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రాజ్యాంగంతో తిరుగుతున్న రాహుల్ ఎక్కడ?

### బీఆర్‌యస్ నేత రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3 హెచ్ సీయూలో ప్రజా స్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిపిన లాఠీచా ర్జిని బీఆర్ఎస్వీ మాజీ రాష్ట్ర నాయకులు, హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులు రాపోలునవీన్ కుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. సెంట్రల్ యూనివర్సిటీల భూములను కూడా వదిలి పెట్టడం లేదని, దేశంలో నంబర్వన్ 420 రేవంత్ రేడ్డి అని ఆరోపించారు. గతంలో ఇదే హెచ్సీయూను రాజకీయంగా వాడుకొని అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్.. నేడు వర్సిటీ విద్యార్థులపై లాఠీచా ర్జితో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడి చిందని విమర్శించారు, రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడికిపోయారని ప్రశ్నించారు.

## ప్రతి ఇంటికి తాగునీరు అందించాల్సిందే

### - పినపాక శాసనసభ్యులు పాయం



పినపాక,, ఏప్రిల్ 3(తెలంగాణ పత్రిక)పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని , మంచినీరు ఎద్దడి లేకుండా చూడాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. గురువారం తినపాక మండల పరిషత్ కార్యాలయంలోవేసవి మంచినీటి ఎద్దడి. నివారణ చర్యలు లో భాగంగా ముందస్తుగా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

## హెచ్ సి యు భూముల విక్రయ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి.బి ఆర్ ఎస్ నేత యశిల్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ప్రిల్ 03ఎచ్ సి యూ భూములను ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టల నిర్ణయని వెనక్కి తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జడల యశిల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ సి యు కి సంబంధించిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మకానికి పెడితే సహించేది లేదన్నారు స్థలాన్ని కాపాడడం కోసం పోరాటం చేస్తున్న హెచ్సీయూ విద్యార్థులపై పోలీసుల లాఠి చార్జ్ హెయమైన చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎచ్ సి యు భూముల వేలాన్ని ఆపాలని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మహాసభను విజయవంతం చేయాలి

సదాశివపేట ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక)ఈనెల 27న వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ కార్యక్రమం గురించి గురువారం సదాశివపేట పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 27న జరిగే మహాసభకు సదాశివపేట పట్టణం నుండి పెద్ద సంఖ్యలో ముఖ్య కార్యకర్తలు తరలి వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఇంద్రమోహన్ గౌడ్, సాతాని శ్రీశైలం, మోబిన్, నజీర్, విద్యాసాగర్ రెడ్డి, ప్రకాష్, సత్యం, యువత అధ్యక్షులు నాని, బిఆర్ఎస్ పార్టీ వార్డు ఇన్చార్జిలు నాగుల విజయకుమార్, దిడిగే నాగేష్, అవినాష్, బరాడి శివ, ఫణి కృష్ణ, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచలో అనాజ్ రైస్ ఇండస్ట్రీ (మిల్లు) ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న.- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాత పాల్వంచకు చెందిన మహ్మద్ మోసిన్‌లి ఆధ్వర్యంలో,పాత పాల్వంచలో అనాజ్ రైస్ ఇండస్ట్రీ, పేరుతొ రైస్ మిల్లును నిర్మించారు. సుమారు,15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ రైస్ మిల్లును గురువారం ప్రారంభించారు,ప్రారంభోత్సవ కార్యక్రమంలో,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు, పాల్గొన్నారు. రైస్ మిల్లు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా,కొత్వాల దంపతులు, రైస్ మిల్లు యజమానిని శాలువా, బొకేలతో సత్కరించి అభినందించారు.,కొత్వాల, మాట్లాడుతూ పాత పాల్వంచలో భారీ వ్యయంతో రైస్ మిల్లు నిర్మించడం శుభపరిణామమని, దీని వలన ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో,రైస్ మిల్లు యజమాని మహ్మద్ మోసిన్, తోపాటు ఎండీ యుసుబ్, ఎండీ సర్వర్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్




నాయకులు వై,వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధు, కందుకూరి రాము, సయ్యద్ యాకుబ్, సయ్యద్ వజీర్, సయ్యద్ నజీర్, ఖాజామియా, పులి సత్యనారాయణ, సయ్యద్ జానిమియా, సయ్యద్ ఖాజామియా, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు. భూముల వేలం ఆపాలి

### బి.ఆర్.ఎస్.వి. ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా మరియు. నిరసన కార్యక్రమం

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ మండల కేంద్రంలోని. బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేఖ కాంతారావు ఆదేశాలతో. ఈరోజు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నందు. బి ఆర్ ఎస్ వి. ఆధ్వర్యంలో. హెచ్ సి యు. భూములు వేలం ఆపాలని. ధర్నా మరియు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. బి ఆర్ఎస్ . జిల్లా మహిళా నాయకురాలు. సింధు తపస్వి.. బి ఆర్ ఎస్ వి. జిల్లా నాయకులు అఖిల్ మహర్షి. ఆసిఫ్. జిల్లా బిఆర్ఎస్, బ్రాస్




యువజన నాయకులు,వెలదండి రాజేష్, అబ్దుల్,లాకేష్ ,గణేష్, విజయ్,రోహిత్,సాయి,కిరణ్, సాయి,వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



సత్తుపల్లి, ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి పట్టణం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 4 వ వార్డ్ లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో సత్తుపల్లి మున్సిపాలిటీలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు అని, పనులు చెయ్యకుండా మున్సిపాలిటీలో డబ్బులు దోచుకున్నారని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి రోజు సత్తుపల్లి మున్సిపల్ అధికారులు తో మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డు ల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని అభివృద్ధి పనులకు సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ నరసింహ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, కంటే నాగలక్ష్మి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, పద్మ జ్యోతి, సీని యర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు, కమల్ పాషా, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు...

## అకాల వర్షం నేపథ్యంలో మిర్చి రైతు గుండెల్లో మంటలు

పినపాక.ఏప్రిల్ 3(తెలంగాణ పత్రిక)అసలే ఎండాకాలం ఆపై ఉక్కపోత, ఊపిరి మెసలని ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మూడు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించినా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా గత కొన్ని రోజుల నుండి మొదలైన వరి, మిర్చి కోతలతో రైతులు నానా యాతన పడుతున్న వేళలో మండల వ్యాప్తంగా కురుసున్న చిరు జల్లులు ఇటు వరి, అటు మిర్చి రైతుల కళ్ళల్లో కునుకు లేకుండా చేస్తుంది. ప్రభుత్వం తరపున కొనుగోలు కేంద్రాలు తెరవక దళారుల చేతిలో దగా పడుతున్న వరి రైతు, వాతావరణం అనుకూలించక పండిన మిర్చి పంటకు గిట్టుబాటు ధర అందక మిర్చి రైతు ఒకపక్క, ఏది ఏమైనా వాతావరణం



రైతన్నకు అనుకూలించి పండిన పంటకు ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు ధర పొంది రైతన్న ఇంట సిరుల పంట కురిస్తే బాగుంటుంది.

## అన్నారుగూడెం అంకమ్మ జాతర కరపత్రాలను విడుదల చేసిన దేవాలయ కమిటీ చైర్మన్...

తల్లాడ ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ,మహాలక్ష్మమ్మ,మద్దిరావమ్మల జాతర ప్రతి సంవత్సరం వైభవంగా జరిగే విషయం అందరికీ తెలిసిందే.... ఈ సంవత్సరం కూడా తల్లాడ మండల మాజీ ఎంపీపీ, అంకమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో ఈనెల 10,11,12,13,14 తేదీలలో గురు,శుక్ర,శని,ఆది,సోమవారలలో. ఐదు రోజులపాటు జాతర జరుగునని కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది.ఈ ఐదు రోజులు అమ్మవార్లకు వివిధ రూపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహణ జరుగును.అదే విధంగా 12,13,14 తారీకుల్లో మహా అన్నదాన కార్యక్రమాలు జరుగును. ఈ జాతర మహోత్సవాలకు




సుదూర ప్రాంతాల నుండి ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటారు.జాతర కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తుగా దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ ఐదు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో , జాతర జరిగే ఐదు రోజులు వృద్ధులకు,చంటి పిల్లలకు, వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి సౌకర్యార్థం ప్రత్యేక డెస్క్,ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెడికల్ క్యాంపు కూడా ఉంటుందని,భక్తులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని జాతర కమిటీ సూచించింది.జాతర ముగింపు రోజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని దేవాలయ కమిటీ సభ్యులను, జాతర కమిటీ వాలంటీర్స్ ను ఆయన ఆదేశించారు.జాతర ఏర్పాట్లను ముందస్తుగా ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. అంకమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, జాతర కమిటీ వాలంటీర్స్, పాల్గొన్నారు....

## కామ్రేడ్ శాకం రెడ్డి కృష్ణారెడ్డి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 3): శాకం రెడ్డి కృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ కేర్ సీనియర్ హెల్త్ ప్లానర్ రెడ్డి బిజినెస్ గ్రూప్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి.ఆయన మాట్లాడుతూ చాలా మనసున్న మంచి గొప్ప వ్యక్తి మరియు గోపారం సొసైటీ చైర్మన్ గా పనిచేశారు. గుంగ్రతి మడుగు గ్రామపంచాయతీ లో అన్ని మతాల వారుని అన్ని కులాల వారని ధనికా పేద అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయే మంచి మనసున్న వ్యక్తిగా కొనియాడా రు. ఈరోజు అటువంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి శీలం పుల్లారెడ్డి శీలం వెంకట రెడ్డి శీలం చెన్నారెడ్డి కర్నాటి అంకాల రెడ్డి యరమల శ్రీనివాస్ రెడ్డి యన్నం వెంకటేశ్వర రెడ్డి, ఓబుల బూసిరెడ్డి యరమల సత్య నారాయణ రెడ్డి శెట్టిపల్లి కృష్ణారెడ్డి,



శాఖం పుల్లరెడ్డి, శాఖం శ్రీనివాస్ రెడ్డి శాఖం రామ్మోహన్ రెడ్డి, శాఖం రాజశేఖర్ రెడ్డి,శాఖం భాస్కర్ రెడ్డి,శాఖం సుధాకర్ రెడ్డి, శాఖం గోపి రెడ్డి,అయిలురి పెద్ద కృష్ణ రెడ్డి,అయిలురి చిన్న కృష్ణారెడ్డి,కొండారెడ్డి మరియు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు,పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పంట మార్పిడితో అధిక దిగుబడి

### డి సి యం యస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఏఎంసీ చైర్మన్

కల్లూరు ఏప్రిల్ 3(తెలంగాణ పత్రిక) ఏకధాటిగా ఒకే రకమైన పంటను వేయడం వల్ల భూసారం తగ్గటమే కాకుండా దిగుబడిలో వ్యత్యాసం వస్తుందని సాధ్యమైనంత వరకు పంట మార్పిడి వ్యవస్థ వల్ల భూసారాన్ని పెంచుకుంటూ వ్యవసాయం చేయాలనిఅప్పుడే అధిక దిగుబడి వస్తుందని ఎర్రబోయినపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి అన్నారు. గురువారం ఎర్రబోయినపల్లి గ్రామ పంచాయితీ నందు డి సి యం యస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, వ్యవసాయ అధికారిణి రూప సంయుక్తంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్ళు లేకుండా శుభ్రపరచాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు, చెల్లింపులలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆన్ లైన్ విధానాన్ని తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసి నేరుగా రైతు బ్యాంక్



ఖాతాలోనికి ధాన్యం డబ్బులు జమచేయబడునని అన్నారు. కావున ధాన్యాన్ని డిసిఎంఎస్ ద్వారానే అమ్మకాలు చేసి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ సూపర్వైజర్ నాగరాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు,సొసైటీ డైరెక్టర్ దొడ్డపునేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,బత్తుల రాము,పోట్రూ అర్జున్ రావు,మాజీ ఎంపీటీసీ పోట్రూ శ్రీనివాసరావు,వెంకటేశ్వరావు,ఏనుముల రాము యాదవ్,దొడ్డపునేని సుబ్బారావు,కాకర్ల కృష్ణ,ఏగుపాటి రాంబాబు,మునగ అప్పారావు,నల్లగట్ల వసంతరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

### మున్సిపల్ కమిషనరును ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్ మార్చి 03( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కమిషనరును ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్, పాల్వంచ కమిషనరైన సుజాతకు మంగళవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా వేలాది మంది భక్తులు భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చి పోతుంటారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర గ్రామాల నుంచి వివిధ పనులపై కొత్తగూడెం జిల్లా కేంద్రానికి, పాల్వంచ పట్టణానికి వచ్చే ప్రజలు తాగునీ రు కోసం ఇబ్బందిపడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.



## దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం:జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 03 ఏప్రిల్ ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్పూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయవు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్పూర్తిని కొనసాగించాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య 1927 లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్పూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమని చెప్పారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్పూర్తిని కలెక్టర్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కొరకు



మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్పూర్తి ప్రతి ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి స్పూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవి మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుంది

### - హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదు
### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న



పినపాక,, ఏప్రిల్ 3(తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం పినపాక మండలం శ్రీవిద్య జూనియర్ కళాశాల ఆవరణలో మడివి రమేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి వాటిని అమలు చేశామని ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదన్నారు. రైతుల బోనస్ కూడా బోగస్ చేశారని మండిపడ్డారు. గ్యాస్ సబ్సిడీ చాలామందికి పడటం లేదన్నారు.అమలు కానీ హామీలు ఇచ్చి అన్ని హామీలు అమలు చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ శాఖ గ్రామంలో సమస్యలు తెలుసుకొని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద వినతి పత్రాలు అందజేయాలన్నారు. అనంతరం ఆ వినతి పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మడివి రమేష్, కల్తీ వెంకటేశ్వర్లు, దడిగల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 03 దొడ్డి కొమరయ్య జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జీవితం మొత్తం కూడా ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని,వారు అతి పేద కుటుంబం నుండి రైతాంగ సాయుధ పోరాటానికి నైజాం ప్రభుత్వంలో ముందుండి పోరాడారని,వారి పోరాటాన్ని నేటి తరానికి తెలియజేసి వారి జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుంటే ఎంత అపజయాన్ని అయిన సాధించ వచ్చని, భవిష్యత్తులో బావి తరాల



పౌరులుగా నిలుస్తారన్నారు.జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ..రైతాంగ పోరాటంలో నైజాం ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాటంలో నిలిచారన్నారు. స్వాతంత్రం రావడానికి వారు ఎన్నో పోరాటాలు చేసి వారు బాధ్యత వహించారని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,బిసి సంక్షేమ అధికారి యాదయ్య,ఎస్సీ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్,స్టేట్ టిజేఏసీ ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి ,కుల సంఘ నాయకులు,వివిధ శాఖల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## “రాజీవ్ యువ వికాస పథకానికి” దరఖాస్తు చేసుకోండి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 03 తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ (ముస్లిం,క్రిస్టియన్,సిక్కులు, బౌద్ధలు,జైనలు మరియు పార్శీలు ) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన “రాజీవ్ యువ వికాస పథకానికి” దరఖాస్తు చేసుకునే గడువు తేదీ 14-04-2025 వరకు పొడిగించబడినది.కావున అర్హులైన మైనార్టీ అభ్యర్థులు పొడిగించ బడిన తేదీలోగా ఆన్లైన్ వెబ్సైట్ పోర్టల్ tgobmms.cgg.gov.in ద్వారా / లేదా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఫారం తో దరఖాస్తులు చేసుకొని వారి దరఖాస్తు ఫారం తో పాటు సంబంధిత పత్రాలు ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించవలెనని యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పి.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాసము పథకానికి సంబంధించిన ఏదైనా సందేహాలు ఉన్నచో జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన హెల్ప్ డెస్క్ 08685-293446 నెంబర్ కు కార్యాలయంల వేళలలో సంప్రదించగలరు.

# దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**- బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేసి విమర్శించండి**
**- పొన్నం పై విమర్శలను తిప్పికొడుతూ పిసిసి కోఆర్డినేటర్ సంగీతం డిమాండ్**




సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 3(తెలంగాణ పత్రికదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వని విధంగా, రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాని కే దక్కుతుందని పిసిసి కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ పేర్కొన్నారు.సిరిసిల్ల లో గురువారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, ఆడెపు చంద్రకళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరదేవరాజు, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, వెంగళ అశోక్, రెడ్డి మల్ల భాను, శ్రీరామ్ వెంకటేశం, పోగుల దేవరాజు రెడ్డి, చుక్క శేఖర్, చిన్నం శ్రీనివాస్, పైసా ఆంజనేయులు, సంతోష్ లతో కలిసి మాట్లాడారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు అందరికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నెర వేర్చుకుంటూ వస్తుందని వివరించారు. దీనిలో భాగంగానే దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యంను రేషన్ షాపుల ద్వారా ఇచ్చే బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తే ఓర్చుకోలేని బిజెపి, బి ఆర్ ఎస్ ప్రతిపక్షాలు తమ అక్కసును వెళ్లగక్కుతున్నాయని ఆరోపించారు. సిరిసిల్లలో సన్న బియ్యం పథకాన్ని అధికారికంగా ప్రారంభించగా, బిజెపి నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేయడాన్ని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం బియ్యం పంపిణీలో 63 శాతం, మిగతాది రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోందని అంటున్నారని పేర్కొంటూ దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వడం లేదన్న విషయాన్ని గమనించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం ఇస్తున్నారని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఇస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. సన్న బియ్యం ఇస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఇవ్వలేదని కానీ తాము మాత్రం మాట నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. జాతీయ ఆహార భద్రత చట్టం కింద రాష్ట్రాలకు వాటా ఇవ్వాల్సి ఉంటుందని ఆ మేరకే బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. అసలు ఆహార భద్రతా చట్టం తీసివేయాలని కుట్ర చేసిందే బిజెపి ప్రభుత్వం అని ఆరోపించారు. తెలంగాణ నుండి కేంద్రానికి పన్నుల రూపంలో ఒక రూపాయి ఇస్తే, ప్రతిగా 42 రెండు పైసలు మాత్రమే ఇస్తోందని, అదే బీహార్, యూపీ లు ఒక రూపాయి ఇస్తే 8 రూపాయలు ప్రతిగా ఇస్తోందని ఇంతటి వివక్షతకు కేంద్ర ప్రభుత్వం తెగబడుతోందని ఆరోపించారు. ఎంపీ హోదాలో పొన్నం ప్రభాకర్ అనేక అభివృద్ధి పనులు చేశారని అన్నారు. బండి సంజయ్ ఎంపీగా ఆరేళ్లుగా ఏం చేశారని ప్రశ్నించారు. దమ్ముంటే అసెంబ్లీ ఆమోదం పొందిన 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఆమోదింప చేయాలని బిజెపి ఎంపీలను డిమాండ్ చేశారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



మెట్టుపల్లి, ఏప్రిల్ , 03, ( తెలంగాణ పత్రిక. )మెట్టుపల్లి కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి పురస్కరించుకొని ఈరోజు పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఉమ్మడి మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమా రాజేందర్ మరియు కురుమ సంఘం అధ్యక్షులు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు.అనంతరం వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని అలా అయితే పిల్లలకు ఆయన తెలంగాణ పోరాట ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని అలాగే ట్యాంక్ బండ్ ఆయన విగ్రహము ఏర్పాటు చేయాలని తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని అలాగే దొడ్డి కొమురయ్య పేరు యూనివర్సిటీకి పెట్టాలని ఈరోజు ఆయన జయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని కురుమ సంఘ తరపున చేయడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో కురుమ సంఘా గౌరవ అధ్యక్షులు కోట రమేష్ ,సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న, కోరే గంగాధర్, గడ్డం మల్లేష్, సంఘ కమిటీ నాయకులు కోట శ్రీనివాస్, కోట చిన్న నర్సింలు, కోట శివయ్య కోట కుమార్, ఎర్రోళ్ల హనుమాన్లు, గడ్డం చిన్న మల్లేష్, ఎల్లయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు .

## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య



**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల,ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక )భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. గురువారం కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాజ మనోహర్, బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర రవి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత..



**- అతిథి డెవలపర్స్ అధినేత కాంగ్రెస్ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 3.వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర రవి ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందగా, ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అతిథి డెవలపర్స్ అధినేత కాంగ్రెస్ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన యువ సైన్యం పంపించగా, వారు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్, కాజా మీయ, ,సాయి, సమ్మయ్య సార్, విద్యాసాగర్, శ్రావణ్, బుర్ర శీను, రాజు, రంజిత్, రవి, శీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి





కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3:ఈనెల 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించి , పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున కరీంనగర్ రేకుర్తిలోని సాయి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర ,జిల్లా, మండల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరవ తేదీ ఆదివారం రోజున పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ లతోపాటు , ప్రతి కార్యకర్త ఇంటిపై బిజెపి జెండా ఆవిష్కరణ చేపట్టాలన్నారు. ఆరో తేదీ నుండి 12వ తేదీ వరకు పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా మండలాల వారిగా క్రియాశీలక కార్యకర్తల సమ్మేళనాలు, గావ్ చలో , బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛత అభియాన్ కార్యక్రమము ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశం, బస్తీలు గ్రామాల్లో పబ్లిక్ సమావేశాలు , అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛత కార్యక్రమాలు , జిల్లా స్థాయిలో చర్చ వేదికల ప్రోగ్రాములు చేపట్టాలన్నారు. అలాగే అటల్ జి శత జయంతి ఉత్సవాల సందర్భంగా కవి సమ్మేళనాలు, విద్యావంతులు మేధావుల తో సమావేశాలు నిర్వహించాలన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ జన జాగరణ కార్యక్రమాలు విస్తృతంగా జరగాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నింట అట్టర్ ప్లాప్ అయిందన్నారు. 16 నెలల్లో కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో కేంద్రం సొమ్ముతో రాష్ట్రం సోకులు పడుతుందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై బిజెపి నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగశోభ , తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, సీనియర్ నాయకులు, ప్రోగ్రాం కన్వీనర్ కన్నబోయిన ఓదెలు , కో కన్వీనర్ వైద రామానుజం మాట్లాడారు.

# ప్రకృతిని పరిరక్షించడమే నిజమైన అభివృద్ధి...

**- అభివృద్ధి పేరుతో అడవులను నరకొద్దు.**
**- వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదం.**
**- ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.**

హుజురాబాద్ ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక)హైద్రాబాదు సెంట్రల్ గా యూనివర్సిటీ లోని 400 ఎకరాలలో ఉన్న ఆహ్లాదకరం కలిగించే అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి పేరుతో చెట్లను నరికి వెయాలనే ప్రయత్నాన్ని పాలకులు వెంటనే విరమించుకోవాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు.అభివృద్ధి కోసం అడవులను నరకొద్దని, వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుందని,సెంట్రల్ యూనివర్సిటీ భూములలోని చెట్లను నరకవద్దని, వృక్ష సంపద కాపాడాలనే న్యాయమైన డిమాండ్ తో ప్రజాస్వామికంగా విద్యార్థులు ఆందోళన చేస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని,అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలని పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూమలను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగనమ్మాలని చూడటం చూస్తే కంచే చేను మేసిన చందంగా ఉందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.వృక్ష సంపద నాషనమైతే భవిష్యత్ తరాల మనుగడకే ప్రమాదమని, అభివృద్ధి పేరుతో ఊహించని



స్థాయిలో వృక్షాలను నరికి వేయడం హేయమైన చర్య అని, అర్థవంతమైన అభివృద్ధి చేయాలంటే ప్రకృతిని రక్షించడం తప్పని సరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీ లో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉ పయోగ పడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీవరాశులను నాశనం చేసే కుట్రలను తిప్పికొట్టాలని.ప్రభుత్వ దమన కాండనపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని గురువారం మీడియా ద్వారా పోలాడి రామారావు పిలుపునిచ్చారు.

# పెండింగ్ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి...

**- పోస్టుల భర్తీలో రిజర్వేషన్ తప్పనిసరి**
**- సివిల్ రైట్స్ డే ద్వారా అవగాహన కల్పించాలి**
**- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే చర్యలు**
**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3: వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని, ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా అధికారులతో ల్యాండ్, ప్రభుత్వ సేవలు, అట్రాసిటీ తదితర అంశాలపై కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని అన్నారు. అట్రాసిటీ కేసులు కోర్టులో నిలబడే విధంగా బలమైన సాక్ష్యాలను పోలీసులు సమర్పించి నిందితులకు శిక్షపడేలా చూడాలని కోరారు. కోర్టు స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసులపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమీక్షించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. అట్రాసిటీ కేసుల్లో వైద్య ఆరోగ్య శాఖ నుండి పెండింగ్ లో ఉన్న అవసరమైన వైద్య నివేదికలు వెంటనే పంపాలని ఆదేశించారు. కులం సర్టిఫికెట్ సమర్పించని కారణంగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించి వెంటనే సంబంధిత సర్టిఫికెట్ జారీ చేయాలని తహసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న భూమి సంబంధిత కేసులను ఈ నెల 30లోగా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. అంబేద్కర్ విద్యా నిధి పథకం కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కులాంతర వివాహ ప్రోత్సాహకాలకు కావలసిన బడ్జెట్ వివరాలు సమర్పిస్తే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లోను ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించినా, ఇతర కార్యక్రమాలకు మళ్లించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉ ద్యోగాల భర్తీలో, ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని, రిజర్వేషన్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రతి నెలా గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించి గ్రామస్తులందరిని చైతన్య పరచాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశానికి జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఎజెండా తమకు పంపించాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఏవైనా వసతులు, సౌకర్యాలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.



ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అవలంబించాలని, ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. కరీంనగర్ బాలసదనంలో పెరిగిన అనాథ ఎస్సీ యువతికి వివాహం జరిపించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, జిల్లా సంక్షేమ అధికారి సబితను ప్రత్యేకంగా అభినందించారు. వివిధ శాఖల వారీగా ఎస్సీ, ఎస్టీ నిధుల కేటాయింపు, ఉద్యోగాల భర్తీ తదితర అంశాలను సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, ఆర్డీవోలు జిల్లా స్థాయి అధికారులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు

# బుర్ర రవి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత..



## - ఘన స్వాగతం పలికిన మండల అధికారులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 3.వీణవంక మండల ప్రత్యేక అధికారిగా ఏప్రిల్ 2 న జిఎం ఇండస్ట్రీస్ అధికారి సల్మాన్ రాజు బుధవారంబాధ్యతలుస్వీకరించగా,వీణవంక ఎంపీడీవో మేరుగు శ్రీధర్, కార్యాలయ సిబ్బంది, పూల మొక్క అందజేసి, శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు



## - నివాళులు అర్పించిన కురుమ సంఘం నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఏప్రిల్, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం ఈ రోజు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన వీరుడు రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య, అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య, కురుమ యాదవ సంఘం అధ్యక్షులు వల్లెం కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ బండారి రాములు, ఉపాధ్యక్షులు కొమురయ్య, గంగాధర సురేందర్, ఏనుగుల అనిల్ కుమార్, పోలే శేఖర్, శ్రీనివాస్, మొగ్గయ్య, మిరుపాల రాజు, లచ్చయ్య, కనకయ్య, ఐలయ్య, రమేష్, మధు, పైండ్ల రవి, చందు, గట్టయ్య, మల్లేశం, ఆవునూరి ఆంజనేయులు,పాల్గొన్నారు.

# కరెంటు షార్ట్ సర్క్యూట్ దగ్ధమైన ఇల్లు



## - ఇల్లు కాలడంతో దుఃఖసాగరం లో మునిగిన కుటుంబ సభ్యులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఏప్రిల్,03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం గురువారం రోజు ఉదయం 10 గంటల వ్యవధిలో టేకు శంకరయ్య, తండ్రి అబ్బులు, బేడ బుడగ జంగం కులస్తుని ఇంట్లో కరెంటు షాక్ సర్క్యూట్ కావడంతో రేకుల ఇల్లు మొత్తం దగ్ధం కావడంతో ఇంట్లోని సామాన్లు మొత్తం బూడిద కావడంతో పాటు బీరువాలో ఉన్న డబ్బులు అలాగే వెండి పట్టీలు బంగారు కమ్మలు మొత్తం కాలిపోవడం జరిగింది అలాగే వంట సామాన్లు గిన్నెలు బట్టలు కూడా కాలిపోయాయని కుటుంబ సభ్యులు చెప్పడం జరిగింది అదృష్టవశాత్తు అందులో ఎవరూ లేకపోవడం వలన ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని గ్రామస్థులు అంటున్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన సదస్సు..

ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై సైబర్ క్రైమ్ ఎస్సై కృష్ణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆన్లైన్ బెట్టింగ్ ఐపీఎల్ టికెట్ల మోసాల గురించి వివరించారు. ఆన్లైన్లో బెట్టింగ్లను ప్రోత్సహించే విధంగా ప్రకటనలు ఉంటాయని వాటిని చూసి మోసపోవద్దని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరగాల్ల నుండి

# భీమారం మండలంలో సన్నబియ్యం పంపిణీ

## - ప్రారంభించిన భీమరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ..

భీమరం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3.అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలుభీమారం మండలంలోని వెంకట్రావుపేట, మన్నెగుడెం గ్రామాలలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ..రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని నరేష్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని వెంకట్రావుపేట, మన్నెగూడెం ఉన్న రేషన్ దుకాణంలో సింగిరెడ్డి నరేష్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు.ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొత్తపల్లి అజయ్, గంట గంగరాజం,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి









సయ్యద్,ఫ్యాక్స్ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఉమ్మడి రవి,మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్,మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్,లచ్చనాయక్, దువ్వస గంగాధర్,తేలు నరేష్, సీనియర్ నాయకులు చెన్నమనేని నర్సింగరావు,మాజీ ఉపసర్పంచ్ ఎండి మబ్బుల్, పిట్టల మొండన్న,అడ్లగట్ట ప్రేమ్,చెత్పల్లి నాగరాజ్, ఉత్కం అజయ్,బక్కూరి నరేష్,ఎర్ర రవి,ముదిగొండ మహేష్,పుట్ట రాజేందర్, మహిపాల్,ప్రవీణ్,తేలు సురేష్,తిప్పిరెడ్డి రాజారెడ్డి, రాం రెడ్డి,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్,లింగారెడ్డి,బొమ్మ నరేష్ తదిరులు పాల్గొన్నారు..

# రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

## - లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక)యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్ లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు.వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని,నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ , బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులపై లాఠీ ఛార్జ్ పై విన్నూత్న నిరసన..

## - సిరిసిల్ల చేనేత చౌక్ వద్ద మోకాళ్లపై కూర్చొని సంకెళ్లతో నిరసన
## - ప్రభుత్వ చర్యలు సిగ్గుచేటని కంచర్ల రవి గౌడ్ ఆవేదన

సిరిసిల్ల, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని సిరిసిల్ల చేనేత చౌక్ వద్ద మోకాళ్లపై కూర్చొని సంకెళ్లతో నిరసన తెలిపిన కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడానికి నిరాసిస్తూ బుధవారం రోజున జిల్లా కేంద్రంలో చేనేత చౌక్ వద్ద మోకాళ్లపై కూర్చొని సంకెళ్లతో నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలిపితే వారిపై లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటు ఈ సందర్భంగా అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని చెట్లను నరికి వేసుకుంటే అక్కడ యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే లాఠీచార్జి చేయించడం చాలా దురదృష్టమై అన్నారు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులు పెడుతుంటే ఇదేనా మీ ప్రజా పాలన ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం చరిత్రలో ఎక్కడ ఉండలేదని అన్నారు విద్యార్థి లోకానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు విద్యార్థులకు ఇక్కడ అన్యాయం జరిగిన టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు చెట్లను కొట్టేస్తే అక్కడ ఉన్న మూగ జీవాలు తల్లఢిల్లుతున్నాయి అని గుర్తు చేశారు మేధావులారా ఇంత జరిగినా ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు విద్యార్థులతో పాట ప్రొఫెసర్ల చూడకుండా చిట్కబడడం చాలా దురదృష్టమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైదరాబాద్



సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల లాక్కోవడం మానేయాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మట్ట శ్రీనివాస్ ముద్దం అనిల్ కాసర్ల వినయ్ దేవరాజ్ ముజ్జు నవీ గణేష్ రాజు వినయ్ నరేష్ వేణు మోహన్ పరమేష్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు...

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక)ఏప్రిల్ 3 సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ పామ్ పంట మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్.రాజేష్ మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు చెట్లను 90 శాతం సబ్సిడీ పై,డ్రిప్ పరికరాలను బిసి,సన్న చిన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టి రైతులకు 100 శాతం సబ్సిడీ, ఓసి రైతులకు 80శాతం సబ్సిడీ మీద అందించడం జరుగుతుందనీ రైతులకు తెలియజేసారు. ఆయిల్ పామ్ తోట నిర్వహణ నిమిత్తం ఒక ఎకరానికి సంవత్సరనికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు రైతుకు ఇవ్వబడునని తెలిపారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ.20,878 ఉందని, ఎకరానికి ప్రతి సంవత్సరం కనీసం రూ.1లక్ష





నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. లోహియా కంపెనీ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ ఎల్.రాజేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ కొత్తగా చేపట్టే రైతులకు పంట సాగు గురించి వివరించారు. అదేవిధంగా ఇదివరకే పంట సాగు చేపట్టిన వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. బుగ్గారం మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో ఫ్యాక్టరీ నెలకొలపుతున్నామని, రైతు పండించిన గెలలని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం కంపెనీ కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయబడునని తెలిపారు. ఇట్టి సమావేశంలో మైదం ప్రభాకర్,బొక్కల రమేష్,ఆరే గంగారాం,తేలు రాజన్న ,తేలు ఆశన్న,పూధరి మల్లయ్య, బదినేని రాజం,చిలుకం గంగారాం,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు పేరుతో వెనుకబడిన తరగతి ప్రజలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్...**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3 :తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ పెంచుతున్నామంటూ ప్రగల్భాలు పలికి , చట్టసభలో 42 శాతం బీసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని, అయితే ఈ బిల్లు ప్రవేశపెట్టిన విధానమే ఒక మోసపూరిత చర్య అని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్, బీజేపీ నాయకులు పెంట శ్రీనివాస్ తెలిపారు. గురువారం రోజున కరీంనగర్లో వారు మాట్లాడుతూ బీసీలను అనాదికాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూనే వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ అని చెప్పి ఇప్పటివరకు ఉన్న కులాలతో పాటు అదనంగా కొత్త కులాలను చేర్చి జనాభా దామాషా పద్ధతిలో కాకుండా అశాస్త్రీయంగా బీసీలలోని వివిధ గ్రూపులను విభజించి అందులో వివిధ కులాలను చేర్చడమే కాకుండా , బీసీలను మోసం చేసే చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. బీసీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త వివాదానికి తెర లేపడం చూస్తుంటే బీసీల మధ్య చిచ్చు పెట్టి ఓట్ల పబ్బం గడుపుకోవాలనే కుట్రపూరిత చర్య కనబడుతుందని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో వెనుకబడిన తరగతులు అంటే ఈ దేశంలో ఉన్న వెనుకబడిన కులాలు మాత్రమేనని, . అయితే ఎక్కడ కూడా మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని భారత రాజ్యాంగం ద్వారా వివిధ న్యాయస్థానాలలో తీర్పులు ఇచ్చిన కూడా, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతున్నామని చెప్తూనే బీసీ కులాలలో బీసీ (ఇ )పేరుతో ఒక కొత్త గ్రూపును చేర్చి దాన్లో మత ప్రాతిపదికన ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం చూస్తుంటే గతంలో ఉన్న బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన శాతాన్ని తగ్గించడమేనన్నారు. ప్రధానంగా ఇందులో ముస్లిం మతానికి రిజర్వేషన్ అందించి బీసీలను మోసం చేస్తూ బీసీల జాబితాలో బిసి ఈ అనే పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ పెంచడం మోసపూరిత చర్యగా వారు అభివర్ణించారు.ముస్లింలకు కేటాయించిన 10 శాతం బీసీ రిజర్వేషన్ తీసేస్తే బీసీలకు మిగిలేది కేవలం 32 శాతం మాత్రమేనని , గతంలో 29% లో నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్ పేరుతో బీసీ రిజర్వేషన్ మింగి వేయడం చూసామని , అది సరిపోదన్నట్టుగా మళ్లీ ఇంకొక ఆరు శాతం కలిపి మొత్తం 10% బీసీఈ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇది పూర్తిగా వెనుకబడిన కులాలను,తరగతులను మోసం చేస్తూ , వారికి తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు పక్కకు పెట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన బీసీ రిజర్వేషన్లను పెంచాలని, వెంటనే రాష్ట్ర చట్టసభల్లోనే నిర్ణయం తీసుకోవాలని, బీసీ రిజర్వేషన్ల పెంపుతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని , అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాల్సిన చర్య అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ముస్లిం మత ప్రాతిపదికన కేటాయించిన బీసీఈ 10 శాతం రిజర్వేషన్ తొలగించి, కేవలం బీసీలకు మాత్రమే రిజర్వేషన్లు జనాభా దామాషా పద్ధతిలో పెంచాలని ఎన్నం ప్రకాష్, పెంట శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.

# సన్న బియ్యం పంపిణి చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- పేదలకు సన్నబియ్యం అందించడం ప్రజా ప్రభుత్వం వల్లనే సాధ్యమైంది**

**- బోయినిపల్లిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

బోయినిపల్లి,తెలంగాణ పత్రిక ఏప్రిల్,03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని, పేద ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడూ ఈ సన్నబియ్యం పేదలకు పంపిణీ చేయాలి అనే విషయం ఆలోచించలేదని.ఈ సన్నబియ్యం సామాన్య ప్రజలకు కూడా అందించాలి, సామాన్యులు ఆరోగ్యంగా, ఆత్మగౌరవంతో, ఆత్మస్థైర్యంతో బ్రతకాలని ఆలోచించి, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో ప్రజా ప్రభుత్వ హయాంలో ఉగాది రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో ఈ ప్రభుత్వం కొలువుదీరిందని, దేశంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇలాంటి పథకం ఎక్కడా లేదని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన పాలకులు ఈ రాష్ట్రాన్ని దివాలా తీయించి, ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టివేసారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ఒక్కో ఇంటికి సగటున 500 నుండి 1000 రూపాయల వరకు కరెంట్ బిల్లు కట్టేవారని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా 200 యూనిట్ల వరకు గృహ అవసరాల కోసం ఫ్రీ కరెంట్ ను అందిస్తుందని పేర్కొన్నారు. 500 వందల రూపాయలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిది మాత్రమే అని వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ బియ్యం పోర్టిఫైడ్ అయి ఉంటాయని, ఎనీమియా నియంత్రణతో పాటు బలహీనంగా ఉన్న మహిళలు, చిన్నపిల్లలకు ఇది బాగా ఉపయోగపడుతుంది అన్నారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ అధికారుల మీద బాధ్యత పెరుగుతుందని కలెక్టర్ గుర్తుచేశారు. సన్నబియ్యంకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అక్రమ రవాణా ఎవరైనా చేస్తే వాటిని పసిగట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్, చేతులమీదుగా సన్నబియ్యం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించే మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్,జిల్లా పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల,ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ,సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ యూత్ నాయకులు లబ్ధిదారులు,తదితరులు



పాల్గొన్నారు. అధైర్యపడకండి..ఆదుకుంటాం...బోయినిపల్లిలో షాట్ సర్క్యూట్ తో దగ్ధమైన పూరి గుడిసె పరామర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ బోయినిపల్లి మండల కేంద్రంలో టేకు శంకరయ్య - పద్మ దంపతులకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు గురువారం ఉదయం దగ్ధం కాగా, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, పరామర్శించారు. షార్టు సర్క్యూట్ వల్ల పూరిగుడిసె మొత్తం అంటుకుని ఇంట్లో ఉన్న వస్తువులు, బీరువాలో దాచుకున్న నగదు తో పాటు ఆభరణాలు, దుస్తులు దగ్ధమయ్యాయని తమ గోడును బాధితులు ఎమ్మెల్యే, కలెక్టర్ కు వివరించారు. తక్షణ సహాయంగా 50 వేల రూపాయలను అందజేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# హన్మాజీపేటలో సన్న బియ్యం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**- గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు, గ్రామస్థులు**

**- మూడు పర్యాయాలుగా గెలిచినటువంటి బిజెపి ప్రభుత్వం ఇవ్వలేకపోయింది**

**- రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేత చిలుక ప్రభాకర్**





వేములవాడ రూరల్,ఏప్రిల్,3, తెలంగాణ పత్రిక. వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తుల సమక్షంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంపై గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ప్రభాకర్ మాట్లాడుతూ సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందంటూ మాట్లాడే నాయకులు గత 11 సంవత్సరాల నుండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేక పోయారని ఏద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంట్లో సన్న బియ్యం వండాలి పేదవారి కడుపు నింపాలి ప్రతిరోజు పండగ కావాలి అనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అన్నారు. సన్న బియ్యం ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాక స్రవంతి హరినందన్ రెడ్డి, గ్రామ డీలర్ రాజ్యలక్ష్మి శ్రీనివాస్ దంపతులు, యూత్ కాంగ్రెస్ కొమ్ము మహేందర్, మర్రిపల్లి మల్లేశం, గ్రామ ఎస్సీ అధ్యక్షులు పసుల లక్ష్మీ రాజం, వికృర్తి ఎల్లయ్య, చిలుక లావణ్య, కాతం శారద, ఆరెల్లి భూమయ్య, స్వామి, బాబు, మల్లికార్జున్, పున్నం శంకరవ్వ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోతకొచ్చిన వరి పొలాలు..కమ్ముకొస్తున్న కరు మబ్బులు

**- కంగారులో అన్నదాతలు...**

**- ఆరు నెలల కష్టం కోసం ... ఆశగా ఎదురు చూస్తున్న రైతన్నలు..**





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 3వీణవంక మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన వరి పొలాలు కోతలు ప్రారంభమయ్యాయి. రైతులు రబీ సీజన్లో అధిక లాభాల కోసం ఆడ-మగ వరి పొలాలను సాగు చేసి,కుటుంబ సమేతంగా కాయ కష్టం చేసి, నిత్యం పొలాల్లో గడుపుతూ.. పంట అవసరాలకు అప్పులు తెచ్చి,అధిక పెట్టుబడులు పెట్టి,ఆరు నెలల కష్టం కోసం.. ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ, గురువారం సాయంత్రం ఒకేసారిగా కమ్ముకొస్తున్న మేఘాలతో తేలికపాటి చిరుజల్లులు కురిసాయి. అన్నదాతలు మాట్లాడుతూ.. రబీ సీజన్లో అధిక లాభాల కోసం సీడ్ వరి పొలాలను సాగు చేయడం జరిగిందని, ఖరీఫ్ కంటే రబీ సీజన్లో అధిక దిగుబడులు వస్తాయని, కమ్ముకస్తున్న మేఘాలతో, తుఫానులతో, వీణవంక మండలానికి వాన గండం పొంచి ఉన్నట్లు తెలుస్తుందని, వేసవిలో అధిక వేడి వల్ల ఎక్కువగా వడగండ్ల వానలు, ఈదురు గాలులతో వర్షం కురిసిందంటే, ఆరు నెలల కష్టం చేతికందకుంట పోతుందని, అన్నదాతలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి దొడ్డి కొమురయ్య



**- నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన కొమురయ్య తెలంగాణ సమాజంలోని పోరాటతత్వానికి నిదర్శనం.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఏప్రిల్, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఈ రోజు భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన ధీరుడు దొడ్డి కొమరయ్య 98 వ జయంతి సందర్భంగా శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం విలాసాగర్ గ్రామ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు,పలువురు నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య,జీవిత చరిత్రను, తెగువను కొనియాడారు,ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు సంఘం అధ్యక్షులు ఓల్లెం కొమురయ్య,దయ్యాల కొమురయ్య,ఏనుగుల ప్రశాంత్ కుమార్, శాలివాహన సంఘం నాయకులు మొగిలిపాలెం రాజేశం,తెరాస నాయకులు వెంగల్ రావ్,మాజీ వార్డు సభ్యులు గంగాధర కనకయ్య,గౌడ సంఘం నాయకులు పబ్బ నరేష్,రజక సంఘం నాయకులు పైండ్ల వేణు, పైండ్ల రవి, వోగ్గు కళాకారులు పోలే మల్లేశం,పోలే శేఖర్,వొల్లెం మొగ్గయ్య, మిరుపాల లచ్చయ్య,మాజీ కురుమ సంఘం అధ్యక్షులు మిరుపాల ఐలయ్య, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మల్లారెడ్డిపల్లి లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు..



**- (10) లీటర్ల నాటుసారా స్వాధీనం,(200) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 3.కరీంనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు కె. నాగేశ్వరరావు, టాస్క్ ఫోర్స్ ,సి.ఐ ఆధ్వర్యంలో వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గురువారం దాడులు నిర్వహించగా, లోకిని పోచయ్య అనే వ్యక్తి వద్ద 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని,నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే (200)లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ తెలిపారు.ఇట్టి దాడులలో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, కమలాకర్,సంతోష్ సాయి, కాసింబి తదితరులు పాల్గొన్నారు.

## గోమాత కళ్యాణ మహోత్సవమును విజయవంతం చేయండి



**- శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే**

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3 శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బీర్పూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రం లోని ఐదవ వార్షికోత్సవ గోమాత కళ్యాణ మహోత్సవమును శ్రీశ్రీశ్రీ అంబత్రాయ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్యా పరా గురువుచే తేదీ 4.4.2025 శుక్రవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించ బడుతుందని కావున భక్తులందరూ వచ్చి గోమాత కల్యాణమును చూసి ఆశీర్వాదం పొందాలని డాక్టర్ గణేష్ గౌటే భక్తులను కోరారు

## సన్న బియ్యం పంపిణీ



### కార్యక్రమంలో పాల్గొన్న టీజిఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి

సదాశివపేట, ఏప్రిల్ 3( తెలంగాణ పత్రిక )ఈరోజు వెల్టూరు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీజిఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిద్దన్న, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, ఎమ్మార్వో సరస్వతి, నవీన్, ప్రభు డీలర్, గ్రామ పెద్దలు, మహిళలు,లబ్ధిదారులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ ప్రభుత్వం తొలగించాలి...

**- గ్రామ ప్రజలమంతా కలిసి ప్రత్యక్షంగా మేమే తొలగించేస్తాం....**
**- సామరస్యంగా గాందేవాదంతో నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని ఆగ్రహించిన గ్రామాల మహిళలు ప్రజలు ప్రత్యేకంగా పోరాటానికి సిద్ధమవుతున్నారు..**
**- ఉద్యమాల పురికి గడ్డ పునికి ఉచ్చుకున్న నల్లవల్లి గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలి...**



సంగారెడ్డి,/గుమ్మడిదల ఏప్రిల్, 03 తెలంగాణ పత్రిక డంపింగ్ యార్డ్ ప్రభుత్వం తొలగించే నిర్ణయం తొందరగా తీసుకోకుంటే గ్రామ ప్రజలమంతా కలిసి ప్రత్యక్షంగా మేమే తొలగిస్తామని సామరస్యంగా గాంధీయవాదంతో నిరవధిక సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని ఆగ్రహించిన గ్రామ ప్రజలు మహిళలు యువకులు రైతులు ప్రత్యక్షంగా పోరాటానికి సిద్ధం కావాలని ఉద్యమాల పురిటిగడ్డ పునికిబుచ్చుకున్న నల్లవల్లి గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమయ్యే సమయం ఆసన్నమవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు గురువారం నాటికి 58 రోజులు నిరవధిక సమ్మెలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులతో పాటు ప్రాంత ప్రజా ప్రతినిధులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు కేవలం జిల్లా సిపిఐ(ఎం) పార్టీ నాయకుల మద్దతుతో ఇన్ని రోజులు సామరస్యంగా గాందేయ మార్గంలో నిరవధిక సమ్మెలు కొనసాగించామని ఇక రాష్ట్ర ప్రభుత్వం సామరస్యంగా వెళితే స్పందించకపోవడంతో మండల ప్రజలమంతా కలిసి ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది వెంటనే మరో కారంచేడు ఉద్యమం లాగా కాకముందే రాష్ట్ర ప్రభుత్వం పచ్చని పల్లెటూరు వాతావరణం లో విషం చిమ్మే డంపు యార్డును ఏర్పాటు చేస్తే సామాన్య రైతులు మహిళలు కూడా ఊరుకునే పరిస్థితిలో లేమంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం కొలువుతీరిన నూతన ప్రభుత్వం కనీసం ప్రజల సమస్యలు పరిష్కరిస్తారాని గత 58 రోజుల నుండి నిరవధిక సమ్మెలు చేసుకుంటూ సంబంధిత శాఖ అధికారులందరి వద్దకు వెళ్లి తమ గోడును ప్రాంతంకు జరిగే నష్టాన్ని వివరించినట్లు తెలిపారు ఎక్కడ వెళ్లిన నాడు నేడు అంటూ కాలయాపన చేస్తున్నారని ప్రాంత ప్రజల ఓపిక నశించిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇక ప్రత్యక్ష పోరుకు దిగితేనే ప్రభుత్వం దిగివస్తుందని రానున్న రెండు మూడు రోజుల్లో



ప్రణాళిక సిద్ధం చేసుకుని రంగ ప్రవేశం చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేసి ప్రాంత ప్రజలు రైతుల మనోభావాలను గుర్తించి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డ్ ను తొలగిస్తున్నట్లు ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి



చేర్యాల, ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక)శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీకి ఘనంగా నివాళులర్పించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షణం క్షణం హైందవ సామ్రాజ్య స్థాపనే ధ్యేయంగా అవిశ్రాంత పోరాటాలు చేసిన ధీరుడు కణం కణం స్వాభిమాన ప్రకటనమే ధర్మంగా జీవించిన వీరుడు పరాయి పాలకుల గుండెల్లో సింహస్వప్నమై నిదురించిన హైందవ కేసరీ మొగిలాయిల ఆరాచకత్వాన్ని అంతమొందించే ఆయుధమై నిలిచి భారతీయుల శౌర్య పరాక్రమాలకు పరాకాష్టగా నిలిచిన సాహస ఝరి హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ బిపుణ్యతిథి సందర్భంగా వారికి వినమ్ర నివాళులు సమర్పించిన అభిమానులు ఈకార్యక్రమంలో పాల్గొన్న బొంగరం జితేందర్ రెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, మాలిపెద్ది బాలలింగం, దేశపతి చైతన్య శర్మ, రాళ్ల బండి చందు, పెద్ది రమేష్, దాసరి అనిల్, పూసనాల వీరేశం, వడ్లకొండ సంజీవులు, యాంసాని శివకుమార్, చిట్ట నాగరాజు, ఓరిగంటి శ్రీకాంత్, గర్నపల్లి బాలకృష్ణ, వడ్లకొండ ఆంజనేయులు, జగదీశ్వర్, గందె శ్రీనివాస్, సాయికుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డిది "బుల్డోజర్" పాలనే..!

**- విద్యార్థులకు మద్దతుగా సిద్దిపేటలో బిఆర్ఎస్వి ర్యాలీ**
**- జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి**





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రజా పాలన కాదు... కేవలం బుల్డోజర్ పాలనే అని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి అన్నారు. హెచ్ సి యూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నాం..సెలవు దినాలలో బుల్డోజర్లు పంపి అడవులను ధ్వంసం చేయడం రేవంత్ సర్కార్ కి సిగ్గుచేటు అని ఎద్దేవా చేస్తూ విద్యార్థులకు మద్దతుగా గురువారం సిద్దిపేటలో బిఆర్ఎస్వి ర్యాలీ నిర్వహి.. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి విరమింప చేశారు. ఈసందర్భంగా చిన్నకోడూరు మండల అధ్యక్షుడు గుజరాజు, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, నారాయణరావుపేట మండల అధ్యక్షులు ఆకుల సతీష్, నంగునూరు మండల అధ్యక్షులు గోవిందరం రవితో కలిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి మాట్లాడారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన ఆస్తిని, పర్యావరణం లేకపోతే ఇతర రాష్ట్రాల్లో జరిగిన విధ్వంసం జరుగుతుందని ఎన్నో కళ్ళబుల్లి మాటలు చెబుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేసి ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న భూములను అమ్మడం దేనికి అని ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రాంత ప్రజల ఆయువు హెచ్ సి యూ అటవీ ప్రాంతం, అటువంటి యూనివర్సిటీ భూమిని రేవంత్ రెడ్డి తన ఆదాయ సమీకరణల కోసం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించుటను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. హెచ్ సి యూ భూమిని యూనివర్సిటీకి కేటాయించాలని విద్యార్థులు చేస్తున్న స్వచ్ఛంద నిరసనను రేవంత్ రెడ్డి సర్కారు పెయిడ్ ఆర్టిస్టులుగా.. గుంట నక్కలుగా పోల్చడం సరికాదని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై పోలీసు బలగాలతో కేసులు నమోదు చేస్తూ, అడ్డు వచ్చిన విద్యార్థులను ఇష్టరీతిగా కొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నాడు రాష్ట్రంలో పదవులు పొందడం కోసం రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇదే హెచ్ సి యూ యూనివర్సిటీకి వచ్చి విద్యార్థులకు అండగా ఉంటామని చెప్పి వెళ్ళాడు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు వీపులు పగలగొడుతుంటే ఎందుకు పెదవి విప్పడం లేదన్నారు. ఎన్నో రకాల వన్య ప్రాణులకు ఔషధ మొక్కలకు నిలయమైన హెచ్ సి యూ అడవిని వందలాది బుల్డోజర్లతో నేలమట్టం చేయడానికి ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత ప్రజా సమస్యల మీద కాదు.. రాష్ట్రంలో ఉన్న భూముల పైన దృష్టి సారించిందన్నారు. హెచ్ సి యూ భూములను తిరిగి యూనివర్సిటీకి అప్పగించేంతవరకు విద్యార్థులతో కలసి బిఆర్ఎస్వి పోరాటం చేస్తుందని.., రాష్ట్ర ప్రభుత్వం మరింత మొండిగా వ్యవహరిస్తే మరో విద్యార్థి ఉద్యమానికి సిద్దిపేట విద్యార్థి విభాగం కదిలి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు భూక్య బిక్షపతి నాయక్, పెరిక మధు, పడిగే ప్రశాంత్, తప్పట పరుశురాములు, గుర్రం సతీష్ కురుమ నరేష్, పిట్ల రాకేష్, పడిగ లింగం, దుర్గం దినేష్, కుంచం రమేష్, పిట్ల వంశీ, చెట్టుపల్లి భానుచందర్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, దబ్బేట మహేష్, పిట్ల భాస్కర్, బత్తుల ఆకాశ్, పాపగారి శ్రీకాంత్, సంపంగి శ్రీకాంత్, పొన్నాల నాగరాజ్, ఎరుపుల హరికృష్ణ, కార్ రమేష్, పరశు రాములు, గణపురం సాయి, కొట్టం ఎలారెడ్డి నరేష్ గుండెల్లి నాగరాజు, యోగేష్, దాసరి రమేష్, సాయి రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు కార్యక్రమం కి తరలిన ఏబీవీపీ నాయకులు ముందస్తు అరెస్ట్



తెలంగాణ పత్రిక/ కొల్చారం/హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (%ఎజఖ%) భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతం?ఇది విద్యార్థి హక్కులపై దాడి!ఇది అధికార దుర్వినియోగం!క్యాంపస్‌లో 400 ఎకరాలభూమినిప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. అధికార బలంతో,అక్రమ అరెస్టులతో, ప్రకృతిని నాశనం చేయాలని చూస్తే ఊరుకునే పరిస్థితి లేదు,విద్యార్థులపై దమనకాండ ఆపాలి!%ఎజఖ% భూములను రక్షించాలి!విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణలో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుంది! రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదు అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్ కిరణ్, ఎబివిపి కార్యకర్త భాను ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రేషన్ కార్డు కలిగిన అందరికీ సన్నబియ్యాన్ని అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**

కొండపాక, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక): జిల్లాలో రేషన్ కార్డు కలిగిన అందరికీ సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరపాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి పేర్కొన్నారు. గురువారం కొండపాక మండలంలోని బందారం గ్రామంలో గల చౌక ధరల దుకాణం నంబర్ 3815010 నందు సన్నబియం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. చౌక ధరల దుకాణంలో 621 రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని, ప్రతినెల 580 మంది రేషన్ కార్డు దారులు తప్పకుండా సరుకులు తీసుకుంటారని, ఈ నెల సన్న బియ్యం 125 క్వింటాళ్లు వచ్చాయని, రేషన్ డీలర్ బైతి స్వామి కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లాలో అన్ని రేషన్ షాపులలో రేషన్ కార్డుదారులకు అందజేస్తున్నామని, పంపిణీ వ్యవస్థలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ఈ- పాస్ మెషిన్ లలో అప్లోడ్ చేశాకే బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు సరుకులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ కు తెలిపారు. అలాగే రిజిస్టర్లు తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సైతం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేస్తున్న ఆరు కిలోల సన్న బియ్యం తీసుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ,



మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎన్నికల ఇచ్చిన కనీస వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో పెండింగ్ వేతనాలు వెంటనే జమ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి తునికిమహేష్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి మాట్లాడుతూ ఎన్నికల ముందర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తాం.. అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని విమర్శించారు. అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు



తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 19 తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్, జిల్లా నాయకులు, ప్రభాకర్,రాజమౌళి,కనకయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్కల్ దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03 దొరల దురాగతాలపై తిరగబడిన బహుజన ఆత్మగౌరవ ప్రతీక,నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు స్వర్గీయ దొడ్డి కొమురయ్య గారి జయంతి సందర్భంగా మాల్గి గ్రామ బి ఆర్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ వారితో పాటు మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి కురుమ సంఘం నాయకులు ఘలప్ప సిద్దూ అనిల్ సాయినాథ్ పంచాక్షరి శాలివాన్ తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షాను మంత్రి వర్గం నుండి తొలగించాలి...

**- టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**

నంగునూరు, ఏప్రిల్ 3(తెలంగాణ పత్రిక): అమిత్ షా ను మంత్రి వర్గం నుండి తొలగించాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నాగరాజు పల్లి, ఖానాపూర్, అంక్షాపూర్, గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారత రాజ్యాంగ సంరక్షణ, దేశ ప్రజా సంరక్షణ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి జాతీయ నాయకులను"సాధారణీకరించడానికి" బీజేపి నాయకత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను "అవమానించేలా" పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు హోంమంత్రి అమిత్ షా ను నరేంద్రమోదీ తక్షణమే మంత్రి పదవి నుండి తొలగించాలని పేర్కొన్నారు. "బీజేపి-ఆర్ఎస్ఎస్ దశాబ్దాలుగా అంబేద్కర్‌ను అవమానించి, రాజ్యాంగాన్ని ఎలా కించపరుస్తూ వచ్చిందో" ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తామన్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసత్వం మరియు విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలను పట్టణాలను ఐక్యత, సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్రను జాతీయ పార్టీ ఆదేశాలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. "హోం మంత్రి క్షమాపణ చెబుతారని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ విషయంలో జోక్యం చేసుకుంటారని మేము ఆశించాము" కాని హోం మంత్రికి మద్దతు ఇవ్వడం ద్వారా, డాక్టర్ అంబేద్కర్‌ను అవమానించడంలో మోడీ భాగస్వామి అయ్యారని మండిపడ్డారు. భారతీయ జనసంఖ్యలో 90 శాతం మందికి వ్యతిరేకంగా బిజెపి ఎలా కుట్ర పన్నిందో కరపత్రాల ద్వారా వెల్లడిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జిలు బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పేట శంకర్, నాయకులు అచ్చిన సత్తయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్, రాగుల కృష్ణ, గాండ్ల రమేష్, తిప్పని రాజేశ్వర్, రంగు అశోక్, కుసుంభ రాజేశం, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర లింగం, ఘనపురం రమేష్, గార్లపాటి విక్రమ్ రెడ్డి, బొంగోని సతీష్ గౌడ్, ఆరెపల్లి సురేష్, భాస్కరాజ్ రాములు, మోతెకాని కనకయ్య బంగారు నర్సింలు, రజినీకాంత్, గూడెపు కనకయ్య, గొట్టం రంగారెడ్డి, ఇమ్రాన్, భూశిరెడ్డి వెంకట్ రెడ్డి, భూశిరెడ్డి నర్సింహా రెడ్డి, పిల్లి నర్సింలు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



సదాశివపేట, ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక ) టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో వెంకటపురం గ్రామంలో మార్కండేయ నగర్ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 11,25000 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారు ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్దన్న, తాజా మాజీ ఎంపీటీసీలు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇమ్రాన్, మాజీ సర్పంచులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శైలేందర్ రెడ్డి, శివకుమార్, యూసఫ్, మండల నాయకులు నవీన్, సంజీవరెడ్డి, అశోక్, మధు, తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం..

**- జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ అనే నినాదంతో గ్రామాల్లో పాదయాత్ర**
**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**




చిన్నకోడూరు, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక):పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ అమిత్ షా అంబేద్కర్ పై,భారత రాజ్యాంగాన్ని అవమానపరిచేలా మాట్లాడడాన్ని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా గురువారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ల ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చిన్నకోడూరు మండల పరిధిలోని అనంతసాగర్, చెర్లంకిరెడ్డిపల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోర్డినేటర్లుగా సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శిమహమ్మద్ షాబోద్దీన్ లు పాల్గొని,వారు మాట్లాడుతు బీజేపీ ప్రభుత్వం రెండు నాలుకల ధోరణిని ప్రదర్శిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి దేశ చరిత్ర లో ఏ పార్టీ చేయని విధంగా ఎస్సి వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.అంతే కాకుండా బీసీ అని చెప్పుకునే నరేంద్రమోడీ బీసీ లపై చిత్తశుద్ధి ఉంటే గత 10 ఏళ్లుగా కేంద్రం లో అధికారం లో ఉండి బీసీలకు రిజర్వేషన్ ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి,అసెంబ్లీ లో బిల్లు ఆమోదింపజేసిందన్నారు.ఇకనైనా ఈ బీజేపీ నాయకులు బీసీలపై చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బిల్లును ఆమోదింప చేయాలన్నారు.లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చందబోయిన పరశురాం, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి,ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, మాజీ సర్పంచ్ చింతల దత్తు, నాయకులు నముండ్ల వినోద్,బైరి యాదగిరి,కొమ్ము ఎల్లయ్య,మెట్ల అజయ్,దొంతర బోయిన సంపత్, రాజా వర్దన్ రెడ్డి,ఉడుత వేణు, కొమ్ము నర్సింలు,నూనె నర్సింలు, కొట్టే సంపత్,ఎల్లారెడ్డి,క్రి మధు, దుగ్యాని వెంకటయ్య,పంతం శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎ-2పరీక్షా పత్రాలు పంపిణీ...




**- మండల విద్యాధికారి ఎన్ శంకర్...**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3,,(తెలంగాణ పత్రిక):: సదాశివపేట మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఈనెల 9 నుంచి 17 వ తేదీ వరకు జరుగు సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్.ఎ)-2 పరీక్ష పత్రాలు సదాశివపేట మండల వనరుల కేంద్రం లో అందుబాటులో ఉన్నాయని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.అట్టి పరీక్ష పత్రాలను వారి పాఠశాలకు తీసుకు వెళ్ళవలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. పరీక్షలను టైం టేబుల్ ప్రకారం అన్ని పాఠశాలల్లో నిర్వహించి, ఆ పేపర్లను వెంటనే మూల్యాంకనం చేసి మార్కులను రికార్డు చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మోసిన్ రామకృష్ణ శివశంకర్,అక్బర్,సిఆర్పి రాజేశ్వర్ మొదలగువారు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత..

**- ప్రజలందరూ రాజ్యాంగ హక్కులపై అవగాహనా కల్గి ఉండాలి**
**- రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం**
**- కార్యక్రమ కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్, వాసరి లింగా రావు**



కొండపాక, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక):రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్ అన్నారు. గురువారం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ-మనందరి బాధ్యత,దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ కొండపాక మండలంలోని దర్గా గ్రామం నుండి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, కొండపాక మండల ఇన్చార్జి కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్ ఆధ్వర్యంలో దర్గా గ్రామంలో నుండి ప్రారంభమై, బందారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి మండల ఇన్చార్జి రెడ్డమైన రవీందర్, మండల అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణపాదయాత్ర ప్రారంభించామన్నారు. ఈ పాదయాత్ర ప్రధాన ఉద్దేశం దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న దమనకాండ కు వ్యతిరేకంగా, దేశంలో మనుధర్మాన్ని, చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రిజర్వేషన్లు కాపాడుకోవడం కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసం, రాజ్యాంగ ఫలాలను బడుగు బలహీన వర్గాలకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ, గ్రామ గ్రామాన పాదయాత్ర లు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అస్థిరపరిచి, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర పన్నుతుందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని, మనుధర్మ శాస్త్రాన్ని దేశంలో అమలు చేయాలని కుటిల ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. దీనిని తిప్పి కొట్టడం కోసమే ప్రజలను చైతన్యం చేయడం కోసమే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పాదయాత్రలు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, మండల సీనియర్ నాయకులు బట్ట పరశురాములు, మండల ఎస్సీ సెల్ప్రెసిడెంట్ మల్లికార్జున మాదిగ, మాజీఎంపీపీ అనసూయ కనకరాములు, కొండపాక యూత్ ప్రెసిడెంట్ బాబు, డైరెక్టర్ సురేందర్ రావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ మెరుగు ప్రభాస్, మాజీ ఉప సర్పంచ్ ఎర్రల్లో రమేష్, దర్గా,



బందారం, అంకిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చంద్రశేఖర్, తాళ్లపల్లి అంజయ్య, బట్ట వెంకటేశం మండలంలోని సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అన్ని గ్రామశాఖ ల అధ్యక్షులు గ్రామంలోని, గంగాధర్, రేపాక స్వామి, జానీ,రాశుల నరేందర్, లక్ష్మణ్,నాగరాజు, సంజు, యూత్ నరేష్, సభ్యులందరూ పాల్గొని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ పాదయాత్రను మొదటి రోజు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మెదక్ జిల్లా ప్రతినిధి,,ఏప్రిల్ 3,,(తెలంగాణ పత్రిక)::హత్నూర మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన ₹13,15,000 విలువైన చెక్కులను తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ప్రభుత్వ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ కుటుంబాలకు ఈ సహాయం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తానని ఆవుల రాజిరెడ్డి గారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి నిబద్ధతతో పని చేస్తుందని ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదం

**- వెల్దుర్తి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**

వెల్దుర్తి, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం జైబాపూ, జైభీమ్, జైసంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీకి రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేత పట్టుకుని, మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకొని జాతీయ గీతం ఆలపిస్తూ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పోరాటంతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అంబేద్కర్ రాజ్యాంగం రచించడం వల్ల అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హస్తం మల్లేష్ చారి, పార్టీ నాయకులు కిష్టా గౌడ్, జగ్గ శంకరయ్య గౌడ్, శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్, వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సెంట్రల్ వర్సిటీ భూముల్ని రేవంత్ ఎలా అమ్మగలరు..!?

**- బీజేపీ, బిఆర్ఎస్ ఉద్యమాల ఆంతర్యం ఏమిటి..!?**
**- రాష్ట్ర ప్రభుత్వ భూములని స్పష్టం చేసిన తెలంగాణ ప్రభుత్వం..**
**- ఆర్థిక భారం తప్పాలంటే భూములను అమ్మాల్సిందే..?**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో గల సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని భూమిని అమ్మవద్దని బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు ఇటీవల నిత్యం ఉద్యమాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక అడుగు ముందుకేసి హెచ్సీయూ స్టూడెంట్స్ ను తెలంగాణ భవన్ కు పిలిపించుకొని మంతనాలు జరిపారు. బీజేపీ నేతలు రోజుకో బృందం చొప్పున భూముల వద్దకు వెళుతూ సందడి చేస్తున్నారు. సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకాన్ని సహించే ప్రసక్తే లేదని పేర్కొంటున్నారు. కొందరి చేత కోర్టులో కేసులు కూడా వేస్తున్నారు.
సెంట్రల్ వర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం ఎలా అమ్ముతుందని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇవి రాష్ట్ర ప్రభుత్వ భూములేనని అమ్మి తీరుతామని, తద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని చక్కదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొంటున్నారు.

**- బీజేపీ, బిఆర్ఎస్ ఉద్యమాల ఆంతర్యం ఏమిటి..!?**

సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలోని భూముల్ని అమ్మవద్దంటూ బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు ఉద్యమం చేస్తున్నారు. కేటీఆర్, హెచ్‌సీయూ స్టూడెంట్స్‌ను తెలంగాణ భవన్ కు పిలిపించుకుని మాట్లాడారు. బీజేపీ నేతలు రోజుకో బృందం చొప్పున భూముల వద్దకు వెళ్తున్నారు.
సెంట్రల్ వర్శిటీ భూముల అమ్మకాన్ని సహించే ప్రశ్నే లేదంటు పేర్కొంటున్నారు. అయితే ఇక్కడ అందరికీ వస్తున్న సందేహం ఒక్కటే సెంట్రల్ వర్శిటీ రాష్ట్ర ప్రభుత్వానిది కాదు.
కేంద్రం అధీనంలో ఉంటుంది. మరి ఆ యూనివర్శిటీ భూముల్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా అమ్మగలరు.!? ప్రతిపక్ష పార్టీలు రాజకీయ స్వప్రయోజనాలు పొందేందుకు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కేంద్రం ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా తాకట్టు పెట్టగలదు, అమ్మగలదు అనేది అర్థం కాకుండా ప్రజలను తప్పుదారి పట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు.

**- రాష్ట్ర ప్రభుత్వ భూములని స్పష్టం చేసిన తెలంగాణ ప్రభుత్వం**

తెలంగాణ ప్రభుత్వం చాలా స్పష్టంగా అవి రాష్ట్ర ప్రభుత్వ భూములని స్పష్టం చేసింది.దీనికి సంబంధించిన పత్రాలు కూడా విడుదల చేసింది. ఆ పత్రాలద్వారా భూములు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానివేనని నిరూపించుకుంది. అయినా బిఆర్ఎస్, బీజేపీ నేతలు నిత్యం తమ రాజకీయాలు తాము చేస్తున్నారు. సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల్ని వీధుల్లోకి తీసుకు వస్తే చాలన్నట్లుగా వారి వ్యవహారం కొనసాగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అమ్మకానికి పెట్టాలనుకుంటున్న భూములు రాష్ట్ర ప్రభుత్వానివేనని స్పష్టం అవుతోంది.
గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు కేటాయించిన భూములను ఆయన ఓడిపోవడంతో తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి వాటిపై అవినీతి ఆరోపణలు చేసి రద్దు చేశారు. కానీ అవి కోర్టు కేసుల్లో ఇరుక్కున్నాయి. కోర్టు కేసులు క్లియర్ అయిన తర్వాత ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం అధీనంలోకి వచ్చాయి. అయినప్పటికీ ప్రతిపక్ష పార్టీల ట్రాప్ లో పడ్డ కొందరు మళ్లీ కోర్టులను ఆశ్రయించడంలో ఆంతర్యం ఏమిటో వారికి తెలియాలి.

**- ఆర్థిక భారం తప్పాలంటే భూములను అమ్మాల్సిందే**

ఆర్థికంగా కష్టాల్లో ఉన్న రేవంత్రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వానికి ఈనాలుగు వందల ఎకరాల భూములు ఓఆదాయవనరుగా కనిపించాయి. ఇప్పటికే వాటిని తాకట్టు పెట్టినట్లుగా తెలుస్తోంది. పూర్తిగా అమ్మి వేయడం ద్వారా మరో ముప్పై వేల కోట్లు వస్తాయని అంచనా వేసుకుంటున్నారు. లేకపోతే రేవంత్ ప్రభుత్వం ఆర్థిక చిక్కుల్లో ఇరుక్కుని మరింతగా ప్రజాగ్రహానికి గురవుతుందని వారి ఆలోచనగా ఉంది. కానీ వేలం వేసి తీరుతామన్న పట్టుదలతో రేవంత్ ప్రభుత్వం ఉంది. తద్వారాఆర్థిక భారం దించుకొని ప్రజా పరిపాలనలో ముందుకు సాగేందుకు రేవంత్ ప్రభుత్వం ముమ్మర ప్రయత్నం చేస్తోంది. ఈ వ్యవహారం ఇటువంటి మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సిందే.

# ఇద్దరు ప్రేమికులు.. మధ్యలో ఉన్న వ్యక్తిపై హత్యాయత్నం కలకలం రేపిన కేసు

## ప్రేమించిన అమ్మాయి కోసం హత్యాయత్నం చేసిన వారిపై కేసు నమోదు



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03:
ఒకే అమ్మాయి ఇద్దరు ప్రేమికులు తీరా చూస్తే మధ్యలో గొడవ పడొద్దు అని చెప్పేందుకు వెళ్లిన వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన నిర్మల్ పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని బాలాజీ వాడ కాలనీకి చెందిన ప్రమోద్ అనే వ్యక్తి ఒక అమ్మాయిని ప్రేమించాడు ఆ విషయం తెలియక మరో వ్యక్తి సైతం అదే ఆ అమ్మాయిని ఇష్టపడుతున్నాడని తెలియడంతో ఈ విషయం కాస్త గొడవకి దారితీసింది ఈనెల 1వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో తాను ప్రేమిస్తున్న అమ్మాయిని మరొకరు ప్రేమించడం ఏంటని రాం రావ్ భాగ్ కాలనీ శివారు ప్రాంతంలో ఉన్నటువంటి మైసమ్మకుంట గట్టు వద్ద ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఒకే అమ్మాయిని ఇద్దరు యువకులు ప్రేమించడం ఈ విషయం కాస్త ఇద్దరు యువకులకు తెలియడంతో అదే రోజు రాత్రి ప్రమోద్ దినేష్ పై షేర్ చేసుకున్నాడు.
ఇదంతా అక్కడే ఉండి గమనిస్తున్న మరో యువకుడు రాజేష్ ఇద్దరిని గొడవపడకుండా ఆపి ఏదైనా ఉంటే తర్వాత మాట్లాడుకోవచ్చు అనే కోణంలో ఇరువురిని ఇంటికి పంపించేశాడు.
ఆతర్వాత ప్రమోద్ గొడవ పడినప్పుడు ఆపిన రాజేష్ ఎక్కువగా దినేష్ తో మాట్లాడడం చూసి అదే రోజు రామ్ రావు భాగ్ కాలనీ శివారులో ఉన్న మైసమ్మ కుంట గట్టు వద్ద మళ్లీ రాజేష్‌ని పిలిచి దినేష్‌ని ఎందుకు సపోర్ట్ చేస్తూ మాట్లాడుతున్నావు అనే కారణంతో ప్రమోద్ మరియు అతనికి సహకరించిన ఏ-1ఎ-2 ఎ-3 లు కలిసి రాజేష్ తో గొడవకు దిగారు అంతటితో ఆగకుండా బీరు సీసాతో పొడిచి హత్య ప్రయత్నం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజేష్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్మల్ సీఐ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోపై అధికారుల ఆదేశాల మేరకు 24 గంటల్లోనే ఆ నలుగురిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో



తమిళ చిత్రం 'విరాటు'తో 2014లో సినీ రంగ ప్రవేశం చేసిన ప్రగ్యా జైస్వాల్ తెలుగు లో కూడా అదే టైమ్ లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు లో మొదటి సినిమా మిర్చి లాంటి కుర్రాడు సినిమా నిరాశ పరిచింది. మొదటి సినిమా నిరాశ పరచినా కూడా 'కంచె' సినిమాలో నటించే అవకాశం ప్రగ్యాకు వచ్చింది. క్రిష్ దర్శకత్వంలో కంచె సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్ కి జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించింది. ఆ సినిమాతో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఫేమస్ అయ్యింది. కంచె సినిమా మంచివిజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆసినిమాలో ప్రగ్యా అందానికి, నటనకు మంచి మార్కులు పడ్డాయి. కంచె సినిమా తర్వాత టాలీవుడ్‌లో ప్రగ్యావరుసగా ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ ఆమె ఎత్తు టాలీవుడ్‌లో ఉన్న చాలా మంది యంగ్‌హీరోల కంటే కాస్త ఎక్కువగానే ఉంది. దాంతో ప్రగ్యాతో నటించేందుకు చాలా మంది ఆసక్తి చూపించలేదు. కంచె తర్వాత ఆమె చేసిన సినిమాలు కొన్ని పర్వాలేదు అనిపించుకోగా, ఎక్కువ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. అయినా కూడా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. బాలయ్యకు జోడీగా నటించిన అఖండ సినిమా భారీవిజయాన్ని సొంతం చేసుకుంది. అయినా కూడా ఆశించిన స్థాయిలో ఈమెకు ఆఫర్లు రాలేదు. సినిమాల్లో ఆఫర్లతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈమె అందమైన ఫోటోలనుషేర్ చేస్తూ ఉంటుంది. అన్ని భాషల నెటిజన్స్ ప్రగ్యా జైస్వాల్ యొక్క అందమైన ఫోటోలకు ఫిదా అవుతూ ఉంటారు. నెట్టింట ఆమె షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా మరోసారి ప్రగ్యా జైస్వాల్ అందమైన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈసారిలేత గోధుమ రంగులో ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షోకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయిలో అందంగా ఉన్నా కూడా పాపం ప్రగ్యా జైస్వాల్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఖండ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈ అమ్మడు బాలకృష్ణతో మరోసారి నటిస్తోంది. బాలకృష్ణ, బాబీ కాంబోలో రూపొందుతున్న సినిమాలో ఒక హీరోయిన్ గా ప్రగ్యా కనిపించబోతుందనే వార్తలు చాలా రోజులుగా వస్తున్నాయి. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన రాలేదు. సినిమా టైటిల్ ను ప్రకటించిన సమయంలో ప్రగ్యా పాత్ర గురించి మేకర్స్ ఒక క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. బాలయ్య109వ సినిమాను ఇదే ఏడాదిడిసెంబర్ లో విడుదలచేయాలని భావిస్తున్నారు. బాలయ్య సినిమా వచ్చిన తర్వాత అయినా ప్రగ్యాకు మళ్లీ వరుస ఆఫర్లు వస్తాయేమో చూడాలి.

# అన్నదాత సేద్యానికి అడ్డంకులు!

కరీంనగర్ :కరీంనగర్ గ్రామీణ మండలంలోని ఎస్సారెస్పీ డి-94 కాలువ ఆయకట్టు రైతులు వానకాలం, యాసంగి పంటలకు సరైన నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వలో నాచు పేరుకుపోవడంతో నీరు ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. దీంతో చివరి ఆయకట్టుకు నీరందడం లేదని రైతులు వాపోతున్నారు. నాలుగేళ్లుగా ఇదే సమస్య ఉత్పన్నమవుతోందని చెబుతున్నారు. కొత్తపల్లి మండలం మల్కాపూర్ నుంచి వచ్చే డి-94 కాలువ రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి మీదుగా వెళ్తోంది. కరీంనగర్ గ్రామీణ మండల పరిధిలో 5,293 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తోంది. అయితే రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి వద్ద మురుగు నీరు నేరుగా ఈ కాల్వలోకి చేరుతోంది. దీంతో పంటలు దెబ్బతింటున్నాయి. పైపెచ్చు కాల్వలో నాచు పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి. ఎక్కువ మోతాదులో నీటిని విడుదల చేస్తే సీతారాంపూర్, రేకుర్తి వద్ద కాల్వ కట్టలు తెగిపోతున్నాయి. రైతులు ఎస్సారెస్పీ అధికారులకు మొరపెట్టుకున్నా నగరపాలక సంస్థ తీరుతో సమస్య పరిష్కారం కనుచూపుమేరలో కానరావటం లేదు. ప్రస్తుత వానకాలంలో కాల్వనీటి ఆధారంగా, వర్షాధారంగా పలు గ్రామాల్లో వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలు వేశారు. బావులు, బోర్లు లేని పంటలు ఎడే పరిస్థితి పలు గ్రామాల్లో నెలకొంది. గతంలో కాల్వ నీటిని పరిశీలించిన ఎస్సారెస్పీ అధికారులు నగరపాలక సంస్థ మురుగు నీటిని ఎస్సారెస్పీ కాలువలోకి విడుదల చేయడంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడి సమస్య తాత్కాలిక పరిష్కారం కోసం కాల్వలో పేరుకుపోయిన నాచును తొలగించాలని సూచించారు.నాచును



తొలగించటానికి నగర పాలక సంస్థ టెండర్లు పిలిచింది. రూ.4.85 లక్షలతో వ్యర్థాల తొలగింపు పనులు ప్రారంభించారు. వేరేశాఖ పనులను నగరపాలక సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఎలా చేస్తుందని విమర్శలు రావటంతో ప్రారంభించిన మరుసటి రోజే టెండర్ రద్దు చేసుకొని పనులను నిలిపివేశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో నగరపాలక సంస్థ మురుగునీటిని ఎస్సారెస్పీ కాలువలోకి విడవడం, వ్యర్థాలు తొలగిస్తామని చెప్పి మళ్లీ రద్దు చేసుకోవటంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగర పాలక సంస్థ కాల్వలో వ్యర్థాలు తొలగించటానికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారు. మరుసటి రోజే టెండరు రద్దు చేసుకున్నట్లు తెలిసింది. కాలువలోకి మురుగు నీరు విడుదల చేయడంతో ఆయకట్టు పంటలకు సక్రమంగా నీరందటం లేదు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

# యాక్షన్‌తో రఫ్ఫాడిస్తుంది



ఇటీవలే 'అరణ్మనై-2' చిత్రంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అగ్ర కథానాయిక తమన్నా. కథాంశాల ఎంపికలో కొత్తదనానికి పెద్దపీట వేస్తూ కెరీర్‌లో దూసుకుపోతుందీ భామ. తాజా తెలుగు చిత్రం 'ఓదెల-2'లో ఈ అమ్మడు యాక్షన్ విన్యాసాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నది. అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్ నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సన్నివేశాల కోసం
తమన్నా ప్రత్యేక శిక్షణ తీసుకుందని, ఆమెలోని ఇంటెన్స్ యాక్షన్ కోణాన్ని ఆవిష్కరించే చిత్రమవుతుందని దర్శకుడు తెలిపారు. 'ఓదెల' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిస్తున్న ఈ సినిమా యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరి తంగా సాగు తుందని నిర్మాతలు తెలిపారు. హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్ ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాత: డి.మధు, దర్శకత్వం:

# ఆహారభద్రతపై ఆశలు



పెద్దపల్లి : ప్రజాప్రతినిధుల అభిప్రాయం తీసుకుంటాం. వచ్చే నెల నుంచి కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తాం. - మంత్రి వర్గ ఉపసంఘం భేటీలో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి వ్యాఖ్యలు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి రేషన్‌కార్డు కొలమానం చేశారు. రేషన్‌కార్డు లేకపోవడంతో అభివృద్ధి ఫలాలకు అర్హులైన పేదలు దూరమవుతున్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య సేవలు మిథ్యగా మారింది. కొత్త రేషన్‌కార్డుల జారీపై మంత్రివర్గ ఉపసంఘం స్పష్టత ఇచ్చింది. వచ్చే నెలలో కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొనడంతో పేద వర్గాల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మంత్రి వర్గ ఉపసంఘంలో కొత్త రేషన్‌కార్డుల విధి విధానాల కూర్పు తుది దశకు చేరింది. పరిమితికి లోబడి సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేపట్టారు. కొత్త రేషన్‌కార్డు క్యూఆర్ కోడ్/మైక్రో చిప్/బార్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డు ఉంటుంది. ఆదాయ, ఇతరత్రా అర్హతలపై చర్చలు కొనసాగుతున్నాయి. గత కొన్నేళ్లుగా కొత్తగా రేషన్‌కార్డుల మంజూరు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించినా ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. గత కొద్ది రోజులుగా ఉపసంఘం పలు మార్లు భేటీ అయ్యింది. మార్గదర్శకాలపై కూలంకషంగా చర్చించారు. ఈనెల 19న ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకుని 21న మరోసారి సమావేశం చేపట్టనున్నారు. వచ్చే నెలలో కొత్తగా దరఖాస్తులు స్వీకరించి వడబోత చేపట్టనున్నారు. ఉమ్మడి జిల్లాలో 12,411 పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయి. ఎట్టకేలకు లబ్ధిదారుల నిరీక్షణకు తెర పడనుంది. రేషన్‌కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి నెలకు ఆరు నెలల బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 28 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. ప్రస్తుతం చాలా మం ది దొడ్డు బియ్యాన్ని తినడంలేదు. పలువురు బియ్యాన్ని విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దళారులు బియ్యాన్ని కొనుగోలు చేసి పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03:- గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలశక్తి కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల వైద్య పరీక్షలు, గుర్తించిన అనారోగ్య సమస్యలు, అందిస్తున్న ప్రత్యేక పోషక ఆహార వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కార్డులను రూపొందించి, ఎప్పటికప్పుడు వాటిలో విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం గుర్తించిన విద్యార్థులకు ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. వేసవి సెలవుల్లో పోషకాహారం లోపం ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారం, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులందరికీ అవగాహన కలిగేలా క్షేత్రస్థాయిలో విద్యార్థులను అవగాహనా కల్పించాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులచే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలకు విహారయాత్రలకు తీసుకువెళ్లాలని, ప్రతి పాఠశాలలో సూచనలు, ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేసి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఎల్. డి. ఎం రామ్ గోపాల్, అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి పట్టేడన్నం పెట్టాలన్న

# ఆశయం మన ప్రజా ప్రభుత్వానిది

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



డోర్నకల్ ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) మరిపెడ మరిపెడ మండలం తానంచర్ల బురహాన్ పురం గుండె పుడి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టసాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ప్రారంభించారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది అన్నారు.ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాము అన్నారు.దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచింది. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది. రైతుల శ్రమ ఎక్కడికీ పోదు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం. మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం. రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సైదులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన అయిలమల్లు యాదవ్, జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, మండల నాయకులు కోట వెంక రెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, వీసారపు శ్రీపాల్ రెడ్డి, మచ్చ వెంకట నరసయ్య, మరిపెడ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు నరేష్, గడ్డం జోగి రెడ్డి, జూనియర్ రేవంత్ కొమరయ్య, పెద్ద బోయిన యాకయ్య, కొన్ని సోమయ్య, అంబరీష, సూత్రపు వెంకన్న,భానోత్ నాగ, బానోత్ బొడియా,రూపని శ్రీను,పొలెపంగు వెంకన్న,గుగ్గిళ్ళ పుల్లయ్య, చింత వెంకన్న, ఆయా గ్రామాల రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## టీజీ విపి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్

కామారెడ్డి, ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని టీజీ విపి కామారెడ్డిజిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ అన్నారు . గురువారం ఆయన పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూహెచ్ సి యు యూనివర్సిటీ భూముల జోలికి ప్రభుత్వం రావద్దని డిమాండ్ చేశారు అలాగే తమ ప్రభుత్వం మునుగోడు కోసం ప్రభుత్వ అనుసరిస్తుందని విమర్శించారు తమ ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్ముకోవడం ఎట్లా న్యాయబద్ధమైన అని ప్రశ్నించారు 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు విశ్వవిద్యాలయాలను విద్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది కానీ విశ్వవిద్యాలయాల భూములను అన్యాయంగా అమ్ముకోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు ఇప్పటికైనా యూనివర్సిటీ భూముల జోలికి రాకుండా ఉండాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీ విపి డిమాండ్ చేయడం జరుగుతుంది లేని యెడల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దదించేవరకు ఊరుకోమనివారి హెచ్చరించారు.

# చైతన్య విప్లవ స్ఫూర్తి దొడ్డి కొమరయ్య

## యాదవ ఉద్యోగుల సంఘం-అధ్యక్షులు జి.కోటయ్య యాదవ్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 3: దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా స్థానిక యాదవ సంఘ భవనం మిర్యాలగూడ నందు యాదవ సంఘం, యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్ సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి దొర, దేశముఖులకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకొని నేడు సామాజికంగా దోపిడీకి గురవుతున్న అణగారిన వర్గాల ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నం చేయాలని అలా చేసినప్పుడే దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్ డొంకల వెంకటేశ్వర్లు, జానపాటి శ్రీనివాస్, యాదవ యువజన సంఘం నాయకులు గంగుల బిక్షం, బచ్చనబోయిన మహేష్ సిరబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పరిరక్షించడం మనందరి బాధ్యత

## - కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి- జై బాపు జైబీమ్ జై సంవిధాన్ అభియాన్- మెట్టుపల్లిలో ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర- పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,3 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఆధ్వర్యంలో. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మొట్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించగా రాజ్యాంగాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్ గౌడ్ తో పాటు. మండల ఇన్చార్జి జె శ్రీనివాస్ పాల్గొన్నారు. గాజర్ల అశోక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ను అవమానించినందుకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని,రాజీనామా చేసేదాకా 'జై బాపు, జై భీమ్,జై సంవిధాన్' కార్యక్రమం ఉద్యమం రూపంలో కొనసాగుతుందని అన్నారు. గాంధీ మహాత్ముడు ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని. సత్యము,అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని. సహాయ నిరాకరణ,సత్యాగ్రహము అతని ఆయుధాలని , కర్ర చేతబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ,కులాలూ ఒకటే అని చాటాడు అని అన్నారు, ఈరోజు గాంధీ మహాత్ముని పేరును, గాంధీ లా కుటుంబాల త్యాగాలను గుర్తించకుండా,గాంధీ అనే మాట వినపడకుండా చేయాలని బిజెపి పార్టీ కుట్రలు చేస్తుందని అన్నారు, మహాత్మ గాంధీ భారత ప్రజలకు స్వాతంత్రం సాధించడంలో ముఖ్యపాత్ర పోషించి తన ప్రాణాలను సైతం త్యాగం చేశాడు, ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ దేశ బడుగు బలహీన వర్గాలలో వెలుగు నింపడం కోసం తమ జీవితాలను సైతం ప్రాణాలు త్యాగం చేశారని అని అన్నారు, దేశంలో రాజ్యాంగానికి, మనుస్మృతికి మధ్య ఘర్షణ జరుగుతోంది, అని లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో భాగంగా విపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారని అన్నారు. ఎందరో మేధావులు కష్టపడి రూపొందించిన రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదన్నారు. అన్నారు. దేశంలో మనుస్మృతికి. రాజ్యాంగానికి పోరాటం జరుగుతోందని అన్నారు, దేశంలో రాజ్యాంగంపై మనుస్మృతి సిద్ధాంతం చేస్తున్న దాడిని ఖండించడానికి రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ యాత్ర చేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు .మండల నాయకులు . జిల్లా కమిటీ నాయకులు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు. మండల నాయకులు. అనుబంధ సంఘాల అధ్యక్షులు. గ్రామ శాఖ అధ్యక్షులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్మాత్మక నిర్ణయం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 03:భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు పౌర సరఫరాల శాఖ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురువారం రోజు 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని వార్డులోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో 10 లక్షల రేషన్ కార్డులు ద్వారా మూడు కోట్ల మందికి పైచిలుకు ప్రజలకు ఈరోజు సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రత్వాత్మకం దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు,గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సహచర మంత్రివర్గ సభ్యులందరూ నిరంతరం శ్రమిస్తూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక వైపు రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న ప్రజల ఆకలి తీర్చాలని సంకల్పంతో దేశంలోనే తెలంగాణ ప్రజలకు కొత్తగా పది లక్షల రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం ఇవ్వడం,ఐదు లక్షల మందికి నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద 6000 కోట్ల రుణాలు ఇవ్వడం, 60 వేల మందికి నూతనంగా ఉద్యోగాలు కల్పించడం ఇంకా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధికి జోడెద్దులుగా ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని అన్నారు అతి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడం రేషన్ కార్డులను అందించే కార్యక్రమం జరుగుతుందని ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు వేయించి పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకొనేటట్లుగా వెసులుబాటు కల్పించడం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుషపాక బిక్షపతి నర్సింగరావు మల్లేష్ అనిల్ బర్రె ప్రభాకర్ గంగారం రమేష్ స్వామి తోట మహేందర్ నువ్వుల రాజు పార్వతమ్మ సునీత లావణ్య లక్ష్మి మంజుల పద్మ సుజాత కృష్ణవేణి హేమలత ఎల్లమ్మ ఝాన్సీ మమత లావణ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# అధిక ఉష్ణోగ్రతలు పెరగడానికి


# అడవులు తగ్గిపోవడమే కారణం



మునగాల - ప్రతినిధి, ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక)మునగాల మోడల్ స్కూల్ లో 'పర్యావరణ మార్పులు పరిణామాలు' అనే అంశంపై పాఠశాల యూత్ అండ్ ఎకోక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కోదాడ ఎఫ్ఆర్ఓ ఆదిత్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులకు, అధిక ఉష్ణోగ్రతలు పెరగడానికి అడవులు రోజురోజుకు తగ్గిపోవడమే ప్రధాన కారణం అన్నారు. అడవులను వన్యప్రాణులను కాపాడుకున్నప్పుడే మనుషులు సంతోషంగా జీవించగలుగుతారన్నారు. ఈ ప్రయత్నంలో అధ్యాపకులు విద్యార్థులు భాగస్వాములై ప్రజల్లో అవగాహన, చైతన్యం కలిగించాలన్నారు. మోడల్ స్కూల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో మొక్కలు నాటడంలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ వారికి అవగాహన కలిగించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమానికి ఆహ్వానించి తమను శాఖా పరంగా భాగస్వాములు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పందిస్తూ తాము పాఠశాలలో ఇకనుండి ప్లాస్టిక్ వినియోగం చేయమని, ప్రతి పుట్టినరోజుకు మొక్కలు నాటుతామని తద్వారా పర్యావరణాన్ని, వన్యప్రాణులను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు ఓరుగంటి రవి, ఎస్ రాధాకృష్ణ, సేంద్రీయ వ్యవసాయ ప్రచారకులు ములుగునూరు గోపి, పాఠశాల అధ్యాపకులు ఎన్ రామలింగ చారి, షేక్ షరీఫ్, ఇతర ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఐఎస్ కేర్ యాప్ ద్వారా పిర్యాదు

# చేసి నష్ట పరిహారం పొందవచ్చు-కొడారి వెంకటేష్



వినియోగదారుల ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 3 భారత దేశంలో సుమారు 725 వస్తువుల ఉత్పత్తుల పై బిఐఎస్ అనుమతులు అవసరం ఉందని, ఏవైనా వస్తువుల నాణ్యత విషయంలో సమస్యలు వస్తే బిఐఎస్ కేర్ యాఫ్ ద్వారా పిర్యాదు చేసి నష్ట పరిహారం పొందవచ్చని వినియోగదారుల ప్రతినిధి కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి లో ఆయన విలేకరులతో మాట్లాడారు. వినియోగదారులు కొనుగోలు చేసే ఎలక్ట్రానిక్,ఎలక్ట్రిక్ గృహ ఉపకరణాలు,బంగారు,వెండి ఆభరణాలు,కొనుగోలు చేసేటప్పుడు వాటి నాణ్యత నియంత్రణ పద్ధతులు తెలుసుకొని కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ప్రతి వస్తువు మీద బిఐఎస్, ఐఎస్ఐ, ఆగ్మార్క్, మరియు ఆల్ మార్క్ లలో ఏదోఒకటి ఉండాలని ఆయన సూచించారు. వినియోగదారులు బంగారు ఆభరణాలపై తప్పనిసరిగా ఆల్ మార్క్ ఉంటేనే కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులను కలిసి బ్రోచర్లు అందజేసి, బిఐఎస్ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల వాలంటీర్లు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు

## అధికారుల కొరత - అయోమయంలో మండల ప్రజలు

# కుంటుబడిన పాలన వ్యవస్థ



గుండాల, తెలంగాణా పత్రిక:తహశీల్దార్ కార్యాలయంలో పనులు ఎక్కడికక్కడే నిలుస్తున్నాయని కాగితాలకే పరిమితం కానీ కార్యరూపం దాల్చాలంటే రోజులు గడుస్తున్నాయి మండలంలోని రైతులు, ప్రజలు తమ అక్కర నిమిత్తం,పరిమితం కానీ దృ వపత్రాలు కార్యరూపం దాల్చడం లేదంటూ మండలంలోని 20 గ్రామాల సంబంధించి కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పౌతి విరాసత్, కళ్యాణ లక్ష్మి, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల కు దరఖాస్తు చేసుకోవాలంటే కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి జతపరచాలని ప్రభుత్వ నిబంధన. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దరఖాస్తు చేసుకునేందుకు లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కాగితాలకే పరిమితం కానీ దృ వపత్రాలు కార్యరూపం దాల్చడం లేదంటూ మండలంలోని 20 గ్రామాల సంబంధించి కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పౌతి విరాసత్, కళ్యాణ లక్ష్మి, ఇతర ఏ పనికి సంబంధించిన దరఖాస్తు చేసుకున్నా రోజుల తరబడి తహా శీల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగెల తిరిగిన తమ పని కావడం లేదంటూ మండల ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా జిల్లాకు మారుమూల మండలమైన గుండాల మండలానికి పూర్తిస్థాయి అధికారులను కేటాయించి తమ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03 సంగారెడ్డి పట్టణం లో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళి అర్పించారు. సందర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య పోరాట యోధుడు అని కొనియాడారు.ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన 'తెలంగాణ సాయుధ పోరాటం' మిగతా ప్రపంచ పోరాటాల కంటే భిన్నమైనదన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని ,ఈ స్ఫూర్తే నియంత పోకడలను నిలువరించడానికి అవసరమైన భావజాలాన్ని అందించిందని పేర్కొన్నారు. ఆ కోవలో అమరుడై, తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చినవారే దొడ్డి కొమురయ్య అని కొనియాడారు .కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమలు చేశారని గుర్తు చేశారు. గొప్ప పోరాట యోధుడు గా ప్రజల్లో చిరస్మయులు గా ఉంటారన్నారు ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి



చిన్న శంకరంపేట మార్చి 3 (తెలంగాణ పత్రిక ) చిన్నశంకరంపేట:గురువారం భారీ వర్షం పడింది. మండలంలోని ఖాజాపూర్ గ్రామంలోని చర్చ్ పక్కన ట్రాన్స్ఫారం ఉండడంతో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడగా ఖాజాపూర్ గ్రామానికి చెందిన బుచ్చయ్యకు చెందిన మేక కరెంట్ షాక్ తో మృతి చెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫారం చుట్టూ కంచ లేకపోవడంతో మూగజీవాలు చని పోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫారం చుట్టూ కంచవేయాలని అధికారులను. గ్రామ ప్రజలు కోరుతున్నారు

## డైట్ మెనూ తప్పకుండా పాటించాలి : జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక): పాఠశాలలో కామన్ డైట్ మెనూ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ప్రిన్సిపల్ ను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇస్లామియా కళాశాలలో కొనసాగుతున్న తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురుకుల ప్రాంగణంలోని తరగతి గదులను, భోజనశాలను, వంటశాలను, డార్మెటరీని తనిఖీ చేశారు. మరియు బాత్రూం టాయిలెట్స్ ని కూడా తనిఖీ చేసి పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఐదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. రోజు న్యూస్ పేపర్ చదవాలని తెలిపారు. తరగతి గదిలో ఉపాధ్యాయులను ప్రశ్నలు ఎక్కువగా అడగాలని సూచించారు. రాబోయే పరీక్షలకు విద్యార్థులు తీసుకొనవలసిన తగు జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో దామోదర్



చిన్న శంకరంపేట ఏప్రిల్ 3( తెలంగాణ పత్రిక) మండలంలోని మిర్జాపల్లి తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీడీవో దామోదర్ మిర్జాపల్లి తండా గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఈరోజు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి

చేర్యాల, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):దొరల దురాగతాలపై తిరగబడిన బహుజన ఆత్మగౌరవ ప్రతీక, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు స్వర్గీయ దొడ్డి కొమురయ్య జయంతి సందర్బంగా చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల టౌన్ లో దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, ఒగ్గు రాజు, కేవైసిఎస్ మీస సత్యనారాయణ, అందె అశోక్, జంగిలి యాదగిరి, కామల్ల అనిల్, చెవిటి లింగం, గాండ్ల శ్రీనివాస్, బండారి అంజయ్య, కొలుపుల యాదగిరి, ముఖ్య నాయకులతో కలిసి ఆ పోరాటయోధుడికి నివాళులు అర్పించారు.



# విద్యార్థి దశలో చట్టపరమైన అవగాహన అవసరం...

### స్వాతి రెడ్డి, జిల్లా లీగల్ సెల్ అథారిటీ సర్వీసెస్ కార్యదర్శి

నంగునూరు, ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక):విద్యార్థి దశలోనే చట్టపరమైన అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని జిల్లా లీగల్ సెల్ అథారిటీ సర్వీసెస్ కార్యదర్శి స్వాతి రెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు చట్ట పరంగా పొందే హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అమ్మాయిలను అవహేళన చేసినా, ఇబ్బందులు పెట్టినా, ఇంకా ఎలాంటి సమస్య ఉన్నా పోలీసులను గానీ, న్యాయం సేవను గానీ సంప్రదించాలని తెలిపారు. ప్రజలు హక్కుల గురించి తెలుసుకున్నప్పుడే వాటిని రక్షించుకోగలుగుతారని తెలిపారు. చట్టపరమైన అవగాహన ఉన్నపాడే తమకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడగలరని చెప్పారు. చట్టాల గురించి అవగాహన ఉన్న సమాజం శాంతియుతంగా ఉండి, అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందే విధానంపై రాజగోపాల్ పేట ఎస్సై ఆసిఫ్ వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో




చట్టం, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు దూరంగా ఉంటే భవిష్యత్ మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. అనంతరం పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానయ్య, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

### - జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ అనే నినాదంతో గ్రామాల్లో పాదయాత్ర- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



చిన్నకోదూరు, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక):పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ అమిత్ షా అంబేద్కర్ పై,భారత రాజ్యాంగాన్ని అవమానపరిచేలా మాట్లాడడాన్ని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా గురువారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ల ఆదేశాల మేరకు చిన్నకోదూరు మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చిన్నకోదూరు మండల పరిధిలోనీ అనంతసాగర్, చెర్లంకిరెడ్డిపల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోర్డినేటర్లుగా సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్ , డీసీసీ ప్రధాన కార్యదర్శిమహమ్మద్ షాబోద్దీన్ లు పాల్గొని,వారు మాట్లాడుతు బీజేపీ ప్రభుత్వం రెండు నాలుకల ధోరణిని ప్రదర్శిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి దేశ చరిత్ర లో ఏ పార్టీ చేయని విధంగా ఎస్సి వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.అంతే కాకుండా బీసీ అని చెప్పుకునే నరేంద్రమోడీ బీసీ లపై చిత్తశుద్ధి ఉంటే గత 10 ఏళ్లుగా కేంద్రం లో అధికారం లో ఉండి బీసీలకు రిజర్వేషన్ ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి,అసెంబ్లీ లో బిల్లు ఆమోదింపజేసిందన్నారు.ఇకనైనా ఈ బీజేపీ నాయకులు బీసీలపై చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బిల్లును ఆమోదింప చేయాలన్నారు.లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చందబోయిన పరశురాం, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి,ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, మాజీ సర్పంచ్ చింతల దత్తు, నాయకులు నముండ్ల వినోద్,బైరి యాదగిరి,కొమ్ము ఎల్లయ్య,మెట్ల అజయ్,దొంతర బోయిన సంపత్, రాజా వర్ధన్ రెడ్డి,ఉడుత వేణు, కొమ్ము నర్సింలు,నూనె నర్సింలు, కొట్టే సంపత్,ఎల్లారెడ్డి,కర్రె మధు, దుగ్యాని వెంకటయ్య,పంతం శీను, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

### మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ శేఖర్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 3)జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండల కేంద్రంలో ఏఐసీసీ పీసీసి పిలుపు మేరకు మొగుడంపల్లి లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించబడింది ఈ కార్యక్రమాన్ని జహీరాబాద్ నియోజికవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ మరియు టీపీసీసీ ఎక్సిక్యూటివ్ మెంబెర్ ధనాలక్ష్మి మరియు మండల అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని గుర్తు చేశారు రాజ్యాంగ



పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ గారు మరియు మొదంపల్లి మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులపై లాఠీ చార్జి చేయడం దుర్మార్గమైన చర్య :సిపిఎం

కొండపాక, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక):శాంతియుతంగా విద్యార్థులు సెక్రటేరియట్ కు ర్యాలీగా వెళుతున్న వారిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం చాలా దుర్మార్గమైన చర్యని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య అన్నారు.కొండపాక మండలం వెలికట్ట చౌరస్తా వద్ద గురువారం విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములను గుంజుకొని కాంట్రాక్టర్లకు,రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్మాలనుకుంటున్న ప్రభుత్వ నిర్ణయం విరమించుకొని,జీవవైవిధ్యాన్ని కాపాడాలన్నారు.హెచ్సియు భూములను కాపాడుకునే తరుణంలో విద్యార్థులు ఆందోళన చేస్తుంటే వారిపై విచక్షణ రహితంగా దాడులు చేపిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాదుకు ఆక్సిజన్ అందించే అడవి కాపాడకపోతే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్నారు. తమ యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నంలో నిరసనలు చేస్తున్న విద్యార్థులను గుంట నక్కలు అంటూ ముఖ్యమంత్రి సంబోధించడం సరియైంది కాదన్నారు. ఒకనాడు అదే యూనివర్సిటీ కి మీరు వచ్చి మాట్లాడిన మాటలను మరిచిపోయారా అని ప్రశ్నించారు. హోలిడే సమయాలలో బుల్డోజర్లతో యూనివర్సిటీలోకి చొరబడి హైకోర్టు వద్దన్నా వినకుండా అడవిని విధ్వంసం చేయడం సరికాదన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల



అమ్మకాన్ని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగిస్తే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం:ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం

వెల్దుర్తి, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి విమర్శించారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ లో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మాసాయిపేటలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేటికీ ఎక్కడ పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని, ఎకరాకు 15వేలు రైతు భరోసా ఇస్తామని ఐదు ఎకరాల లోపు వారికి కేవలం 12000వేలు మాత్రమే ఇచ్చారని అన్నారు. మహిళలకు రూ.2500 జీవనభృతి చెల్లిస్తామని నేటికీ అది ప్రారంభించలేదని, ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా ఎక్కడ అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాసాయిపేట మండలాల టిఆర్ఎస్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి, పడిగ నరసింహులు, బాలేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి... అదనపు కలెక్టర్ గిరిజా అగర్వాల్



నంగునూరు, ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక): విద్యార్థినుల భద్రతకు, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి బియ్యం, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదులను తిరిగి పరిశీలించారు. స్నానపు గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎంపీడీవో లక్ష్మప్ప, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలోని వివిధ గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

కుకునూరుపల్లి, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండలంలో గల వివిధ గ్రామాల్లో శుక్రవారం భారత రాజ్యాంగ పరిరక్షణ– మనందరి బాధ్యత యాత్రను నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చిన్న కిష్టాపూర్, రామచంద్రపురం, ముద్దాపూర్ గ్రామాలలో యాత్ర సాగనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అన్ని గ్రామశాఖల అధ్యక్షులు, గ్రామంలోని సభ్యులందరూ సకాలంలో హాజరై పాదయాత్రను జయంప్రదం చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం..





మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3,,(తెలంగాణ పత్రిక)::హత్నూర మండల పరిధిలోని నవాపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 25వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం గురువారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో భాగంగా గురువారం రెండవ రోజున కళ్యాణోత్సవం జరిగింది. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు వేద పండితుల మంత్రోత్సవాల మధ్యన లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భగవద్గీత పఠనం, హోమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహాల ఊరేగింపు పల్లకి సేవ నిర్వహించారు. కళ్యాణ్ ఉత్సవంలో మండలంలోని వివిధ గ్రామస్తులతో పాటు, కామారెడ్డి మహబూబ్ నగర్, షాద్నగర్ వికారాబాద్, తదితర జిల్లాల నుండి భక్తులు హాజరయ్యారు..

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం...



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం లో వెల్టూర్ గ్రామంలో రేషన్ దుకాణం లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా టీజేఎల్ఎంసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి రావడం జరిగింది పెద్ద ఎత్తున ప్రజలు రేషన్ షాప్ వద్దకు వొచ్చి సంతోషంగా సన్న బియ్యం తీసుకోవడం జరిగింది నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు పెద్దలు కూడా సన్నబియ్యం తినాలి అనే ఉదేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నదాని అన్నారు ఇట్టి కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అద్యేక్షులు సిద్దన్న,సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదకుల కుమార్ కంది కృష్ణ సదాశివపేట ఎమ్ఆర్ఓ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**- ప్రజలందరూ రాజ్యాంగ హక్కులపై అవగాహనా కల్గి ఉండాలి - రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం - కార్యక్రమ కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్, వాసరి లింగా రావు**



కొండపాక, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక): రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్ అన్నారు. గురువారం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ- మనందరి బాధ్యత,దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ కొండపాక మండలంలోని దర్గా గ్రామం నుండి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, కొండపాక మండల ఇన్చార్జి కోఆర్డినేటర్ రెడ్డమైన రవీందర్ ఆధ్వర్యంలో దర్గా గ్రామంలో నుండి ప్రారంభమై, బందారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి మండల ఇన్చార్జి రెడ్డమైన రవీందర్, మండల అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణపాదయాత్ర ప్రారంభించామన్నారు. ఈ పాదయాత్ర ప్రధాన ఉద్దేశం దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న దమనకాండ కు వ్యతిరేకంగా, దేశంలో మనుధర్మాన్ని, చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రిజర్వేషన్లు కాపాడుకోవడం కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసం, రాజ్యాంగ ఫలాలను బడుగు బలహీన వర్గాలకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ, గ్రామ గ్రామాన పాదయాత్ర లు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అస్థిరపరిచి, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర పన్నుతుందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని, మనుధర్మ శాస్త్రాన్ని దేశంలో అమలు చేయాలని కుటిల ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. దీనిని తిప్పి కొట్టడం కోసమే ప్రజలను చైతన్యం చేయడం కోసమే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పాదయాత్రలు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, మండల సీనియర్ నాయకులు బట్ట పరశురాములు, మండల ఎస్సీ సెల్ప్రెసిడెంట్ మల్లికార్జున మాదిగ, మాజీఎంపీపీ అనసూయ కనకరాములు, కొండపాక యూత్ ప్రెసిడెంట్ బాబు, డైరెక్టర్ సురేందర్ రావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ మెరుగు ప్రభాస్, మాజీ ఉప సర్పంచ్ ఎర్రల్లో రమేష్, దర్గా, బందారం, అంకిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చంద్రశేఖర్, తాళ్లపల్లి అంజయ్య, బట్ట వెంకటేశం మండలంలోని సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అన్ని గ్రామశాఖ ల అధ్యక్షులు గ్రామంలోని, గంగాధర్, రేపాక స్వామి, జానీ,రాశుల నరేందర్, లక్ష్మణ్,నాగరాజు, సంజు, యూత్ నరేష్, సభ్యులందరూ పాల్గొని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ పాదయాత్రను మొదటి రోజు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## బడుగు, బలహీన వర్గాల

# అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ- మతాల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తుంది- రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉంది - కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి**



కుకునూరుపల్లి, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ– మనందరి బాధ్యత,దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ మండలంలోని రాయవరం గ్రామం నుండి మొదలైన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి,కుకునూరుపల్లి మండల ఇన్చార్జి కోఆర్డినేటర్ గజవెల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో రాయవరం గ్రామంలో నుండి ప్రారంభమై,పీటి వెంకటాపూర్,ఎల్లాయగూడ గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది.ఈ పాదయాత్రను ఉద్దేశించి కుకునూరు పల్లి మండల ఇన్చార్జి కోఆర్డినేటర్ గజవెల్లి సుదర్శన్,మండల అధ్యక్షులు విరు పాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే,రాహుల్ గాంధీ పిలుపుమేరకు జై బాపు,జై భీమ్ జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించామన్నారు.ఈ పాదయాత్ర ప్రధాన ఉద్దేశం దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న దమనకాండ కు వ్యతిరేకంగా, దేశంలో మనుధర్మాన్ని,చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రిజర్వేషన్లు కాపాడుకోవడం కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసం,రాజ్యాంగ పొలాలను బడుగు బలహీన వర్గాలకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ గ్రామ గ్రామాన పాదయాత్ర లు నిర్వహించడం జరుగుతుందన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అస్థిరపరిచి,రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర పన్నుతుందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని,మనుధర్మ శాస్త్రాన్ని దేశంలో అమలు చేయాలని బీజేపీ ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు.దీనిని తిప్పి కొట్టడం కోసమే ప్రజలను చైతన్యం చేయడం కోసమే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పాదయాత్రలు కొనసాగిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో లకుడారం మాజీ సర్పంచి కందుకూరి ఐలయ్య, ఆయా గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదం


**వెల్దుర్తి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**



వెల్దుర్తి, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం జైబాపూ, జైభీమ్, జైసంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీకి రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేత పట్టుకుని, మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకొని జాతీయ గీతం ఆలపిస్తూ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పోరాటంతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అంబేద్కర్ రాజ్యాంగం రచించడం వల్ల అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్ చారి, పార్టీ నాయకులు కిష్టా గౌడ్, జగ్గ శంకరయ్య గౌడ్, శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్, వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

డోర్నకల్ ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక):గురువారం దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా ఆన్లైన్లో, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తు వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దంతాలపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు.అదేవిధంగా దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని బీరిశెట్టిగూడెం, జయ్యారంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. రేషన్ దుకాణం ద్వారా పంపిణీ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో మండల ప్రజా పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, పౌరసరఫరాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అనుమనాస్పద స్థితిలో వృద్ధ దంపతుల మృతి ...



నంగునూరు, ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో వృద్ధ దంపతులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ ఘటన నంగునూరులో కలకలం రేపింది. నంగునూరుకు చెందిన వృద్ధ దంపతులు ఆవుల కొమురయ్య(80), ఆవుల బూదవ్వ(75) గ్రామం సమీపంలో అక్కెనపల్లికి వెళ్లే దారిలో ఉన్న తమ వ్యవసాయ క్షేత్రంలోని పౌల్ట్రీ ఫారం లోని గదిలో సంవత్సర కాలంగా నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు ఆవుల పరశురాములు బుధవారం రాత్రి తల్లిదండ్రులను చూసి వ్యవసాయ క్షేత్రం నుంచి ఇంటికి వచ్చాడు. ప్రతి రోజు ఉదయం వ్యవసాయ క్షేత్రంలో గది బయట కనిపించి పక్క వ్యవసాయ క్షేత్రాలలోని రైతులను పలకరించే వారు. గురువారం ఉదయం దంపతులు కనిపించలేదు. ప్రతిరోజు ఉదయమే వ్యవసాయ క్షేత్రానికి వెళ్లేసరికి గది బయట కనిపించే తల్లిదండ్రులు గురువారం ఉదయం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన వారి కుమారుడు పరుశురాములుకు కనిపించలేదు. దీంతో అనుమానించిన వారి కుమారుడు పరుశరాములు గది వద్దకు వెళ్లి తల్లిదండ్రులను పిలిచారు. ఎంత పిలిచినా తల్లిదండ్రుల నుంచి స్పందన లేదు. దీంతో అనుమానం వచ్చి ప్రక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రంలోని రైతు చొప్పరి బాలయ్యను పిలిచాడు. ఇద్దరు కలిసి గడ్డ పారతో గది గోడను తవ్వి తలుపులు తీసి పరశు రాములు లోపలికి వెళ్లి చూశారు. అప్పటికే వృద్ధ దంపతులు ఇద్దరు తమ మంచాలపై చనిపోయి ఉన్నారు. దీంతో విషయాన్ని రాజగోపాల పేట పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిద్దిపేట ఏసీపీ మధు, రూరల్ సీఐ శ్రీనివాస్, రాజగోపాల్ పేట ఎస్ఐ అసిఫ్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన వృద్ధ దంపతులు ఉన్న గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మృతికి గల కారణాలను విచారించారు. అనంతరం మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం వచ్చే నివేదిక ఆధారంగా పరిశోధన జరుపుతామని ఏసీపీ మధు తెలిపారు. భార్యాభర్తలు ఒకేసారి మృతి చెందడంతో ఎవరికైనా అనుమానం వస్తుందని అదే కోణంలో పోస్టుమార్టం నివేదిక ఆధారంగా పరిశోధన చేస్తామని ఏసిపి మధు వివరించారు.

## రాష్ట్రంలోని ప్రతి నిరుపేద

# కడుపు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.**



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్03 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట, అక్బర్ పేట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డు గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి గురువారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు.అనంతరం చౌదరిపల్లి, చిట్టాపూర్, గ్రామాలలో సీసీ రోడ్ల, పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. మండల పరిధిలోని సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవారి కడుపు నింపాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు.ఆనాడు 2రూపాయల కు కిలో బియ్యం ప్రవేశపెట్టిన ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో నేడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడానికి 13వేల 500కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసి, రేషన్ బియ్యం, అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట్ స్వామి గౌడ్,జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండా శంకర్, బాళ్తె వెంకటేష్, వేల్పుల యాదగిరి, బాలు, సురేందర్ రెడ్డి, బేగంపేట రమేష్, వల్లెపు స్వామి, జనగామ పర్శరాములు, రేషన్ డిలర్లు స్వామి, కుమార్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ కు చదువే లక్ష్యం కావాలి..

ఎస్సైలు రమేష్ బాబు,సునంద.



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి/ నెల్లికుదురు ఏప్రిల్ 3: విద్యార్థి దశ లో చదివే లక్ష్యంగా ముందుకు సాగాలని నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు,షీ టీం ఎస్సై సునంద విద్యార్థులకు సూచించారు.ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేక న్ ఆదేశాల మేరకు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇనుగుర్తి మండల చిన్న ముప్పారం హైస్కూల్లో మహిళల రక్షణ చట్టాలు,షీ టీం విధులు ,సైబర్ నేరాలు,గంజాయి తో పాటు ఇతర మత్తు పదార్థాలు,మైనర్ డ్రైవింగ్ లపై బాల బాలికలకు గురువారం సంయుక్త అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సైలు పలు సూచనలు ఇస్తూ..డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి రక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్,సెల్ఫ్ డిఫెన్స్ మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరిగే నష్టాలు, లాభాలు గతంలో జరిగిన నేరాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎవరైనా మహిళలను వేధించడం, అవహేళనగా మాట్లాడటం, ఉద్దేశపూర్వకంగా వెంబడించడం లాంటివి చేస్తే వెంటనే మహబూబాబాద్ షీటీం వాట్సాప్ నెంబర్ 8712656935-7901142009 నెంబర్లకు లేదాడయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని,అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఎం రవీందర్,టీచర్స్ బృందం,పేరెంట్స్, పోలీసులు,షీటీం సిబ్బంది రమేష్,పార్వతి తదితరులు పాల్గొన్నారు.,

## వల్మీడీ శ్రీ సీతారామచంద్ర స్వామి

# కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు

**-ఏర్పాట్లు సమీక్షించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



పాలకుర్తి ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక):వల్మిడి జాతర ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని, భక్తులు సంతృప్తిగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకునేలా చర్యలు తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం, వల్మిడి లో ప్రతి ఏటా శ్రీరామనవమి సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో దేవస్థాన ప్రాంగణంలో ఆర్డీఓ డి.ఎస్ వెంకన్న, డిపిఓ నాగపురి స్వరూప తో కలిసి సమీక్ష నిర్వహించారు.2025 ఏప్రిల్ 2 నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న వల్మిడి జాతరలో 6వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం ఒక్కరోజే 50 వేల మంది భక్తులు సందర్శించుకునే ఈ జాతరకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పక్కగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వల్మిడి జాతర పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఆటంకం కలగకుండా జాతర ఏర్పాట్లు చేయలన్నారు. జాతర 10 రోజుల పాటు జరుగుతుందని, ఈ జాతరకు జనగామ జిల్లా భారీ ఎత్తున భక్తులు తరలి వస్తారని ఆమె తెలిపారు.అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి, ఎలాంటి అంతరాయాలు లేని నిరంతర విద్యుత్, మిషన్ భగీరథ కు తోడుగా అదనపు ట్యాంకర్లు, బోరు బావులకు జనరేటర్లు అమర్చి ఆటంకాలు లేని విధంగా నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్ సహా ఫైర్ ఇంజన్ వంటి సదుపాయాలను అందుబాటులో ఉంచాలి. రోడ్ల మరమ్మతులు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మల నరికివేత, లైటింగ్ అండ్ డెకరేషన్, పారిశుధ్యం, ప్రచారం, సీసీ కెమెరాలు ఏర్పాటు, పనిచేయడానికి వచ్చే సిబ్బందికి భోజనం వసతులు, వీఐపీలకు ప్రత్యేక ఏర్పాట్లు, శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన సిబ్బంది ఏర్పాటు వంటి అనేక అంశాలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీపీఓ నాగపూరి స్వరూప, ఆర్డీఓ డి ఎస్ వెంకన్న, సీఐ మహేందర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్, ఈఓ మోహన్ బాబు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిడుగు పడి 20 మేకను మృత్తి....



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 3,,(తెలంగాణ పత్రిక)::సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఇశ్రితాబాద్ గ్రామ పరిధిలో పిడుగుపాటుతో గురువారం మేకలు మృతి చెందాయి స్థానిక వెంకటాపూర్ చెరువు సమీపంలో లచ్చయ్య చెందిన 20 పైగా మేకలు మృత్యువాత పడ్డాయి మేకల మేపడానికి వెళ్లిన లచ్చయ్య కూతురు అదృష్ట వశాత్తు ప్రమాదం నుంచి బయట పడ్డారు అలాగే పిడుగు పడినా స్థలానికి కొద్ది దూరంలో వర్షానికి తలదాచుకుంటున్న లచ్చయ్య కూతురుతో పాటు ఆమె అక్క కుమారుని బయటపడ్డారు..

## సన్న బియ్యం పథకంతో పేదలకు లబ్ధి



నంగునూరు, ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంతో పేదలకు లబ్ధి చేకూరుతుందని సిద్దన్నపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి రవింధర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో గురువారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు నరసింహులు, మూలరాంరెడ్డి, , బొల్లు సంజీవ్ కుమార్, పంగ రాజశేఖర్ రెడ్డి, ఆదిమూలం మైసయ్య దేవులపల్లి పెద్ద రామయ్య తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి



వెల్దుర్తి, ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది అని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం సరఫరా చేయడంతో చాలామంది వాటిని ఉపయోగించలేదని, సన్న బియ్యం సరఫరా చేయడంతో నిరుపేదల ఆకలి తీరిందని అన్నారు. రైతులు సన్న ధాన్యం పండిస్తే 500 రూపాయల బోనస్ చెల్లించి ప్రభుత్వం సన్నధాన్యం కొనుగోలు చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలోతూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి తాసిల్దార్ కృష్ణ,డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరి, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్,రేషన్ డీలర్లు పాల్గొన్నారు

## రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించిన డిఈఓ శ్రీనివాస్ రెడ్డి

చేర్యాల (మద్దూరు), ఏప్రిల్ 03, (తెలంగాణ పత్రిక):మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి సందర్శించి పాఠశాల అకాడమిక్ క్యాలెండర్ సంబంధించినటువంటి విషయాలను తెలుసుకొని ఉపాధ్యాయుల పని విధానాన్ని చూసి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల యొక్క సమస్యలను పరిష్కారం చేస్తానని ఉపాధ్యాయుల, విద్యార్థుల యొక్క శ్రేయస్సు మాకు ప్రధాన అంశమని తెలియజేశారు. ప్రధానంగా విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయ బృందం సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బాకి చంద్రభాను ఉపాధ్యాయ బృందం వారికి పాఠశాల వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందించి వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్ కుమార్, ప్రశాంత్, కవిత, సిఆర్పిలు బాలరాజు, నగేష్ లు పాల్గొన్నారు.



## రైతులు గోస పడుతుంటే

# నిమ్మకు నీరెత్తినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం

### - దుబ్బాక కు నీళ్లు ఇవ్వక పోతే.. హైదరాబాద్ కు వెళ్లే మల్లన్న సాగర్ జలాలను అడ్డుకుంటాం.- నీళ్ల కోసం మరో ఉద్యమం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్03(తెలంగాణ పత్రిక):కెసిఆర్ హయాంలో తాము ప్రాజెక్టులు ప్రధాన కాలువలు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉప కాలువలను నిర్మించడం లేదని ఏడాది కాలంగా కాలువలు నిర్మించి నీళ్లు అందించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు మూలంగా తాము సర్వం కోల్పోయామని, మా కడుపు నింపిన తర్వాతే బయటకు నీళ్లు తీసుకెళ్లాలని, లేని పక్షంలో మల్లన్న సాగర్ వద్ద గోదావరి జలాలను అడ్డుకుంటామని పేర్కొన్నారు. గురువారం దుబ్బాక మండలంలోని పెద్ద గుండవెల్లి లో అధికారులు, రైతులతో కలిసి సాగునీటి వ్యవస్థను పరిశీలించారు. బుల్లెట్ వాహనం మీద కుంటలకు, చెరువులకు, కాలువల వెంట కలియ తిరిగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్మాణం మూలంగా తమ గ్రామాలు కోల్పోవడం తో పాటు రోడ్లు దెబ్బతిన్నాయన్నారు.మా దగ్గర వెంటనే కాలువలు పూర్తి చేసి దుబ్బాక నియోజకవర్గ రైతంగానికి నీళ్లు ఇవ్వాలని లేని పక్షంలో హైదరాబాద్ వెళ్లే మల్లన్న సాగర్ నీళ్లను అడ్డుకుంటామన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వని పక్షంలో తెలంగాణ ఉద్యమం తరహా మరో ఉద్యమం నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. పెద్దగుండ వెల్లి పరిసర గ్రామాలకు



ఎల్లారెడ్డిపేట నుండి ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. సన్న బియ్యం కార్యక్రమం అంటూ కొబ్బరికాయలు కొడుతున్న కాంగ్రెస్ నాయకులకు రైతుల బాధలు పట్టవా అని విమర్శించారు.తాము అధికారంలోకి వొస్తే వెంటనే కాలువలు పూర్తి చేసే వారమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, ఆస యాదగిరి, ఆస స్వామి, కొత్త కిషన్ రెడ్డి, అధికారులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

### -ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు-:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

పాలకుర్తి/జనగాం,ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక):దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం, జిల్లాలోని హైదరాబాద్ రోడ్ లో గల కళ్లెం కమాన్ వద్ద వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యి, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. భూమి, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆధునిక సామాజిక పోరాటాలకు మార్గదర్శి అయ్యాడన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య పాత్ర ఎనలేనిదని తెలిపారు..

## మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక)దామెర మండలం ల్యాదల్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ అండ్ మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఫర్ ఉమెన్ సెంటర్ పనులను జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్కిన్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారులిమహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని తద్వారా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రొడక్ట్స్ ని తయారు చేయగలుగుతామని అన్నారు. ల్యాదల్లలో సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ఆత్మకూరు,దామెర, నడికూడ, పరకాల రూరల్



టౌన్ మహిళలకు అందుబాటులో ఉంటుందని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రతి ప్రతి ఇంట్లో ఒకరికి ఉపాధి అవకాశాలు పొందుతారని, త్వరలో దామెర మండల కేంద్రంలో డైరీ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని,అలాగే నిరుద్యోగ యువతకి ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే

# పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

### -స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉచిత సన్నబియ్యం పథకాన్ని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే బీద వర్గాలకు తెలుపు రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆలోచన చేసే ప్రభుత్వమని అందుకు కారణమే విప్లమాత్మకమైన నిర్ణయం తీసుకోవడమని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీకి ఒక సంవత్సరానికి ప్రభుత్వానికి 13500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని రాష్ట్రంలో కొత్తగా ఇవ్వబోయే 10 లక్షల రేషన్ కార్డులకు కలుపుకొని 1కోటి రేషన్ కార్డులు కాబోతున్నాయని వీటి ద్వారా మూడు కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు కాబోతున్నారని ఈ రేషన్ బియ్యం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం 8 వేల కోట్లు చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం 5500 కోట్లు చెల్లిస్తుందని అనగా 60 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తే 40 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని అవగాహన లేని బిజెపి మంత్రులు బండి సంజయ్ 1 కిలో బియ్యానికి కేంద్ర ప్రభుత్వం 30 రూపాయలు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం 10 రూపాయలు ఇస్తుందని పరిపాలన పైన జ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నారని ఇప్పటికైనా కేంద్రమంత్రులు అవగాహనతో మాట్లాడాలని కోరుతున్నానని అన్నారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని అమలవుతున్న సంక్షేమ పథకాలను అడ్డుకుంటుందని తెలంగాణకు కేంద్రం నుండి వచ్చే సాయం చేయాలి కానీ అది చేతకాకపోతే నోరు మూసుకొని కూర్చోవాలని హితబోధ చేశారు. హెచ్ సి యు భూములు ప్రభుత్వానివని కోర్టు తీర్పు వెల్లడించిందని గత ప్రభుత్వ బి ఆర్ ఎస్ సీఎం కూడా ప్రభుత్వ భూమి అని చెప్పారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమి విక్రయం ద్వారా వచ్చిన డబ్బులను సంక్షేమ పథకాలకు ఉపయోగించే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే కొందరు బిజెపి నాయకులు సిగ్గు లేకుండా రాజకీయం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి లక్షల కోట్ల అప్పులు ఉ న్నాయని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అప్పులేనని అన్నారు. సన్న బియ్యం పథకానికి 3000 కోట్ల రూపాయల భారం రాజీవ్ వికాసం పథకానికి 6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పైన పడుతుందని 4,50,000 ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ప్రతి







నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇచ్చిందని అన్నారు. బారాస బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడమే అజెండాగా పెట్టుకొని పని చేస్తున్నాయని సొంత యూట్యూబ్ ఛానల్ లు పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని దీని ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఐదు సంవత్సరాల గడువు ఇచ్చారని ఇప్పుడు కేవలం 16 మాసాలే అయిందని 6 గ్యారెంటీల ద్వారా ఇచ్చిన హామీలను ఆర్థిక వెసులుబాటు చూసుకొని ఆదాయ వనరులను పెంచుకొని ఒక్కొక్కటి అమలు చేసే ప్రయత్నం చేస్తామన్నారు. బారాస ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వృధా చేసిందని దానికి పెట్టిన ఖర్చులు 5000 కోట్ల రూపాయలు దేవాదుల ప్రాజెక్టుకు పెడితే ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని పాటుపడుతుందని అన్నారు. నా నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయించడమే నా ప్రధాన అజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ ఆర్డీవో ఎంపీడీవో ఎమ్మార్వో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ మాజీ ప్రజా ప్రతినిధులు ఎర్రబెల్లి శరత్చంద్ర ప్రసాద్ రొండి రాజు బొడ్డు అరుణ రవీందర్ పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ మండల ప్రధాన కార్యదర్శి ఎం డి పాషా కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు మహిళ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిఏలు కవిత రమాదేవి ధర్మసాగర్ రేషన్ డీలర్లు సన్న బియ్యం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి :జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిదిగా పాల్గొని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ, ఇతర అధికారులతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి బి. నరసింహస్వామి, మైనారిటీ, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారులు బి.శ్రీనివాస రావు, శ్రీనివాస్, బి.సి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా రెండు లారీల ఢీ..!





పాలకుర్తి,ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక):ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్న ఘటన పాలకుర్తిలోని ప్రధాన రాజీవ్ చౌరస్తాలో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని, లారీలో ఉన్నవాళ్లు స్వల్ప గాయాలతో బయటపడినట్లు స్థానికులు తెలిపారు. కాగా, తరచూ ప్రధాన చౌరస్తాలో రోడ్డు ప్రమాదాలు జరుగుతుండ డంతో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ నియమ నిబంధనలను పెంచాలని పలువురు కోరారు. పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద లారీలు ఢీకొన్న సంఘటనపై తక్షణమే స్పందించిన సీఐ గట్ల మహేందర్ రెడ్డి ,ఎస్ఐ పవన్ కుమార్.ఆర్ &బి డీ.ఇ అశోక్ తో సంప్రదింపులు జరిపి రాజీవ్ చౌరస్తా లో నలువైపులా 2 ఫీట్ల దూరంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరారు.సర్కిల్ ఇన్స్పెక్టర్, స్పందించడంతో పాలకుర్తి షాపు యజమానులు, వాహనదారు లు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులపై అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి:ఏఐఎస్ఎఫ్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3 నేరేడుచర్ల లో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ హెచ్ సి యు భూముల విక్రయం దారుణమని ఆ భూముల హక్కుల కోసం పోరాడే విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం ఎంతవరకు తగును అని ఏఐఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు కొమ్రరాజు వెంకట్ అన్నారు తక్షణమే ప్రభుత్వం విద్యార్థి సంఘ ప్రతినిధులతో చర్చలు జరిపి సామకూలంగా సమస్యను పరిష్కరించుకోవాలని వన్యప్రాణులకు ప్రాణం నష్టం జరగకుండా చూసుకోవాలని ప్రభుత్వం భూముల విక్రయంలో పునరాలోచనా చేయాలని తెలంగాణలో జరిగిన ప్రతి ఒక్క ఉద్యమంలో ఉద్యమలే గెలిచాయి గాని ప్రభుత్వంలు గెలవలేని ఆయన గుర్తు చేశారు వారి వెంట పులి రవికుమార్ గూడ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లం బాల కిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ నాయకులు

పరకాల ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక) మనుగొండ లో ఇటీవల కాలంలో మరణించిన కొల్లూరి హైమవతి విషయం తెలుసుకొన్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం 5,000 వేల రూపాయలు అందజేసిన అల్లం మర్రెడ్డి వీరగోని రాజ్ కుమార్ రడం భరత్ ఈకార్యక్రమంలో కందికొండ రాజకుమార్ మాజీ సర్పంచ్ చాపర్తి కనకయ్య తోట కమలాకర్ ఇనుముల ప్రభాకర్ దౌడు రాజేష్ ఓదెల సురేష్ భూసాని సాంబయ్య చాపర్తి మొగిలి ఓదెల ప్రశాంత్ అశోక్ బాలరాజు పాల్గొన్నారు



## గ్రామాల్లో..సన్న బియ్యం సంబురం..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 3: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కావడంతో వినియోగదారులు సంబురంగా తీసుకు పోతున్నారు.మండలంలోని ఇనుగుర్తి తో పాటు చిన్ననాగారం,చిన్న ముప్పారం,కోమటిపల్లి తదితర జిపి ల పరిధిలోని 14 చౌక ధరల షాపుల్లో ఆర్ఐ నరసింహారావు గురువారం పంపిణీ ప్రారంభించారు.చిన్ననాగారం బైరు సావిత్ర,చెడుపాక వెంకన్న రేషన్ షాపుల్లో ఆర్ ఐ బియ్యం పంపిణీ ప్రారంభించగా కాంగ్రెస్ నాయకులు బైరు అశోక్ గౌడ్,తుమ్మనపల్లి సతీష్ చారి,దాసరి ప్రకాష్,బత్తిని ఐలయ్య,కొయ్యడి యాకాంతం,బైరు యాదగిరి,బైరు శ్రీనివాస్,బైరు వినయ్,బైరు రాజేష్ గౌడ్,బైరు వెంకన్న,చెడుపాక వెంకన్న కమటం రామచంద్రు డీలర్లు పాల్గొన్నారు.

## రంగాపురం గ్రామంలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం.. పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ ,3(తెలంగాణ పత్రిక)జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం రంగాపురం గ్రామం లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సన్నబియ్యం ను లబ్ది దారులు అందరూ వినియోగించి కావాలని సన్నబియ్యం పేదల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పిట వేసిందని గతంలో రేషన్ బియ్యం మాఫియా తో కొందరు అధికారులు కుమ్మక్కై పక్క రాష్ట్ర లకు తరలించారు. బియ్యం మాఫియాను అరికట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జాడి సునీత. కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు గాజర్ల అశోక్. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.పోలినేని లింగారావు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుతోట కుమార్ స్వామి. కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చర్లపాలెంలో సన్నబియ్యం పంపిణీ



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) బీ పాలకుర్తి నియోజకవర్గంలోని చర్లపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించబడిందన్నారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ పేద ప్రజల క్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తూన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.గ్రామస్థులు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రశంసిస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో, ఘనంగా శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ.. శివాజీ మార్గంలో యువత సబ్బండ వర్గాలు అందరూ పయనించాల్సిన అవసరం ఇప్పుడు ఉందన్నారు. శివాజీ విద్య వీరుడు, విద్య తంత్రాలలో మాత్రమే కాకుండా, పాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రధాన్యుడు. మంత్రి మండలి విధానం, స్వదేశం, విదేశాంగ విధానం పటిష్టమైన గూడాచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక, ప్రజా సంక్షేమ కోసమే పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్యాలు వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ళ వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వీరస్వామి, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

### -అసలైన తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలి- తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల అధ్యక్షులు పన్నీరు యాకన్న

పాలకుర్తి,ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక):ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని అసలైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారిని ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల అధ్యక్షులు పన్నీరు యాకన్న అన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు 250 గజాల ప్లాటు ఇచ్చి వారిని గౌరవిస్తామని స్వయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి 16 నెలల కాలం గడుస్తున్న ఎలాంటి స్పష్టతా ఇవ్వకుండా ఉద్యమకారులనువిస్మరించడం సబబు కాదని తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం జూన్ 2 లోపు ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేసి వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం వేడుకలుగా నిర్వహించాలని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల అధ్యక్షులు పన్నీరు యాకన్న,



రాపోలు రాము, బొగ్గారపు నాగరాజు, యతిపతి శ్రీకాంత్,గజ్జి సంతోష్ కొత్తకొండ వాసు,కమ్మగాని వెంకటేశ్వర్లు, కమ్మగాని (చుక్క) వెంకన్న,గాంధారి నాగన్న సోమన్న,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికుంట తండాలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

### -పత్తికుంట తండాలో ఇంటింటి సర్వేలో... -సిపిఐ(ఎం)గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య

డోర్నకల్ ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పత్తికుంటతండాలో గత మూడు నెలల నుండి వీధిలైట్లు వెలగటంలేదని , అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదనివెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య అధికారులను కోరారు. సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై శనివారం పత్తికుంట తండాలో బృందం సభ్యులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఈ తండాలో రెండు బజారులకు వీధిలైటు జరగక చిమ్మ చీకటి ఉన్నట్లు తండావాసులు మా దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. తండాలో ఒక బజారుకు సీసీ రోడ్డు లేదని దానిని నిర్మించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది మా తండా పై సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన పట్టించుకోలేదని బృందానికి గిరిజన మహిళలు ఆవేదన



వెళ్ళబుచ్చారు. సైడ్ కాలువలు లేవని వెంటనే సైడ్ ను ఉపాధి హామీ పనులలో భాగంగా నిర్మించాలని, కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నందిపాటి వెంకన్న ,జిన్న లచ్చయ్య ,సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న ,తండావాసులు జాటోత్ బుజ్జి, జాటోత్ కవిత ,జాటోత్ కాంతి, బుజ్జి కౌసల్య ,నీల, సమత, ఉమా ,తదితరులు ఉన్నారు.

## జనం మదిలో పదిలం దొడ్డి కొమరయ్య..

### - దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో యాదవులు ఉద్యమించాలి..- ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి...- దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ

డోర్నకల్ ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నైజాం తూటాలకు నేల రాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ కే.చంద్ర రాజేశ్వర్ రావు, ఎంపీడీవో వివేక్ రామ్, ఎస్సై పిల్లల రాజు హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దొడ్డి కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేసే దిశగా సాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జయంతి పురస్కరించుకొని, దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం దొరలకు వ్యతిరేకంగా, రజాకారులతో విరోచితంగా పోరాడి, భూమికోసం భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం తుపాకీ తూటాలకు నేలకొరిగిన ధృవతార దొడ్డి కొమరయ్య యాదవ్ అని అన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు ఊడుగుల ఐలేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు శ్రీకృష్ణుని వారసత్వం పునికి పుచ్చుకొని,దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో యాదవులంతా ఐక్య ఉద్యమాలు చేయాలని, యాదవుల తరతరాల చరిత్రను యాదవ సమాజం గుర్తుచేసుకొని రాబోయే రోజుల్లో యాదవులు సామాజిక, రాజకీయ స్థితిగతులను ఎదుర్కొంటూ ఒక బలమైన సామాజిక,రాజకీయ శక్తిగా ఎదగాలని,



యాదవులను ఏకతాటి మీదికి తెచ్చి సామాజిక,రాజకీయం వైపు అడుగులేసే విధంగా కార్యచరణతో రాష్ట్రంలో ఉన్న యాదవులందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేయడానికి నా వంతు నేను ప్రయత్నం చేస్తానని, అందుకు రాష్ట్రంలో ఉన్న యాదవులందరూ సహకరిస్తు,మన జాతి సామాజిక, రాజకీయ అభివృద్ధికోసం మీ వంతు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అప్సర పాషా, దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేష్ యాదవ్, గౌరవాధ్యక్షులు ఊడుగుల లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గుండాల ఐలయ్య యాదవ్, బొల్లు వీరన్న యాదవ్, మంగి రామ్మూర్తి యాదవ్, కొండ వెంకన్న యాదవ్, జటంగి బుచ్చయ్య యాదవ్, మంగి సంపత్ యాదవ్, వల్లపు కృష్ణ యాదవ్ తో పాటు మండలంలోని యాదవ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది:మంత్రి దణసరి సీతక్క

మంగపేట,ఏప్రిల్ ,03(తెలంగాణ పత్రిక):మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ అధ్యక్షతన జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు జైబాపు జై భీమ్ జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి సీతక్క అన్నారు కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్: ఎస్ఐ టీవీఅర్ సూరి

మంగపేట,ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక) ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో రామన్నగూడెం వెళ్లే క్రాస్ రోడ్డు వద్దా కుమ్మరి మోహన్ రావు తండ్రి నారాయణ 19 సంవత్సరాలు శంకర్రాజుపల్లి గ్రామం ఏటూరునాగారం మండలం ఎస్సి నేతకాని కులానికి చెందిన వ్యక్తి గంజాయిని మండలంలో కొంత మందికి సరఫరా చేయడానికి వస్తున్నా క్రమంలో పక్కా సమాచారం తో పోలీస్ లు అతనిని పట్టుకొని డ్రై గంజా 475 గ్రాములు సుమారు 25 వేల రూపాయలు విలువ గల గంజాయి ఒక చరవాణి స్వాధీన పర్చుకొని అతనిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ టీవీఅర్ సూరి ఓ ప్రకటనలో తెలిపారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ జన సమీకరణ పై సమీక్ష



పాలకుర్తి,ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక):భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) రజతోత్సవ భారీ బహిరంగ సభకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న భారీ బహిరంగ సభకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో జన సమీకరణ నిర్వహణ అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్, పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల ముఖ్య నాయకులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అధ్యక్ష కార్యదర్శులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ సందర్శించిన స్టూడెంట్స్..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 3: స్థానిక వాగ్దేవి స్కూల్ బాల బాలికలు కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి ఎ బి పి ఎం సలీం ను తపాలా కార్యాలయం సేవలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తరాలను,స్టాంపులను పరిశీలించారు.పోస్ట్ ఆఫీస్ స్కీములు, అన్ని వయసుల వారికి అందించే సర్వీస్ లను తెలుసుకున్నారు.వాత్సల్య పథకం పై అవగాహన పొందారు. కార్యక్రమంలో,టీచర్స్ అప్సర,నవ్య,శిరీష,సైనస్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



పాలకుర్తి,ఏప్రిల్03 (తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామం నివాసి కిర్తిశేషులు బెల్లంకొండ సోమయ్య ఈ నెల 25 న దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్ తో అకాల మరణం పొందడం జరిగింది. వారి కుటుంబానికి బమ్మెర గ్రామానికి చెందిన యువకులు,వారి సన్నిహితులు మిత్రులు కుల బాంధవులు అలాగే పుర ప్రముఖులు అందరూ కలిసి కీర్తిశేషులు బెల్లంకొండ సోమయ్య కుటుంబానికి విరాళాలు సేకరించి సుమారుగా 56వేల 522 వందల రూపాయలు, 1 క్వింట 60 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెంతల అశోక్, బత్తిని నరేష్, జంపాల రాజు, బత్తిని సొమ్మల్లు, కళ్లెం నరసింహులు, బత్తిని పరిసరాములు (ఫీల్డ్ )బత్తిని మదన్ జున్ను సంపత్, దేవసాని నరేష్, బత్తిని కిరణ్, బత్తిని అనిల్, పందిబోయిన సురేష్, జనగాం సంతోష్, నీరటి శ్రీను, పూజారి ఎల్ల గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు బెల్లంకొండ శ్రీనివాస్ బెల్లంకొండ వెంకన్న బెల్లంకొండ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## వేడి ఆహారం వడ్డించాలి.. స్పెషలాఫీసర్ మరియన్న.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 3: వసతిగృహాల బాలబాలికలకు వేడివేడి ఆహారమే వడ్డించాలని స్పెషలాఫీసర్ జినుగు మరియన్న బాధ్యులకు సూచించారు. కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక వసతి గృహాలను తహసిల్దార్ కోనిచింతల రాజు, ఎంపీడీవో బాలరాజు లతో కలిసి విజిట్ చేశారు.వంట గదిని స్టోర్ రూమ్ ను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.పెరటి తోటలు కూరగాయల పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమలత సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొండయ్య జయంతి

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 3: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం లో దొడ్డి కొమురయ్య 98 వ,జయంతి యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కొమరయ్య వీరోచిత పోరాటాలను,సేవలను స్మరించుకున్నారు.ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోయాదవ కుల పెద్దలు,యంగ్ స్టార్ యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి



డోర్నకల్ ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలో ప్రజా పాలన సన్నబియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ను అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తరపున. మాకు పనికి తగ్గ వేతనం చెల్లించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండేటట్టుగా. అన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులకు సెలవులు ఎలా మంజూరు చేస్తారో .మాకు కూడా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ మే నెల మొత్తము సెలవులు ప్రకటించాలని .మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యువిటీ అమలు చేయాలని .గతంలో కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన విధంగా 18 వేతనము చెల్లించి మా పనికి తగ్గట్టు వేతనాలను మా కష్టాలను గుర్తించి మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం మార్గంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి అనిత రాణి, ఎస్ మంగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## రేపటి మహాసభలకు తరలి రావాలి..టియుసిఐ రంగయ్య.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 3: నారాయణపేట్ జిల్లాలో రేపు (శనివారం) జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ, మహాసభ లకు అధిక సంఖ్యలో తరలిరావాలని టి యు సి ఐ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఇనుగుర్తి, చిన్న ముప్పారంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు ఎల్లయ్య ఉమ సోమక్క పార్వతి దేవేంద్ర వీరయ్య లక్షమయ్య కొమురమ్మ ఏల్లమ్మ,మల్లయ్య శ్రీను పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత

### -శివాలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,3(తెలంగాణ పత్రిక): ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని శివాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో శిధిలావస్థకు చేరుకున్న శివాలయాన్ని పునర్నిర్మించేందుకు గ్రామస్తులంతా కంకణ బద్దులయ్యారు. కాగా గుడి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు పూనుకున్న గ్రామ ప్రముఖుడు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులంతా శివాలయ పునర్నిర్మాణానికి విరాళాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో చిట్యాల మండల కేంద్రానికి చెందిన పుణ్య దంపతులు బీరవోలు నిర్మల-త్రిలోక రెడ్డి దంపతులు శివాలయ పునర్నిర్మాణానికి 2,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి మాట్లాడారు. భక్తితో భగవంతుని పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. గ్రామస్తులందరూ ఐక్యతతో పునర్నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు మోత్కూరి నరేష్, సర్వ శరత్, మందల రాఘవరెడ్డి, కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పన వేణి రవి, బొమ్మ శంకర్ గౌడ్, అనగాని రాజయ్య, మోత్కూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి, చెక్క నర్సయ్య, శివాలయ ప్రధాన అర్చకులు రఘునందన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 3 ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డ పెళ్లి చేసి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒక్క కుటుంబానికి 1,00,116 రూపాయలు చొప్పున మొత్తం 28 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కలను సంబంధితలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, చిడెం మోహన్ రావు ,అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి

### జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న

డోర్నకల్ ఏప్రిల్.03(తెలంగాణ పత్రిక)బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు.గురువారం మరిపెడ మండలం లోని చౌలా తండా , తల్లూకల్ తదితర గ్రామాలలో సాగులో వున్న ఆయిల్ పామ్,మామిడి, జామ, నిమ్మ, పనస, సపోట, కూరగాయలు, పూలు తదితర ఉద్యాన పంటల సాగు ను పరిశీలించి పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అధికారి రైతులతో మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, పూలు తదితర పంటలు సాగు చేయాలని అన్నారు. అట్టి వివరాలను తెలిపే కరపత్రంను విడుదల చేశారు. వరి నుండి మార్కెట్ డిమాండ్ పంటలు వేయాలని ఒక టన్ను ఆయిల్ పామ్ గెలల ధర ఇరవై ఒక్క వేలు (21000/- )గా ఉ



ందన్నారు.వేసవి లో షేడ్ నెట్ల ల లో కూరగాయల సాగు, పూల సాగు వలన ఆదాయం పొందవచ్చని, సేంద్రియ పద్ధతులు పాటించాలని అన్నారు. మామిడి, జామ లో ఫ్రూట్ బాగింగ్, ఆయిల్ పామ్ తోటలో నల్ల కొమ్ము పురుగు నివారణ, వేసవి లో పంట ల సాగు లో పలు మెళకువలను పాటించాలని అన్నారురైతులు నరహరి, నగేష్, బాలజీ, ఆయిల్ ఫెడ్ అధికారి అఖిల్, బిందు సేద్య అధికారి ఎల్లయ్యా తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 3: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చిరుతపల్లి గ్రామానికి చెందిన మృతుడైన చేలే మధు %ం/శీ% లేటు రమణయ్య, వయస్సు: 31 సం,,లు, కులం: కోయ, వృత్తి: కూలీ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల క్రితం మధ్యానికి బానిసై నిత్యం త్రాగి తిరుగుతూ ఇంట్లో ఏ పని పట్టించుకునేవాడు కాదు. అతను తాగినప్పుడల్లా మతిస్థిమితం సరిగా లేనట్లు ప్రవర్తిస్తుండేవాడు. కుటుంబ సభ్యులు మద్యం తాగవద్దని చెప్పినా కూడా వారి మాట వినేవాడు కాదు. ఈ క్రమంలో గత ఎనిమిది సంవత్సరాల క్రితం తాగిన మైకంలో పురుగుల మందు తాగగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చికిత్స చేయించారు. కానీ ప్రస్తుతం మరల మద్యం తాగుతూ తిరుగుతున్న క్రమంలో గురువారం ఉదయం 10:30 గం,,లు మృతుడు ఇంట్లో ఎవరూ లేనిది చూసి ఇంటిముందు ఉన్న పాకలో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగుతుండగా అప్పుడు అటుగా వస్తున్న అతని బావ అయిన కొర్స సందీప్ చూసి మృతుని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియపరిచి వారి సహాయంతో మృతుడిని 108 అంబులెన్స్ లో మొదట చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రి వెంకటాపురం తరలించి, అక్కడనుండి డాక్టర్ గారి సూచన మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం ములుగు లోని ప్రభుత్వ



ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ లో తీసుకొని వెళుతుండగా మార్గమధ్యలో శాంతి నగర్ దాటేసరికి మృతుడి పల్స్ పడిపోవడంతో ఏటూరు నాగారంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చెక్ చేపించగా అందాజ 11:55 గంటలకు మృతుడు చనిపోయినట్లు నిర్ధారించినారు అని మృతుని తల్లి అయిన చేలే సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై సన్నాహక సమావేశం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,3( తెలంగాణ) పత్రిక:బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం,జయశంకర్ భూపాలపల్లిబిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలపై గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించే రజతోత్సవ వేడుకలకు భూపాలపల్లి నియోజకవర్గం నుండి దాదాపు 20 నుండి 30 వేల మంది కార్యకర్తలు పాల్గొనేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ మీకు ఏర్పాటు చేసిన వాహనాలలో సభా స్థలికి 30 నిమిషాల ముందే చేరుకునేలా చూడాలని, ఇది ఎండాకాలం కాబట్టి ప్రతి వాహనంలో వాటర్ మరియు ఆహార పదార్థాలు (పులిహోర వంటి) ఏర్పాటు చేసుకోవాలని..కార్యకర్త ఇంటి దగ్గర నుండి బయల్దేరి సభకు మళ్ళీ తిరిగి



ఇంటికి చేరుకునే వరకు మనమే బాధ్యత తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు.ఏప్రిల్ 27వ తేదీన ఉదయమే ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణ చేసి సభకు బయలుదేరాలన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్,వార్డు అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు,అనుబంధ సంఘ నాయకులు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన కొత్త కళ్యాణ్ కుమార్



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక03శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గూడెం ప్రీమియర్ లీగ్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్,చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ప్రతి క్రీడాకారుడిని పేరు పేరు నా పరిచయం చేసుకుంటూ ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని స్నేహపూర్వకముగా ఆటలు ఆడాలని ప్రతి ఒక్కరికి తెలియచేశారు..కార్యక్రమంలో గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు క్రీడాకారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి 5000 ఆర్థిక సాయం- మాజీ జడ్పిటిసి ఉప్పల్ వెంకటేష్



తెలంగాణ పత్రికచారకొండ మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీ నెమలిగుట్ట తండాకు చెందిన జరప్లావత్ జ్యోతి అనారోగ్యంతో గత కొద్దిరోజుల కింద మరణించడం జరిగింది. ఈ విషయం మున్నా రాథోడ్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడం వల్ల ఉప్పల వెంకటేష్ జరప్లావత్ జ్యోతి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది అని మున్నా రాథోడ్ అన్నారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాత్లావత్ మున్నా,కొర్రవత్ గోపాల్, కేలవత్ శ్రీను, 25 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి-ఎంపీడీవో

ఊరుకొండ ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో గురువారం రోజు అందరు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద అర్హులైన యువతీ,యువకులు ఓబి ఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్ లో ఈనెల 14 వ తేది వరకు దరఖాస్తులు చేసుకొనుటకు అన్ని గ్రామాల్లో దండోరా వేయించి విస్తృత ప్రచారం చేయుటకు పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగిందని. అలాగే ఆన్లైన్ చేసిన వారు ఏరోజుకారోజు దరఖాస్తులను ఎంపీడీఓ కార్యాలయం యందు అందజేయాలని.ఈ పథకం క్రింద వారు ఎంచుకున్న పథకం ప్రకారం రూ. 50000/- లు, నుండి రూ. 400000/- ల వరకు లబ్ధిపొందవచ్చుని కనుక ఊర్కొండ మండల పరిధిలో గల అన్ని గ్రామాల్లోని నిరుద్యోగ యువత ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు.


# నిత్యకృశీవళుడు, పరకాల పెద్దన్న ఎమ్మెల్యే రేవూరి...

### - ప్రకాశ్ రెడ్డి సారథ్యంలో ప్రగతి పథంలో "పరకాల" పరుగులు- అభివృద్ధి - ప్రజాసంక్షేమంలో 'దూకుడు'- 1443.10 కోట్లతో అభివృద్ధి పనులు- 77838. 34 కోట్లతో ప్రజాసంక్షేమం - నేడే పరకాలలో మెగా జాబ్ మేళా....




వరంగల్ జిల్లా ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన సి.యం.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతికాలంలోనే అభివృద్ధి - ప్రజాసంక్షేమంపై దృష్టి సారించి ప్రజారంజక పాలన అందిస్తున్న నేపథ్యంలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ రాజకీయ నేతగా నాలుగు పర్యాయాలు ఎం.ఎల్.ఏ గా గెలుపొందిన ప్రజా నాయకునిగా పేరుతెచ్చుకున్న రేవూరి పరకాల నియోజకవర్గ అభివృద్ధితో పాటు, ప్రజాసంక్షేమం పై దూకుడు పెంచిన ఎం.ఎల్. ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి నిత్యకృశీవళుడై, పరకాల నియోజకవర్గ ప్రజల పెద్దన్నగా పరకాల నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నాడన్న టాక్ వుంది.పరకాల శాసన సభ్యునిగా ఎన్నికైన ఏడాదిన్నర కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం 1443.10 కోట్ల నిధులు , ప్రజాసంక్షేమానికి 77838.34 కోట్లు నిధులు తీసుకొచ్చి అటు అధిష్టానం వద్ద, ఇటు నియోజకవర్గ ప్రజలలో మార్క్ చూపాడన్న చర్చ జరగడం విశేషం.ఎమ్మెల్యే గా బాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే నియోజకవర్గ ప్రజల సమస్యలపై దృష్టి సారించిన ప్రకాశ్ రెడ్డి తన హన్మకొండ స్వగృహంతో పాటు పరకాల క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ ను ప్రతిరోజు నిర్వహిస్తూ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తూ జన హృదయ నేతగా ప్రజల మనస్సులు గెలిచాడని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తలను ముఖా, ముఖిగా కలుస్తూ, నాయకులు తప్పులు చేస్తే మందలిస్తూనే పార్టీలకతీతంగా గ్రామాలు కలియతిరుగుతూ నిత్యం ప్రజల మధ్యనే తిరుగుతున్న ఎం.ఎల్.ఏగా అరుదైన గౌరవాన్ని పొందాడని అధిష్టానం సైతం ప్రశంశించడంతో ఎంఎల్ఏ రేవూరి రెట్టింపు ఉత్సాహంతో పలుశాఖల అధికారులతో నిత్యం రివ్యూలు నిర్వహిస్తూ నిధులు తేవడంలో మంత్రులను ఒప్పించి, మెప్పించిన నాయకుడిగా మొదటి వరుసలో నిలిచారు.పరకాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తక్షణ మౌలిక వసతుల కల్పనకు అధికారులను, పార్టీ నాయకులను పరుగులు పెట్టిస్తూ తాగు, సాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు గ్రామంలో సి.సి రోడ్ల నిర్మాణం, లింక్ రోడ్లు, ఆర్. అండ్. బి రోడ్ల కోసం నిధులు తేవడం ముఖ్యంగా విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలను, గురుకులాలను తనిఖీలు చేస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులలో, మెరుగైన వైద్యం ప్రజలకు అందించాలని నిత్యం సందర్శిస్తూ బిజీ బిజీగా సుడిగాలి పర్యటనలు చేపడుతున్నాడని ఇంట లీజెన్సీ వర్గాలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వ్యవసాయానికి, పరిశ్రమలకు విద్యుత్ కొరత రాకూడదని భావించి గీసుకొండ మండలంలో 33/11 కేవి మూడు విద్యుత్ సబ్ స్టేషన్లను కొత్తగా ఏర్పాటు చేయడం కోసం డిప్యూటీ సి.యం భట్టి విక్రమార్కను ఒప్పించి వెంటనే వారిచేత శంకుస్థాపన చేయడం పట్ల ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంగెం గీసుకొండ మండలంలో గత బీఆర్ఎస్ పాలనలో రైతులు కాకతీయ మెగా టెక్స్ టైల్ పరిశ్రమ కోసం 12 వందల ఎకరాల భూములను ఇచ్చిన సందర్భంగా భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు సొంత ఇండ్లు కట్టిస్తామని, పాట్లు కేటాయిస్తామని గతంలో హామి ఇచ్చిన విషయం విధితమే. కాగా గత బీఆర్ఎస్ పాలకులు హామిని విస్మరించడంతో ఎం.ఎల్.ఏ రేవూరి భూములు కోల్పోయిన రైతులకు ఇంటి స్థలంతో పాటు, ఇందిరమ్మ పథకం క్రింద 5. లక్షల రూపాయలను ఒక్కొక్కరికి అందచేయాలని సి.యం.రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పలు కంపినీలు వచ్చే విధంగా కృషి చేసి సి.యం.ను, డిప్యూటీ సి.యం.ను మంత్రులను ఒప్పంచి 863 మందికి ప్లాట్స్ తో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందించడంలో సఫలీకృతులైనారు. వర్షాలకు, వరదలు వచ్చి కంపెనీలలో నీరు వస్తుండడాన్ని గమనించి అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ కోసం 177 కోట్లపై గానిధులను ఐటి శాఖ మంత్రిని ఒప్పించి నిధులను మంజారు చేయించి మరికొన్ని కంపెనీలు రావడానికి కృషి చేశారని రెండు మండలాల ప్రజలతో పాటు, కంపెనీ యాజమాన్యాలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. పరకాల నియోజకవర్గ పేద విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్సునూ నిర్మించడానికి నిధులు తెచ్చారు. ఎమ్మెల్యే.ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ నిరుద్యోగ, యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 60 కంపెనీల ప్రతినిధుల పర్యవేక్షణలో ఏప్రిల్ 4 నేడు పరకాల పట్టణ కేంద్రంలోని లలితా కన్వెన్షన్ హాల్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. నియోజవర్గంలోని సంగెం, గీసుకొండ, ఆత్మకూరు, దామెర,నడికూడ, పరకాల పట్టణ, రూరల్ లోని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకుల జాబితాను,ఎం.ఎల్.ఏ రేవూరి అధికారులతో తెప్పించి సుమారు 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే కృతనిశ్చయంతో ఈ రోజు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నియోజకవర్గంలో నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళా కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు ఎమ్మెల్యే . రేవూరి చేపట్టాలని భావిస్తున్నారు.

వ్యాసకర్త - సోమిడి అంజన్ రావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు



# గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకం కింద కుమ్మరకుండలు తయారీ యంత్రాలు, ధ్రువపత్రాలు పంపిణీ..





జగిత్యాల ఏప్రిల్ 3(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపులోని కుమ్మర సంఘ భవనంలో కుంభార సశక్తి కరణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకంలో ఆధునిక యంత్రంపై కుండలు తయారీలో శిక్షణ పొందిన 20 మంది లబ్ధిదారులకు ఖాదీ , గ్రామీణ పరిశ్రమల కమీషన్ ఆధ్వర్యంలో మంజూరైన యంత్రాలు ధ్రువపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం భవనంలో మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్ , జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ చేతుల మీదుగా శిక్షణ పొందిన 20 మంది లబ్ధిదారులకు కుండల తయారీ యంత్రాలు , ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్ ని జగిత్యాల జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో సాల్వాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలాపురం తిరుపతి, ఉపాధ్యక్షులు రాధారపు దేవదాసు,రాజకీయ విభాగం అధ్యక్షుడు కల్లేటి రమేష్, వృత్తి విభాగం జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి మహిపాల్, జిల్లా కోశాధికారి సిరికొండ రాజన్న,మెట్ పల్లి, ధర్మపురి డివిజన్ అధ్యక్షులు మగ్రి పెల్లి శంకర్,రాదారపు రాజేశం, నాయకులు సిరికొండ శ్రీనివాస్ , రమేష్, శేఖర్, శ్రీనివాస్,మొండయ్య తదితరులు పాల్గొన్నారు.+ఖీ=

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి...

## - ఈరోజు వేములవాడ విలీన గ్రామమైన 5, 6 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర.



వేములవాడ,ఏప్రిల్,3, తెలంగాణ పత్రిక. ఈరోజు వేములవాడ విలీన గ్రామమైన 5,6 వార్డులలో జై భీమ్ జై బాపు జై సమిధన్ పాదయాత్రను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ అవేజ్, వేములవాడ ఇన్చార్జ్ చంద్రకళ మాట్లాడుతూ బిజెపి టిఆర్ఎస్ లు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని వారన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిజెపి, టిఆర్ఎస్ రెండూ ఒకటేనని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అధికార ఖర్చు 15 నెలల అవుతుంది 15 నెలల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందాలని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వారన్నారు. ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తున్న ఘనత ఈరోజు కాంగ్రెస్ పార్టీ అని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను వారిని కోరారు ఈ కార్యక్రమంలో. వేముల టౌన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, పుల్కం రాజు, కూరగాయల కొమరయ్య,అన్నారం శ్రీనివాస్,నాగుల విష్ణు,గోలి తిరుపతి, కోయల్ కార్ మస్తాన్, పొత్తూరి శీను, షాదుల్లా, చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో సోనియా గాంధీని, రాహుల్ గాంధీని కలిసిన తెలంగాణ బిసి మంత్రులు, మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ,ఏప్రిల్,3, తెలంగాణ పత్రిక.బీసీలకు రాజకీయ,విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసన సభలో చట్టం చేయడంపట్ల ఢిల్లి లో సోనియా గాంధీ , రాహుల్ గాంధీ నీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల,ఎంపీలతో, వేములవాడ శాసనసభ్యులు, ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# వ్యవసాయ పరిశోధన ఇస్తా సలహా సంఘం సమావేశం



ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ఉ త్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన ఇస్తా సలహా సంఘ సమావేశం పొలాస వ్యవసాయ పరిశోధన కళాశాలలో జరిగింది. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాలోని శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అనుబంధ జాతీయ సంస్థల ప్రతినిధులు అభ్యుదయ రైతులు జిల్లా అధికారులు వ్యవసాయ యూనివర్సిటీ ఉన్నత అధికారులు పాల్గొన్నారు. గత సీజన్లో చేసిన పరిశోధనలు రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పరిశోధనల గురించి చర్చించారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
## - ధరణి దరఖాస్తుల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





సిరిసిల్ల, ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధరణి దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మండలాల వారీగా తహసిల్దార్, ఆర్డిఓ, అదనపు కలెక్టర్ వివిధ స్థాయిల్లో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 13 మండలాల్లో మొత్తం 331 ధరణి దరఖాస్తుల తహసిల్దార్ వద్ద, 61 ఆర్డిఓ వద్ద, 16 అదనపు కలెక్టర్ వద్ద పెండింగ్ ఉన్నాయని అన్నారు. జిల్లాలో మొత్తం పెండింగ్ ఉన్న 408 ధరణి దరఖాస్తులను వారం రోజుల లోపు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో అధికంగా ధరణి దరఖాస్తుల పెండింగ్ లేనందున పూర్తి స్థాయిలో డిస్పోస్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రాధా భాయి, రాజేశ్వర్, అన్ని మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5వ తారీఖున కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొనాలని పిలుపు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో కథలాపూర్ మండలం రెండవ విడత దళిత బంధు సాధన సమితి సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని సమావేశంలో భాగంగా తెలంగాణ రెండవ విడత దళిత బంధు సాధన సమితి– రాష్ట్ర కమిటీ వారి ఆదేశాల మేరకు లిఈనెల 5వ తారీఖున రెండో విడత దళిత బంధు బాధితులు అన్ని జిల్లా మరియు నియోజకవర్గ కేంద్రాల్లో కలెక్టరేట్ వద్ద ధర్నా గాని దళిత బంధు నిధుల సాధన దీక్షలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఅందరూ కథలా పూర్ మండల కేంద్రంలో ఉదయం 8.30 గంటలకు(అంబేద్కర్ చౌరస్తా)కు రావాల్సిందిగా తెలియజేశారుద్ద ధర్నాలో పాల్గొనాలని పిలుపు

# భాగస్వామ్య గ్రామీణ అంచనా కార్యక్రమం..

## - ఎస్ ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు




తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 3.వీణవంకమండల కేంద్రంలోఎస్ ఆర్ యూనివర్సిటీస్కూల్ అగ్రికల్చర్ ఉదయభాను, వాణి, ఊర్మిళాదేవి మాట్లాడుతూ.. పార్టీస పేటరీ రూరల్ అప్రైజల్ (పీఆర్ఎ)అనేది ఒక అంచనా...అభ్యాస విధానం ఇది వారి పరిస్థితిని మార్చడానికి వారి స్వంత జీవన పరిస్థితులు,సమస్యలు, సామర్థ్యాలను విశ్లేషించడంలో చురుకైన పాత్రను స్వీకరించడానికి స్థానిక ప్రజలను శక్తివంతం చేయడంపై దృష్టి పెడుతుంది.సమిష్టి చర్య ద్వారా మార్పులు సాధించబడాలి.సంబంధిత కార్యకలాపాలను అమలు చేయడానికి స్థానిక సంఘాలు బాధ్యతలు స్వీకరించడానికి ఆహ్వానించబడతాయి. పి ఆర్ ఏ యొక్క ప్రాథమిక ఉపయోగం సేదా రూపకల్పన, వాటాదారులకు జవాబుదారీతనం న్యాయవాద, అభ్యాస కార్యకలాపాల కోసం, ప్రాథమికంగా వికేంద్రీకరణ సాధికారత సూత్రాలను కలిగి ఉంటుంది అని అన్నారు.ఈ సందర్భంగా విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మాట్లాడుతూ.. పి ఆర్ ఏ అనేది ప్రభుత్వ సంస్థలు, అభివృద్ధి సంస్థలచే సాంప్రదాయకంగా తీసుకున్న ప్రణాళిక నిర్ణయాధికారం.యొక్క పాత్రను లక్ష్య సమూహం బదిలీ చేసే ఒక వ్యాయామంగా పరిగణించబడుతుంది. ఇది కార్యకలాపాలు 3-5 రోజుల వరకు వర్క్ షాప్ లో నిర్వహించబడతాయి. వర్క్ షాప్ యొక్క ప్రణాళిక, సాధనాలను సులభతరం చేయడం అనేది, కమ్యూనిటీ ఇన్సైడర్లు బయటి వ్యక్తులు యొక్క మల్టీ డిసిప్లినరీ టీమ్లో జరుగుతుంది. ఇది సాధారణంగా లింగ సమతుల్యతతో ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ ఉప సర్పంచ్ భానుచందర్ , ఎస్.ఆర్ యూనివర్సిటీస్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు ఉదయభాను , వాణి, అక్షిత భువినీప , ఉర్మిళదేవి, లక్ష్మి ప్రసన్న, శ్రావణి రాథోడ్ , అమూల్య, విష్ణు యంగ్ ప్రొఫెషనల్ కేవీకే , శ్రీకాంత్ , రైతులు , సుగుణమ్మ, రవీందర్, ఓదేలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





రాయికల్ ఏప్రిల్ 3(తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ "విరించి-2025"వార్షికోత్సవ వేడుకలను ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ పాఠశాలల్లో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలోని ప్రతిభ పాటవాలు వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్న శిఖరాలను అధిరోహించాలని,సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు.వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులు,కరాటే,పౌరాణిక దేశభక్తి నృత్యాలతో పలువురిని అబ్బురపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు,డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పటల్ కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి



గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 03.కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కార్మికుల సమస్యలపై శుక్రవారం నుండి సమ్మె చేస్తున్నట్లు ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్, ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ హాస్పటల్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో కార్మికుల సమస్యపై సమ్మెకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల 3 నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి. ప్రతినెల 5వ తేదిలోపు కార్మికుల జీతాలు చెల్లించాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో 500 బెడ్స్క బిల్లు వచ్చే విధంగా జిఓ ను అమలు చేయాలి.బాత్రూమ్ లు, టాయిలెట్స్ క్లీనింగ్ కు కార్మికులతో కాకుండా స్కావెంజర్స్ ను నియమించాలి. కార్మికులకు గుర్తింపు కార్డులు, రెండు జతల బట్టలు ఇవ్వాలి. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలిని గత 14 రోజుల క్రితం సమ్మె నోటిస్ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ గారికి ఇచ్చిన పెండింగ్ జీతాలు, ఇతర సమస్యలు పరిష్కరించ లేదని తప్పని పరిస్థితుల్లో కార్మికులు సమ్మె చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు పి.అరుణ్ , కార్యదర్శి కళావతి కార్మికులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డీవోకి ఎమ్మార్వోకి వినతి పత్రం.



వేములవాడ,ఏప్రిల్,3, తెలంగాణ పత్రిక. అర్హులైన జర్నలిస్ట్ లకు మాత్రమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వేములవాడ నియోజకవర్గ తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆధ్వర్యంలో ఆర్డివోకి, ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్ లకు మాత్రమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సీనియర్ ప్రాతిపదికన ఇవ్వాలని పేర్కొన్నారు. అక్రిడియేషన్ ప్రాతిపదికన కాకుండా, సీనియర్ జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చేయాలనీ తెలియజేశారు. గతంలో కొందరికి మాత్రమే ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందనీ, ఇంకా రానివారికి అర్హులైన జర్నలిస్ట్ లకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు సుంకరి నరేందర్, కవ్వల సురేందర్, అవధుత శ్రీధర్, ఎండి షరీఫ్, రఫీక్, రాజశేఖర్, వేణు, వెంకటస్వామి, బిక్షపతి, శేఖర్, రాము, సంజీవ్, వెంకటమల్లు, రాజు, బొడ్ల భరత్, సిద్ధశెట్టి వేణు, మునిష్, షాహిద్ పాషా, నరేష్, కృష్ణ, సదానందం, మధు, యూనియన్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను వేలం వేసే ఆలోచనను రాష్ట్రప్రభుత్వం విరమించుకోవాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రామారపు వెంకటేష్,మచ్చ రమేష్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3:గురువారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్ని కాపాడాలని, విద్యార్థులపై లాఠీచార్జి ని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు సెక్రటేరియట్ ముట్టడించాలని పిలుపునిచ్చిన సందర్భంగా గురువారం నిర్వహించే సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్ళనీయకుండా తెల్లవారు ఝామున ఇంటి వద్దకు వచ్చి ఏఐఎస్ఎఫ్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది.ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ లు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టు తో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. విద్యార్థుల పట్ల కర్కశంగా, అత్యంత పాశవీకంగా వ్యవహరిస్తూ, అక్రమ లాఠీ చార్జీలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీ ఛార్జి కి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. హెచ్.సి.యు. భూములను కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెచ్ సి యూలో చెట్లను నరికి వేస్తూ పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలను విరమించుకోవాలని అన్నారు.ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగ నమ్మాలని చూడటం కంచే చేను మేసిన చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీలో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగపడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్సీ ఎస్టీ సంక్షేమంలో పురోగతి సాధించిన కరీంనగర్ జిల్లా

**- విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3: సమీక్ష సమావేశంలో అధికారులు సమర్పించిన నివేదికలు పరిశీలించానని, ఎస్సీ ఎస్టీలకు అందాల్సిన సంక్షేమంలో కరీంనగర్ జిల్లా పురోగతి సాధించిందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సమస్యలపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉద్యోగాల భర్తీలో, ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ రిజర్వేషన్ పాటించాలని అన్నారు. అధికారులు ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పాలని సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతినెలా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ భూముల సమస్యలు భూమాత పోర్టల్ ద్వారా పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీలు ప్రభుత్వ భూముల్లో కట్టుకున్న ఇండ్లను రెగ్యులరైజ్ చేసే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# అంగన్వాడి సెంటర్లో కన్నుల పండుగగా ప్రీ స్కూల్ మేళ...

**- ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం.**

**- అంగన్వాడీలో పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందించడం.**



హుజురాబాద్ ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో గురువారం ప్రీ స్కూల్ మేళ కన్నుల పండుగగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వావిలాల సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.రమాదేవి మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల (3 నుండి 6 సంవత్సరాలు )అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందిస్తూ,ఆరోగ్యవంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని,అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఏ డబ్ల్ టి సువర్ణ, సుజాత,కార్యదర్శి రంజిత్, ఆయా సెంటర్ల ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ్యానికి తీరనిలోటు

**-బిలివర్స్ చర్చ్ పాస్టర్ కె. యోనా**



జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక) :జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలో బిలివర్స్ చర్చ్ పాస్టర్ కె. యోనా ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన క్రైస్తవ పోరాట యోధుడు, దైవసేవకుడు పగడాల ప్రవీణ్ మృతికి సంతాపంగా కొవ్వొతులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాస్టర్ యోనా క్రైస్తవ్యానికి తీరనిలోటని, వారి మృతిపై పలు అనుమానలు వున్న నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కరీంనగర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డికొమురయ్య భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య 90వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి



ఏప్రిల్ 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాటం లో పాల్గొని అప్పటి పెట్టుబడి దారుల వర్గాలకు భూస్వామి వర్గాలకు వ్యతిరేకంగా రైతు కూలీలతో సంఘటితంగా ఉద్యమాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లినటువంటి గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య.దొడ్డి కొమరయ్య కానీ చాకలి ఐలమ్మ కానీ సర్వాయి పాపన్న కానీ వీరంతా కూడా సంఘటితంగా ఉంటే మనం సాధించలేనిది ఏది ఉండదు అని తెలియజెప్పే విధంగా పెట్టుబడి వర్గాలకు వ్యతిరేకంగా భూస్వామ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి యోధులు.అటువంటి దొడ్డి కొమరయ్య మనం ఆదర్శంగా తీసుకోవాలి.ఆనాడు హైదరాబాద్ రాష్ట్ర విమోచనంతోని ఒక విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం పడేది అని చెప్పక తప్పదు హైదరాబాద్ రాష్ట్ర విమోచనం తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కావడం కానీ చివరికి తెలంగాణ ఏర్పాటుతోని మన ప్రాంతం అభివృద్ధి లో ముందుకు పోవడం జరుగుతుంది అని భావించి తెలంగాణ రాష్ట్రం సాదించుకోవడం జరిగింది.వారిని ఆదర్శంగా తీసుకొనే విధంగా విజయపురి వాస్తవ్యులు గాని ప్రాంతానికి చెందినటువంటి యొక్క కురుమ సోదరులే గాని అందరూ కూడా ఒక వర్గం ఒక కులము అని కాకుండా అందరికీ ఆదర్శప్రాయుడు దొడ్డి కొమరయ్య వారిని ఆదర్శంగా తీసుకొని మనమంతా నిమ్న వర్గాలకు అండగా నిలబడే విదంగా ముందుకు పోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాజ్య స్థాపకుడు ,ఓటమి ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్...

**- వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బొంతల కళ్యాణ్ చంద్ర...**




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3:హిందూ సామ్రాజ్య స్థాపకుడు , హైందవ వీరత్వానికి ప్రతీక , ఓటమీ ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా ప్రాంగణం వద్ద చిత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి కళ్యాణ్ చంద్ర ఘన నివాళులు అర్పించి మాట్లాడారు.మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించి, హైందవ ధర్మ రక్షణ, స్థాపన కోసం వీరోచిత పోరాటాలు చేసిన ధీరుడు , యోధులు , మహనీయులు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. శివాజీ అవలంబించిన యుద్ధ నైపుణ్య వ్యూహాలతో సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేసి , వందలాది కోటలు తన ఆధీనంలో ఉంచుకొని , లక్షలాదిమందితో సైన్యాన్ని తయారు చేశారని తెలిపారు. కొండలపై సాంకేతిక విలువలతో శత్రు దుర్భేద్యమైన కోటలను నిర్మించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ ప్రపంచ ఖ్యాతిని సొంతం చేసుకున్నారన్నారు.

# సొమ్ము కేంద్రానిది సోకు రాష్టానిదా...

**- కరోనా నుండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా 5 కిలోల బియ్యం మోడీ ప్రభుత్వం పంపిణీ.**

**- మట్ట పవన్ రెడ్డిబీజేపీ సీనియర్ నాయకుడు.**



హుజురాబాద్ ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక)ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కరోనా సమయం నుండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా 5 కిలోల బియ్యాన్ని ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని,రాబోయే 5 సంవత్సరాల వరకు కూడా ఉచితంగా 5 కిలోల బియ్యాన్ని ఇస్తామని నరేంద్ర మోడి ప్రభుత్వంచెప్పడం జరిగిందని పవన్ రెడ్డి గుర్తు చేశారు.ఈరోజు ఇళ్ళందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో రేషన్ షాపు ను మండల ఆధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి మరియు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ కేంద్రం ఇచ్చే 5 కిలోల బియ్యానికి 1కిలో బియ్యం కలిపి ఇచ్చి మొత్తం వాళ్ళే ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని పవన్ రెడ్డి మండిపడ్డారు.ఎ న్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, చెప్పుకోవడానికి చేసింది ఏమిలేక రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చడం కోసం 6 కిలోల సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పి కాంగ్రెస్ నాయకులు రేషన్ షాపుల కాడికి పోయి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని పవన్ రెడ్డి ఆరోపించారు.దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు ఉచిత బియ్యం పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంతో తెలుపాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ నాయకుల వ్యవహారశైలి సొమ్మొక్కడిది, సోకొక్కడిది లాగా వుందని చురకంటించారు. ఇప్పటి కైన కాంగ్రెస్ నాయకు అబద్ధపు ప్రచారాలు ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కొరకు కృషి చేయాలని పవన్ రెడ్డి సూచించారు.లేనట్లయితే రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవన్ రెడ్డి తోపాటు మండల బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి,నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,అబ్బిడి తిరుపతిరెడ్డి, వట్టపల్లి సంజీవ్, రామంచ సంపత్, మట్ట నారాయణరెడ్డి, కొక్కుల దేవేందర్ ,బుర్ర మల్లయ్య, వట్టపల్లి శరత్ చంద్ర, బ్రహ్మానందం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలకు పూర్తి ఏర్పాట్లు

**- ఆలయ కార్య నిర్వహణ అధికారి కంది సుధాకర్.**



హుజురాబాద్ ఏప్రిల్ 03 (తెలంగాణ పత్రిక)శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కంది సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో విలేకరులతో మాట్లాడుతూ.. అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సీతారాముల బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి ప్రారంభమవుతాయని 6వ తేదీన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని భక్తులు దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసి అలాగే చలువ పందిళ్లను వేసినట్లు తెలిపారు. కళ్యాణమహోత్సవం రోజున భక్తులకు భోజన ఏర్పాట్లను జమ్మికుంట మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఇలా ఉంటే.. బస్టాండ్ లోకి వెళ్లడం ఎలా..?

**- చూసి చూడనట్టు పట్టించుకోని అధికారులు.**

**- ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యులు.**



వేములవాడ రూరల్,ఏప్రిల్,3, తెలంగాణ పత్రిక. వేములవాడ రూరల్ వట్టెముల గ్రామ బస్టాండ్ వద్ద ప్రయాణికులకు ఇబ్బందిగా కూరగాయల షాపులు పండ్ల దుకాణాలు నిలుపుతున్నారు దింతో ప్రయాణికులు బస్టాండ్ లోకి వెళ్ళడానికి దారి లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికులకు బస్సు కోసం వేచి ఉండే సమయంలో బస్టాండ్ లోపటికి వెళ్లటనికి దారి లేక రోడ్డుపై మూల మలుపు వద్ద నిల్చోని ఉంటున్నారు. రోడ్డుపై నిలబడి ఉంటే ఏమైనా ప్రమాదం కావచ్చు అని ప్రయాణికులు మాట్లాడుకుంటున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వట్టెముల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





**- విద్యార్థిని విద్యార్థులకు పట్టాల పంపిణీ..**
**- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని లోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ఏజీఎం రాజు గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు ప్రైమరీ విద్యను అభ్యసించి ఉన్నత తరగతికి వెళు_న్నారని, గ్రాడ్యుయేషన్ డే అనేది జీవితంలో మరపురాని ఘట్టమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో ముందుకెళ్లాలని సూచించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు అత్యుత్తమ విద్యా బోధనకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నాయని తెలిపారు. ఇంటికి వచ్చిన తర్వాత పిల్లల చదువుపై తల్లిదండ్రులు కొంత సమయం కేటాయించాలని సూచించారు. పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వారేం చదువుతున్నారో తల్లిదండ్రులు గమనించాలన్నారు. తద్వారా విద్యార్థులు చదువులో అత్యుత్తమంగా రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారనీ, కానీ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది యూకేజీ నుంచి ఒకటో తరగతికి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరో తరగతికి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరుపురాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఐదో తరగతి విద్యార్థులు అందరికీ పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ కృష్ణ, తిరుపతి, ప్రైమరీ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, నూరి ఇంచార్జ్ మమత, కృష్ణవేణి, ఏవో జ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదవాడి కడుపు నింపడానికై సన్నబియ్యం పథకం

**- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ టాప్.**
**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు.**



హుజురాబాద్ ఏప్రిల్ 03(తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్నబియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని, ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు.పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు.మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. బీజేపీ ఎంపీ లు ప్రభుత్వం పైన, సన్న బియ్యం పంపిణీ గురించి తప్పుడు మాటలు మానుకుని దమ్ముంటే బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాచనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఓరుగంటి రవీందర్ రావు, గుడిపాటి సత్యనారాయణ రెడ్డి, ఉమ్మడి సందీప్,కావటి తిరుపతి, జంగం నాగరాజు, బోలవేనా సంపత్, బోలవేనా సారయ్య, పర్లపల్లి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# గోరంటాల గ్రామంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ కొమ్మిరిశెట్టి విజయ తిరుపతి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గొరంటాల గ్రామంలో ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి ఆధ్వర్యంలో మొదట ప్రజా పాలన పేదలకు సన్న బియ్యం కార్యక్రమన్ని ప్రారంభించారు అనంతరం 40 లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మాణము లో భాగంగా 20 లక్షల పనులు పూర్తికాగా మిగతా 20 లక్షలు గురువారం రోజున భూమి పూజ చేశారు వీటితో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి 23 వేల రూపాయల చెక్కు పంపిణీ చేశారు గంభీరావుపేట తాహసిల్దార్ జన్మదిన సందర్భంగా గోరింటాలలోని శ్రీ సాయిబాబా మందిరంలో ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనను గ్రామస్తులతో కలసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమాలను ఉద్దేశించి చైర్మన్ విజయ తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కళ్ళల్లో ఆనందం నింపడం కోసం పనిచేస్తుందని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి తాగ్ సిల్దార్ మారుతి రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్ర రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు అంజగౌడ్ పాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి రేషన్ డీలర్ శ్రీమతి యెర్రం అనిత తోపాటు కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు

# రేషన్ దుకాణాలలో స్టాక్ వివరాల పట్టికను విధిగా ప్రదర్శించాలి





**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 చౌక ధరల దుకాణాలలో స్టాక్ వివరాలతో కూడిన పట్టికను విధిగా ప్రదర్శించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. గురువారం ఆయన వర్ని మండలం జలాల్పూర్ గ్రామంలోని 8 వ నెంబర్ రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. మొత్తం ఎన్ని కుటుంబాలు ఆహార భద్రతా కార్డులు కలిగి ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాల గురించి రేషన్ డీలర్ కాశీరాంను ప్రశ్నించి, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రేషన్ షాపులోని బియ్యం నిల్వలు, వాటి నాణ్యతను పరిశీలించారు. స్టాక్ వివరాల పట్టిక కనిపించకపోవడంతో కలెక్టర్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద కుటుంబాల వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న నేపథ్యంలో పారదర్శకత కోసం రేషన్ దుకాణాలలో తప్పనిసరిగా స్టాక్ వివరాల పట్టికను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులలో విధిగా దీనిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న డీఎస్ఓ అరవింద్ రెడ్డిని ఆదేశించారు. ఆయా షాపులకు ఎంత పరిమాణంలో బియ్యం నిల్వలు కేటాయించబడినాయి, ఎంత మంది కార్డులు కలిగి ఉన్నారు, ఎంత మందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకనూ ఎంత పరిమాణంలో బియ్యం స్టాక్ మిగిలి ఉంది తదితర అన్ని వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు, అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.

# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్...

**- ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు**
**- మార్పు రాకపోతే పీడి యాక్టులు**
**- సత్ప్రవర్తనతో జీవిస్తే రౌడీ షీట్ ఎత్తివేస్తాం**
**- పెద్దపల్లి డిసిపి కరుణాకర్**



గోదావరిఖని: ఏప్రిల్ 3 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషనులో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిసిపి కరుణాకర్ హాజరై రౌడీ షీటర్లకు పలు సూచనలు, వార్నింగ్ ఇచ్చారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్పు రాకపోతే పీడి యాక్టులు పెడతామన్నారు. హత్య కేసుల్లో నిందితులుగా ఉండి తరచూ దాడులు, బెదిరింపులు, భూకబ్జాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి మాత్రం తీవ్ర స్థాయిలో కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగినా, బెదిరింపులకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో జీవిస్తే రౌడీ షీట్ ఎత్తివేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వన్ టౌన్ అదనపు సీఐ రవీందర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరగడం లేదు

**- జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే..**



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే హనుమాన్ సిందే డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్నందున రైతులు జొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కందులు పెసలు శనగలు జొన్నలు కొనుగోలు చేశామని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరుగుతుంది గాని న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అంటే టిఆర్ఎస్ స్పష్టం చేశారు. జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జొన్న రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వాసవి రమేష్, సీనియర్ నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి ప్రతాపరెడ్డి, నర్సా గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అట్లా మెసేజ్ సెల్ అధ్యక్షుడు రాజు నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్ట





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 వర్ని మండలం జాకోరా, జలాల్పూర్ గ్రామాలలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు, ట్రక్ షీట్స్ వచ్చాయా, బిల్ టాగ్ అయ్యిందా, కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. గత ఏడాది ఇదే సీజన్ లో ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, ఈసారి రైతులు ఎన్ని బస్తాల ధాన్యం తరలించేందుకు అవకాశం ఉంది అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుండి వివరాలు సేకరించారు. కొనుగోలు కేంద్రాలకు కాకుండా రైతులు ఎవరైనా ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారా? అని కలెక్టర్ ప్రశ్నించగా, అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉండడంతో కొంతమంది రైతులు ధాన్యం తడిచిపోతుందనే ఉద్దేశ్యంతో పచ్చి ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని, అత్యధిక మంది కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తెస్తున్నారని స్థానిక అధికారులు సమాధానం ఇచ్చారు. తేమ కొలిచే యంత్రం ద్వారా ధాన్యం తేమ శాతాన్ని, క్యాలిపర్ సహాయంతో ధాన్యం నిర్ణీత కొలతలతో కూడి ఉన్నదా లేదా అని స్వయంగా పరిశీలించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా, సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, అన్ని కేంద్రాలకు అవసరమైన మేర తూకం యంత్రాలను సమకూర్చాలని, గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వలను వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించేందుకు సకాలంలో లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని అన్నారు. తరుగు, కోతలు వంటి వాటికి ఆస్కారం లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. కాగా, రోడ్లపై పెద్ద ఎత్తున ధాన్యం ఆరబెట్టడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం, కుప్పలుగా చేసి నిలువ ఉంచడం వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఖాళీ స్థలాలు, మైదాన ప్రాంతాలలో ధాన్యం ఆరబెట్టుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఒకవేళ ఖాళీ స్థలాలు అందుబాటులో లేని పక్షంలో, ధాన్యం కోతలు పూర్తయిన వరి చేలను ధాన్యం ఆరబెట్టుకునేందుకు వినియోగించుకునేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గౌరారం తండాలో సన్న బియ్యం పంపిణీ...



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:పిట్లం మండలం గౌరారం తాండ గ్రామంలోని రేషన్ దుకాణంలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని,ఇది ఎంతో శుభ పరిమాణం అని అన్నారు.ఎవరు చేయని సాహసోపేత నిర్ణయం తీసుకొని నిరుపేద ప్రజల గుండెల్లో నిలిచారని కొనియాడారు.ఈ పథకం చిరకాలంగా కొనసాగుతున్న ఎవరు కూడా ఈ పథకాన్ని రద్దు చేసే సాహసం చేయరని ఈ పథకం ద్వారా నిరుపేదలైన రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు సింగ్,నరేందర్ సింగ్,మహేష్ గుప్తా,రేషన్ డీలర్ గోవింద్,రామ్ శంకర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బార్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-3జిల్లాలో4 బార్ల పునరుద్ధరింపబడని స్థానంలో 4 బార్లు (నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో-3, ఆర్మూర్ మున్సిపాలిటీ లో-1) ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.మల్లారెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తగిన ధ్రువ పత్రాలతో సుభాష్ నగర్ లోని ఎక్సైజ్ సూపరింటెండ్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. నిర్ణీత నమూనాలో నింపిన దరఖాస్తు ఫారం, రూ.లక్ష ఛాలన్ (నాన్ రిఫెండెబుల్), ఆధార్ లేదా పాన్ కార్డుతో సెల్ఫ్ డిక్లరేషన్, మూడు పాస్ పోర్టు సైజు ఫోటోలు. 26.04.2025 సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తు చేసుకొవచ్చున్నారు. 29.04.2025 ఉదయం 11.00 గంటలకు సుభాష్ నగర్ లోని తమ కార్యాలయంలో కలెక్టర్ డ్రా



తీస్తారని వెల్లడించారు. సందేహాల నివృత్తి కోసం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# జైబాపు.. జైభీమ్..జై సంవిధాన్.. కార్యక్రమం

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్2.కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తయ్యబ్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోటగిరి మండల ప్రోగ్రాం ఇన్చార్జ్ కోర్డినేటర్ జావిద్ విక్రమ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ... బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తు తమ ఆధీనంలోనికి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తుందని ప్రజలకు తెలిపారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పైన ఉందన్నారు. అందుకుగాను రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.. శాంతి సిద్ధాంతాలను అవలంబించిన మహాత్ముని స్మరించుకుందామన్నారు.. రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచంలోని ఎక్కడలేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆలోచనను కాపాడుకుందాం అని గ్రామస్తులకు తెలిపారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ విధానాలతో ఉద్యమిద్దాం అన్నారు. గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ ఈ



కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు సహకార సంఘ చైర్మన్ కూచి సిద్దూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షహీద్ హుస్సేన్ డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ మాజీ ఏంపిటిసి సలీం జిల్లా మైనార్టీ కార్యదర్శి వహీద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.కే. ఖాదర్ బోనిగే గంగాధర్ బర్ల గంగారాం భూమయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో మారుమోగిన రామనామం





## - హనుమాన్ స్వాముల మండల బిక్ష

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3.కోటగిరి మండల కేంద్రలోని రామనామం మార్మోగింది. కోటగిరి హనుమాన్ మాల దారులు మండల బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల హనుమాన్ దీక్ష పరులు పెద్ద ఎత్తున హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోనీ ప్రధాన వీధుల గుండా పల్లకి ఊరేగించారు. డీజే చప్పులతో రామనామం పాటలతో గ్రామం మారుమోగింది. తదనంతరం దీక్షపరులకు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో తేల్ల రవికుమార్ వేముల నవీన్ కప్ప సంతోష్ తెల్ల చిన్న అరవింద్ డాన్ శీను హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల అభివృద్ధికి కృషి..

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 3(తెలంగాణ పత్రిక):సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులను, మహిళలను ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు.గురువారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని సహకార సంఘం నూతన కార్యాలయం,వాణిజ్య దుకాణాల సముదాయాలను ప్రారంభించారు.గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు.సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక,దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు,పురుగుమందులు అందచేయడమే కాక రైతులు తమ పంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల రూ.లు బడ్జెట్ కేటాయిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు.సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు.రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం



చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సహకార సంఘం అధ్యక్షులు రమేష్ రెడ్డి,సోసైటీ అధ్యక్షులు సదాశివరెడ్డి,ఉపాధ్యక్షులు పశుపతి, మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు లింగాగౌడ్,సిడిసి చైర్మన్ ఈర్షద్దుదిన్,ఏంఏసీ వైస్ చైర్మన్ రాజారెడ్డి,సీఈఓ బైరయ్య, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య జన్మదిన వేడుకలు

## -కురుమ సంఘం ఆధ్వర్యంలో

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్3 పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 98వ. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో అతిపెద్ద భూస్వాములకు వ్యతిరేకంగా దొడ్డి కొమరయ్య పోరాటాలు చేశారని కొనియాడారు . తెలంగాణ సాయుధ పోరాట రైతు తొలి అమరుడుగా కొమరయ్య నిల్చారన్నారు. ఉస్మాన్ అలీ ఖాన్ కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతు సాయుధ పోరాటానికి మొదటి అమరుడిగా దొడ్డి కొమరయ్య నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం



అధ్యక్షులు బీర్ల వెంకటేష్ మేత్రి నాగేష్ బిర్లా సాయిలు కేశవ్ వీరేశం నాగేష్ దండే మల్లేష్ నాగేష్ ఏఎంసి డైరెక్టర్ శ్రీకాంత్ గణేష్ పటేల్ బీమయ్య కురుమ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

## - ఏప్రిల్ 30 వరకు చెల్లింపులకు అవకాశం
## - సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణ, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మార్చి 31వ తేదీ నాటితో ఈ గడువు ముగియగా, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందని అన్నారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని సూచించారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఏప్రిల్ 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము



చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని కలెక్టర్ వెల్లడించారు. వివిధ కారణాల వల్ల రెగ్యులరైజేషన్ చేసుకోలేకపోయిన వారి కోసం మరో అవకాశం కల్పిస్తూ రాయితీ సదుపాయం గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించిందని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ సూచించారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం పొడిగించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# నందిపేట్ మండలం వన్నెల్ గ్రామంలో కోపరేటివ్ బ్యాంక్ భవనాన్ని ప్రారంభించారు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3కుద్వాన్పూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోదాం ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వారధిగా సహకార సంఘాలు, కోపరేటివ్ బ్యాంకులో ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని, సబ్సిడీ రుణాలు, యంత్రాలు వంటివి సహకార సంఘాల ద్వారా మాత్రమే నిజమైన లబ్ధిదారులకు వస్తున్నాయని రైతులకు అందుబాటులో ఉన్న ఏకైక సంస్థ ఈ సహకార సంఘాలు మాత్రమే అని ఇతర పంటలను కొనుగోలు చేయడం సహకార సంఘాల ద్వారా మాత్రమే తొందరగా అవుతున్నాయని ఎల్లపుడు రైతులు నిజాయితీగా ఉంటారు కానీ పాలకులు ఉండటం లేదు అని నందిపేట్ మండల కేంద్రంలో కూడా సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెడ్ చైర్మన్ మార



గంగారెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంట రమేశ్ రెడ్డి, కుద్వాన్పూర్ సహకార సంఘ చైర్మన్ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందజేస్తున్నాం

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని చౌక ధార దుకాణాల ద్వారా అందజేస్తున్నామని గురువారం కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో చౌక ధార దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 47% సన్నబియ్యాన్ని పంపిణీ చేశామని, రామారెడ్డి లో 70% పంపిణీ పూర్తయిందని తెలిపారు. లబ్దదారులతో నేరుగా మాట్లాడామని, సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రేషన్ షాపులో నాణ్యత, తూకంలో వ్యత్యాసం ఉంటే వెంటనే సివిల్ సప్లై అధికారులను సంప్రదించాలని



ప్రజలకు ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, డిపిఓ మురళి, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎమ్మార్వో ఉమలత, ఎంపీడీవో తిరుపతి, ఆర్ ఐ రవి కాంత్, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజుకు ఘన నివాళులు అర్పించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-3 నిజామాబాద్ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా నాందేవాడ శివాజీ చౌక్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతుహిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ రక్షణ కోసం మొఘలులను ఎదిరించి, హిందూ స్వరాజ్య స్థాపనకు తన ప్రాణాలను అర్పించారని అన్నారు.శివాజీ మహారాజ్ వీరత్వానికి తల్లి జిజియా బాయ్ గొప్ప స్ఫూర్తి, చిన్నతనం నుంచే ఆయనను శత్రువులను ఎదిరించేలా తీర్చిదిద్దారని కొనియాడారు.మొఘలుల కాలంలో హిందువులను బానిసలుగా చేసి, మత మార్పిడులు బలవంతంగా జరిగించిన రోజుల్లో శివాజీ మహారాజ్ 17వ ఏటనే కత్తి చేతపట్టి జై భవాని అంటూ మొఘలులపై తిరుగుబాటు చేశారన్నారు.నేటి యువత అక్బర్, బాబర్, ఔరంగా జేబు, మొఘల్ చరిత్ర కంటే, ఛత్రపతి శివాజీ, వీరసావర్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి మహానుభావుల చరిత్ర తెలుసుకోవాలన్నారు.హిందూ యువత మేల్కొని హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.2048 నాటికీ హిందూ దేశంగా మార్చడానికి ప్రతి హిందూ యువకుడు ప్రతిజ్ఞ చేయాలి, ఛత్రపతి శివాజీ మహారాజ్ మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.లవ్ జిహాద్,



హిందూ మతాన్ని టార్గెట్ చేసే కుట్రలను గుర్తించి, ప్రతి హిందువు తన ధర్మాన్ని పరిరక్షించాలన్నారస్వామి వివేకానంద చెప్పినట్టు "ఉక్కు నరాలు, ఇనుప ఖండరాలు, వజ్ర సంకల్పం" కలిగిన యువతనే భవిష్యత్తు భారతదేశాన్ని నిర్మించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు ఎర్రం సుదీర్, మాస్టర్ శంకర్, సంజయ్ పురోహిత్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి ఆర్థిక సాయం

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పిట్లం మండల కేంద్రంలో బుడగజంగా కాలనీ చెందిన మిరియాల చిరంజీవి కుమారుని అరవింద్ (12 ) చిన్నవయసులో రెండు కిడ్నీ లు చెడిపోవడంతో మెరుగన్న వైద్యం కొరకు హైదరాబాదు లో లక్షల్లో ఖర్చవుతుందని డాక్టర్ సూచించడం రెక్కాడితే గాని గాని డొక్కాలని బీద పరిస్థితి అప్పన్న హస్తం కొరకు సహాయం కొరకు ఎదురు చూస్తుండగా చికిత్స పొందుతున్నా బాలుని వైద్య ఖర్చులకు పిట్లం మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ మరియు జక్కాపూర్ గ్రామవాసి జ్ఞానేశ్వర్ రెడ్డి తరపున పదివేల ఆర్థిక సహాయాన్ని సభ్యుల ద్వారా బాలుని తల్లి మిరియాల పుష్పలతకు అందజేశారు కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు కుమ్మరి హనుమంతరావు సభ్యులు గుర్రపు రమేష్



,లోక సంతోష్ దన్నారం సంతోష్, ఆకుల లక్ష్మణ్, బొడ్ల శ్రీధర్, తదితరులు ఉన్నారు

# పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోళ్ళు కార్యాక్రమం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 నిజామాబాద్ పోలీస్ శాఖలో మార్చ్ 31న "పదవి విరమణ" చేయడం జరిగిన నేపద్యంలోని వారి వివరాలుమార్చ్ నెలలో పదవి విరమణ చేసిన సిబ్బందికె. రాఘవేంధర్ రావ్, ఎ.ఎస్.ఐ, టౌన్ 4 పోలీస్ స్టేషన్ పోలీస్ శాఖలో (43) సంllల సర్వీసుపూర్తి చేసి " పదవి విరమణ" పొందినారు.వీరి " పదవి విరమణ" వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది. వీరికి శాలువలతో సత్కరించి" పదవి విరమణ శు భాకాంక్షలు సర్టిఫికేటు(జ్ఞాపికలతో) ఘనంగా సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. మాట్లా డుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటిరిమార్కు లేకుండాపదవి విరమణ చేయడం ఎంతో గోప్పవిషయమని ప్రతీ ప్రభుత్వ ఉ ద్యోగికిపదవి విరమణ తప్పక ఉంటుందని, మీరు డిపార్ట్మెంట్ కు



చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు మరియు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని



ఆకాంక్షించారు.ఈ వీడ్కోళ్లు సందర్భంగా పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్ రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ షకీల్ పాషా మరియు వారికుటుంబ సభ్యులు హజరుకావడం జరిగింది.

# గ్రామ పాలనాధికార్ల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం



**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 గ్రామ పాలనాధికారులుగా పని చేయడానికి ఆసక్తి కలిగిన మాజీ వీఆర్ఓలు/ వీఆర్ఎలు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ నెల 16వ తేదీ లోపు గూగుల్ ఫామ్ (%ట్ట్రజూం://టశీతీఎం.ప్రశ్రీవ/ూూ3ూ8తీ9జు2ణశీశీఓ9=ఎ%7) నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. స్వయంగా సంతకం చేసిన కాపీని కలెక్టర్ కార్యాలయం(సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం)లో సమర్పించాలని అన్నారు. పని స్వభావం, నియమ నిబంధనలతో పాటు ఇతర వివరాల కోసం %ట్ట్రజూం://ఎఎశ్రీఖ్.వశ్రీఖుఅస్త్రుఖు.ప్రశీజ.అఅ% వెబ్సైట్ ను సందర్శించవచ్చని కలెక్టర్ సూచించారు. ఆసక్తి గల మాజీ వీఆర్ఓలు/ వీఆర్ఎలు నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య...

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , ఏప్రిల్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కొమురయ్య జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో గురువారం దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, బానిస బంధాల నుంచి , వెట్టి చాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.నైజాం కుట్రలతో చిందిన దొడ్డి కొమ రయ్య రక్తంతో తెలంగాణ రక్త సిక్తమైందని, బాంచెన్ దొర కాల్ మొక్తా అంటూ దొర పెత్తనంలో నలిగిన వాళ్లను బందూకులు చెత బట్టి పోరాడే దిశగా నడిపించిన ధీరుడు కొమురయ్య అని కొనియాడారు.దాష్టికాలను భరించలేక..నిజాం పాలన సమయంలో నల్గొండ జిల్లాలో భాగంగా ఉన్న కడివెండిలో పేదలు, సామాన్యుల బతుకులు, భూమి, పంట, పశువులు, పారే నీళ్లపైనా జనాలకు హక్కులు ఉండేవి కావు. పటేల్, పట్వారీల దుర్మార్గాలతో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటాలకు కడవెండిలో నిజాం నిరంకుశ పాలనను వ్యతిరెకిస్తూ దాష్టికాలకు స్వస్తి పలికేందుకు పీడిత ప్రజలు ఎర్ర జెండా నీడలో పోరు బాట పట్టారు. భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం.. ఆనాడు కడవెండి లో అంకురార్పణ జరిగిన పోరాట చరిత్ర ప్రపంచంలోని పీడిత ప్రజల్లో ఉద్యమ స్పూర్తిని రగిల్చింది. 19 సంవత్సరాల వయసులో 1946 జూలై 4 న గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ఆంధ్ర మహాసభకు జై అంటూ నినాదాలు చేసే క్రమం లో కాల్పులు జరిపిన క్రమం లో ముందు వరుసలో ఉన్న కొమురయ్య పొట్టలో బుల్లెట్లు దుసుకెళ్లాడంతో ఆ మహనీయుడు నేలకొరిగాడు.తెలంగాణకు స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్పూర్తిని రగిలించిన దొడ్డి కొమురయ్య.దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమానికి స్పూర్తిగా నిలిచిందన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) విక్టర్ , అడిషనల్ కలెక్టర్ చందర్



నాయక్ , వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని స్రవంతి గారు, సహాయ వెనుక బడిన అభివృద్ధి అధికారి చక్రధర్ గారు మరియు %ఎశీర్వశ్రీ షవశ్రీఝుతీవ శీటటఱఎవతీం% నరేష్, పవన్, స్వప్న, సునీత, రాజేశ్వర్ మిగతా ఆఫీస్ సిబ్బంది గొల్ల కురుమలు సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న దోమకొండ పశువైద్య శాల ప్రాంగణం




కామారెడ్డి, ఏప్రిల్ 03,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గురువారం కురిసిన వర్షానికి మండల కేంద్రంలోని పశు వైద్య శాల ప్రాంగణంలో వర్షపు నిరు నిలిచి చెరువుని తలపిస్తుంది. కొంత సమయం కురిసిన అకాల వర్షానికే వైద్య శాల ప్రాంగణం చుట్టూ అడుగు వేయలేనంత వర్షపు నీరు నిలుస్తే , వర్షాకాలంలో ఏ విధంగా ఉంటుందో ఈ పశు వైద్యశాల ఊహించుకోవచ్చు మాటలు సరిపోవు వర్ణించడానికి వైద్య శాల కోసం అని ప్రజలు అంటున్నారు. ఇలాంటి వైద్య శాలకు ఏ విధమైన సేవ దొరుకుతుందని, డాక్టర్లు అందుబాటులో ఉండక , పరిసరాల పరిశుభ్రంగా ఉండక, వైద్యశాల మీద ఆశ కూడా పెట్టుకోలేకపోతున్నాం అని రైతులు , గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి వెంటనే శిధిలావస్థలో ఉన్న వైద్యశాలకు మరమత్తులు చేసి డాక్టర్లు ఉండేలా చూడాలని రైతులు, యువకులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే రేవంత్ రెడ్డి ఖబర్దార్

**- బీజేవైఎంజిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసిన బీజేవైఎం నాయకులు**

**- కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించడంలో విఫలం అయ్యింది**

కామారెడ్డి, ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధు జంతువులు, సామాన్య మానవులు బతకలేని స్థితిలు ఉన్నాయని బీజేవైఎం కామారెడ్డిజిల్లా అధ్యక్షులు నంది వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు చూపు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో జరుగుతున్న అన్యాయం వైపేనని, ఓవైపు విద్యార్థి



సంఘాలు, ప్రతివక్షా నేతలు యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడాని నిన్న జరిగిన చలో హెచ్ సి యు కార్యక్రమంలో బీజేవైఎం నాయకుల పట్ల పోలీస్ లు ప్రవర్తన విధానాని భారతీయ జనతా యువమోర్చా వ్యతిరేకించడం జరుగుతుంది. విశ్వవిద్యాలయం భూములను కాపాడుకోవాలి అదేవిధంగా పర్యావరణాన్ని మూగజీవాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే బహిర్గత క్షమాపణచెప్పాలి అని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు డిమాండ్ చేశారు.

# బీడీ కార్మికులకు ఏప్రిల్ నెల నుండికరువు బత్యం పెంపు

**- నూతన బీడీ కార్మికుల సంఘం కార్యదర్శి సత్యం**

కామారెడ్డి, ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బీడీ కంపెనీలలో పని చేస్తున్న ఏడు లక్షల కు పైగా గల బీడీ కార్మికులు కు ప్రభుత్వము ఏప్రిల్ మాసం నుండి 1000 బీడీలకు 10 రూపాయల 45 పైసలు పెంచడం జరిగింది. పెరిగిన కరువుబత్యం ఏప్రిల్ మాసం నుండి కార్మికులకు బీడీ కంపెనీల యజమానులు



చెల్లిస్తారు. అని తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సత్యం వివరించారు. గురువారం వివిధ బిడి కార్ కారణాలలో సత్యం కార్మికులను కలిసి కరుబత్యం పెరిగిన విషయం వారికి వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రతి సంవత్సరంకు ఒకసారి కరుబత్యం ను ప్రభుత్వం పెంచాలని చర్చలలో ఉన్నందున ఈ మేరకు ప్రతి సంవత్సరం ధరలకు అనుగుణంగా కార్మికులకు కరువు బత్యం లభిస్తుంది పెరిగిన ఈ కరువు భత్యం ఏప్రిల్ మాసం నుండి కార్మికులందరికీ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నెలసరి ఉ ద్యోగులకు 312 రూపాయలు, ప్యాకర్లకు 60 వేల బీడీలకు పది రూపాయ లు పెరిగిందని ఆయన వివరించారు. పెరిగిన కరువు భత్యం ఈ మాసం నుండి కార్మికులకు చెల్లించాలని లేనియెడిలా యజమాన్యాలపై తగిన చర్యలు తీసుకుంటామని ధర్నాలు ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

కామారెడ్డి, ఏప్రిల్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మూడో వార్డులో నిర్వహించారు. కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం శాబ్దిపూర్ కేసన్పల్లి ఇస్రోజివాడి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ భూమి వార్డులలో ఇంటింటికి తిరుగుతూ వారు ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరావు మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అంచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది అని వివరించారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంబేద్కర్ను అవమానిస్తూ రాజ్యాంగాన్ని కించపరిచేలా బిజెపి ఆర్ఎస్ఎస్ లు ఏ విధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు వివరించారు అంబేద్కర్ చిత్రపటం భారత రాజ్యాంగం ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశ మనుగడ సాధ్యమన్నారు కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందన్నారు కాపాడుకోవాలంటే మరోసారి గాంధీ మార్గంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ పేరుతో గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు కార్యక్రమంలో పాల్గొన్నారు నాయకులు, భువనే శ్రీనివాస్ ఆరంగుల అశోక్ రెడ్డి మార్కెట్ కమిటీ



చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్ మాజీ జెడ్పిటిసి నిమ్మమోహన్ రెడ్డి. సత్యం తదితర గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే ఇక జైలుకే..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్. ఆదేశాల ప్రకారము ట్రాఫిక్ పోలీస్ వారు ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీ చేసి సమయంలో (05) ఐదుగురు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టు పడగా వారి యొక్క వాహనాలు అదుపులో తీసుకొని, వారి యొక్క కుటుంబ సభ్యులను పిలిచి, ఏ.సి.పి ట్రాఫిక్ నిజామాబాద్ టి. నారాయణ, ఆధ్వర్యంలో మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్ ఎస్ హెచ్ ఓ, పి. ప్రసాద్ ,సమక్షంలో మైనర్లు మరియు వారి యొక్క తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి సదరు ఐదుగురు వాహన యజమానులకు జరిమానాలు విధించినైనది.ఇకముందు నుండి ఎవరైనా మైనర్లు వాహనము నడిపితే వాహన యజమానులపై కేసు నమోదు చేసి సంబంధిత న్యాయస్థానంలో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును,మరియు రూ.25 వేల వరకు జరిమానా కూడా విధించబడును.ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి లేనియెడల వారి యొక్క వాహనమును అదుపులో తీసుకొని ఆర్టిఏ కి వారి యొక్క లైసెన్సులను సస్పెండ్ గురించి పంపబడును.అలాగే డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన (15) మందికి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందర హాజరుపరచగా (10) మందికి రూ.14,500/- జరిమానా విధించి మిగిలిన ఐదుగురు అనగా (1). కామ్ లో వంశి,



(2) అబ్దుల్ సాజిద్, (3), రాథోడ్ ఈరమ్మన్, (4), మునిపల్లి ఉదయ్ కిరణ్, (5), అమూల్ జింకన్వాడు అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించనైనది.కావున నిజామాబాద్ నగర ప్రజలు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించగలరని గలరని మనవి, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

# అక్రమ ఔట్ సోర్సింగ్ నియామకాలను రద్దు చేయాలి

**- నేడు కలెక్టరేట్ ముట్టడి**

కామారెడ్డి, ఏప్రిల్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇటీవల నిబంధనల విరుద్ధంగా ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించిన ఉద్యోగులను వెంటనే తొలగించాలని,అక్రమాలకు పాల్పడిన వారి పైన క్రిమినల్ తీర్చమని నమోదు చేయాలని కోరుతూ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కుంభాల లక్ష్మణ్ యాదవ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ఇటీవలే కామారెడ్డి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జరిపిన నియామకాలు అక్రమమని,ఒక్కొక్క అభ్యర్థి నుండి లక్షల రూపాయల తీసుకుని ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని ఏ పాతిపదికన ఉద్యోగాలు ఇచ్చారో కూడా ఇప్పటివరకు తెలియజేయడం లేదని అన్నారు. అవినీతికి పాల్పడిన ఏజెన్సీ నిర్వాహకుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అర్హులైన వారందరికీ ఉద్యోగాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ అక్రమాలను నిరసిస్తూ రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరూ రావాలని పిలుపునిచ్చారు.

# మహనీయుల విగ్రహావిష్కరణ అభినందనీయం..

## -ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎస్సి కార్పొరేషన్ చైర్మెన్ ప్రితం



ఎల్లారెడ్డి, ఏప్రిల్3(తెలంగాణ పత్రిక ):దేశ ఔన్నత్యాన్ని చాటిన మహనీయులను స్మరిస్తూ విగ్రహాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంతో కలిసి మహనీయుల విగ్రహాన్ని ఆవిష్కరించారు.మొదటగా మండల కేంద్రంలో నంది విగ్రహం నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.....మహనీయుల ఆశయ సాధనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు.మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు.మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం చదువుతోనే సాధ్యపడుతుందన్నారు.ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి సామాజిక ఉద్యమకారులు మహాత్మా జ్యోతిరావుపూలే అని, మహిళలను విద్యా వంతులుగా తీర్చిదిద్దేందుకు తన భార్యను ఉపాధ్యాయురాలుగా తీర్చిన ఘనత పూలేదేనని వారు కొనియాడారు.జ్యోతిభాపూలేని గురువులుగా ప్రకటించుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్య,రిజర్వేషన్లు మరియు మహిళల హక్కులకు సంబంధించిన అన్నింటిని రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు.మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆ స్ఫూర్తితో ప్రతి బహుజన బిడ్డలు, విద్యార్థులు ముందుకు వెళ్లాలని వారు సూచించారు.మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం చదువుతోనే సాధ్యపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖవక్త ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ కాశీం,ఏఎంసి చైర్మెన్ సంగ్యానాయక్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు భాగయ్య,మేడ్చల్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు పత్తికుమార్,సీడీసి చైర్మెన్ ఇర్షాద్,ఏఎంసి వైస్ చైర్మెన్ రాజిరెడ్డి,మాజీ వైస్ చైర్మెన్ రాజేందర్,సంపత్ గౌడ్,సురేందర్ రాథోడ్, అన్వేష్ గౌడ్,సదక్ అలీ, గణేష్ నాయక్,రాజయ్య,నాగేశ్వర్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# విలేకరులతో చిట్ చాట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ విలేఖరులతో ఆయన నివాసంలో చిట్ చాట్ కార్యక్రమం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలలో గెలిచిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధి పనులలో భాగంగా హైదరాబాదులో అధిక సమయం కేటాయించాల్సి వచ్చిందని తెలిపారు. ఇన్ని నెలల పాలనలలో అవినీతికి ఆమడ దూరంలో ఉన్నానని గతంలో నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలైన రౌడీయిజం, గంజాయి చాలా వరకు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. త్వరలో ప్రజల తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి నుండి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మూర్ లో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గడచిన ఏడాదిన్నర పాలనలో అభివృద్ధి చేసిన కార్యక్రమాలను వివరించడం జరిగింది. నియోజకవర్గంలో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి పలువురు విలేకరులు సలహాలు సూచనలు అందించారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులకు జైలు శిక్షా మరియు 10 మందికి జరిమానా

**- పోలీస్ కమిషనర్ వెల్లడి.**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-3 నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 15 మందికి ట్రాఫిక్ ఏ.సి.పి టి.నారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ తేదీ: 03.04.2025 నాడు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ముందర హాజరుపరచగా 10 మందికి 14,500 /- రూపాయలు జరిమానా విధించి మరో ఐదుగురు వ్యక్తులు

1. కామ్ లే వంశీ, తండ్రి: మల్లారి, నివాసము: దుబ్బ
2. అబ్దుల్ సాజిద్ ,తండ్రి: సత్తార్, నివాసం: పవన్ నగర్.
3. రాథోడ్ ఇరమ్మన్, తండ్రి: హరిచంద్ర, నివాసం:చౌకన్పల్లి కాంగ్టి.
4. మునిపల్లి ఉదయ్ కిరణ్, తండ్రి : చిన్న సాయిలు నివాసము: న్యాల్కల్.
5. అమూల్ జింకన్వాడు, తండ్రి: ఉత్తమరావు, నివాసం: ముఖేడ్ .


అను వ్యక్తులకు రెండు రోజుల జైలుశిక్ష విధించడం జరిగింది.

# గంగపుత్ర సంఘ కులంలో 10 కుటుంబాల బహిష్కరణ





నిర్మల్ ( ఆర్ సి ) ఏప్రిల్ 3 ( తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బుధవారం రోజు గంగపుత్ర సంఘ కులస్తులు 10 కుటుంబాలు తమ భార్య భర్త పిల్లలతో వచ్చి ధర్నా చేశారుజిల్లా అదనపు కలెక్టర్ ముందు తమ బాధను వెల్లబోసుకున్నారు దానికి వెంటనే అదనపు కలెక్టర్ స్పందించి వారి స్థానిక ఎమ్మార్వో కి ఫోన్లో సంభాషణ జరిపి విషయం గురించి చర్చించి వారికి తగు న్యాయం చేయాలని ఆదేశాలు పంపారు తర్వాత పది బాధిత కుటుంబాలు సంబంధిత ఎమ్మార్వో కార్యాలయానికి అనగా లక్ష్మణ చందా మండలం కేంద్రానికి వచ్చి ఎమ్మార్వో కి తమ బాధని చెప్పారు ఎమ్మార్వో కూడా స్పందించి వారి గ్రామపంచాయతీ అధికారితో చర్చించి వెంటనే తగు చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని ఎమ్మార్వో భరోసా ఇచ్చారు

# ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు



తెలంగాణ పత్రిక నిర్మల్ ఆర్సీ ఏప్రిల్ 02:- చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మణ చందా మండల కేంద్రంలో గురువారం శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ఓసా రాజేశ్వర్, అట్ల రాంరెడ్డి లు మాట్లాడుతూ ఆనాటి కాలంలోనే తన ప్రజల కోసం స్వేచ్ఛ స్వాతంత్ర వాయువులను అందించాలనే ఆశయంతో పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సిరాజుద్దీన్, కల్లెడ భూమన్న, మాజీ సర్పంచ్ నారాయణ, ప్రతాప్ రెడ్డి, రంజిత్, దినేష్, నాగేష్, సమ్మెట రవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం స్కీం ఆన్లైన్ అప్లికేషన్ ఇంటర్నెట్ సర్వర్ ఇబ్బందులు




నిర్మల్ ( ఆర్ సి ) ఏప్రిల్ 3లక్ష్మణచందా మండల కేంద్రంలో ఆన్లైన్ సెంటర్లలో రాజీవ్ యువ వికాసం పథకం కొరకై దరఖాస్తు చేసుకునేవారు సాంకేతిక లోపాల వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు కావున అధికారులు ఆ యొక్క సాంకేతిక లోపాల సర్వర్ ఇబ్బందులని సరిచేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన శిఖర పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆడే గజేందర్

**- ఆలయ అభివృద్ధికి కొరకు 5 లక్షలు రూపాయలతో షెడ్ నియమిస్తాను.**

**- భక్తుల సౌకర్యం కొరకు బోర్ వేయిస్తా - ఆడే గజేందర్**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 03:-బోథ్,నేరడిగొండ మండలంలోని శంక్రపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన %d% శిఖర పూజ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో (శ్రీశ్రీలింబామహారాజ్) సురేష్ మహారాజ్ గార్ల తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆడే గజేందర్ ను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు ఆయన మాట్లాడుతూ ఆలయానికి (షెడ్) నిర్మాణ%శీ% కోసం 05 లక్షల రూపాయలతో అలాగే నీటి సౌకర్యం కోసం బోర్ వేస్తాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు ఉన్నారు.

# అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు...



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 03:-బోథ్ నియోజకవర్గం లోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డులో గల సమస్యలు అలాగే అమాలీల సమస్యల అతిత్వరలో పరిష్కరించాలని, జొన్నలు కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చ్కెర్మన్ బోడ్డు గంగారెడ్డి, జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, మరియు ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాడే ఉత్తం ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్ కలెక్టర్ గారిని కలిసి చర్చించడం జరిగింది.కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమస్యలు మరియు జొన్నల కొనుగోలు కేంద్రాలు అతి త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# బెల్ట్ షాపులపై పోలీసుల ఉక్కు పాదం..

## - 2 టౌన్ పీఎస్లో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సీసీఎస్ ఇన్స్పెక్టర్ పి.చంద్రశేఖర్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 03:-ఆదిలాబాద్ పట్టణం కేంద్రం లోని సుందరయ్య నగర్ లోని శ్రీరామ్ కాలనీలో బెల్ట్ షాపులపై తనిఖీ నిర్వహించారు.అందులో నలుగురు వ్యక్తులు అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయాలు చేసినందుకు వారిపై 2 టౌన్ పీఎస్లో కేసు నమోదు చేసినట్లు సీసీఎస్ ఇన్స్పెక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు.నాలుగు దుకాణాల్లో పట్టుబడ్డ మద్యం విలువ దాదాపు రూ.15,370 ఉందని పేర్కొన్నారు.

# ఆడే గజేందర్ ని కలిసిన కోకస్ మన్నూర్ మున్నూరుకాపు సంఘ సభ్యులు





## - సంఘ భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం తోపాటు హైమాస్ లైట్ ఏర్పాటు చేస్తానన్న.. ఆడే గజేందర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 03:-బోథ్,నేరడిగొండ మండలం లోని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ తన క్యాంప్ కార్యాలయంలో ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోపుల శివ కుమార్ ఆధ్వ ర్యంలో కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన మున్నూ రు కాపు సంఘం నూతన కార్యవర్గం కమిటీ సభ్యులు అడే గజేందర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కమిటీ సభ్యులను కూడా శాలువాలతో ఇంచార్జి ఆడే గజేందర్ సన్మానించారు. అనంతరం మున్నూరు కాపు సంఘం భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఆడే గజేందర్ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రహరీ గోడ నిర్మాణంకు తన వంతు కృషి తప్పకుండా చేస్తానని, త్వరలోనే ఎస్.డీ.ఎఫ్. నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, ఈ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణంకు తానే ముందుండి భూమి పూజ చేసి పనులను ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. అదే రోజు హైమాస్ లైట్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. గ్రామ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కాండ్లి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవీందర్, కోశాధికారి నరాల రాజేశ్వర్, సలహా సభ్యులు గోపుల సత్యనారాయణ, కాండ్లి గణేశ్, కాగితపు నారాయణ, బలుగురి చిన్న గంగయ్య, నరాల శిరీష్, బలుగురి పెద్ద గంగయ్య, సిద్గిరి దత్తు, కాగితపు నారాయణ పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మరువలేనిది

**-అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03:- గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధ్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముఖ్య భూమిక చేశాడని గుర్తు చేశారు. ఇటువంటి గొప్ప త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడడం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప అభినందనీయమని పోరాట గాథలు భవిష్యత్తు తరాలు తెలుసుకుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, పలు కుల సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను స్మరించుకోవడం-రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన బాధ్యత



**-నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03:- కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతీ వ్యక్తిపై ఉందన్నారు. అందుకే ప్రజలను జాగృతం చేసేందుకు ప్రతీ గ్రామం, వార్డులో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, ఖానాపూర్ నియోజకవర్గ జై బాపు ,జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ ఇన్ ఛార్జ్ రామ్ భూపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అప్పాల గణేష్, నిర్మల్ కార్యక్రమ ఇన్ ఛార్జ్ రాజురా సత్యం, సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఎంబడి రాజేశ్వర్,కౌన్సిలర్లు నల్లూరి పోశెట్టి,దర్శనం సాయన్న ,నేరెళ్ల వేణు,ఎస్పీ రాజు ,సాయిండ్ల శ్రీధర్,కత్తి నరేందర్ ,గంగోని బురాజ్,కొండ శ్రీనివాస్ ,గంగోని బురాజ్,వాజీద్ ఖాన్, జునైద్ మెమన్ , అర్షద్,చిరంజీవి ,నర్సారెడ్డి ,నరేందర్,ఎంబడి రాకేష్ ,సభ కలీం,నాయకులు గాజుల రవికుమార్, గడ్డింటి ప్రశాంత్ ,గుల్లె రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్యలను పరిష్కరించాలి

**- అధికారులంతా క్షేత్రస్థాయిలో పని చేయాలి**
**- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి**
**- పనుల విషయంలో జాప్యం వహిస్తే సహించేది లేదు :**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 03:-బోథ్,నియోజకవర్గం లోని ఉట్నూర్,ఇంద్రవెల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ఉట్నూర్ మండలం లోని పలు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సి భవనంలో ఇంద్రవెల్లి,ఉట్నూర్ మండల తహసీల్దార్,ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ శాఖ,విద్యుత్ శాఖ,మిషన్ భగీరథ, పంచాయతీ కార్యదర్శులు,అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.గ్రామాలలో త్రాగునీటి,విద్యుత్,ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ,నూతన రేషన్ కార్డులు,రోడ్లు పనులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలని,దళారుల హస్తం పకడ్బందిగా చర్యలు చేపట్టాలని అన్నారు.పలు చోట్ల ఇంటిపై విద్యుత్ తీగలు ఉన్నాయని,వాటిని తొలిగించి మరో చోటికి మార్చాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను సుందరంగా తీర్చదిద్దడానికి అభివృద్ధి పనులను చేపడుతోందని,పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,జాప్యం వహిస్తే సహించేది లేదనీ హెచ్చరించారు.ఫ్లోరైడ్ ఉన్న గ్రామాల్లో మంచి నీటిని అందించాలని సూచించారు.అన్ని గ్రామాల్లోని నీటిని సేకరించి తన వద్ద ఇవ్వాలని ఆ నీటిని పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలుగుతూ.విద్యుత్ ను పొదుపుగా వాడాలని అన్నారు.వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ



చేస్తోందని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి,ఉట్నూర్ మండలాల తహసిల్దార్, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, మిషన్ భగీరథ డిఈ, ఏఈ,విద్యుత్ శాఖ డిఈ,ఏఈ, జేఈ,పంచాయతీ కార్యదర్శులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు,

# రుణ మాఫీ కాలే - రైతు భరోసా రాకపోయే...

బోథ్,ఏప్రిల్ 3,తెలంగాణ పత్రికబోథ్ మండల కేంద్రంలో రైతు స్వరాజ వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతుగత ఖరీఫ్ లో వేయవలసిన పంట పెట్టుబడి ఆర్థిక సహాయం అందక, ఈ యాసంగి పంటలో కూడా రైతు భరోసా నిధుల జమ కాకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురి అయినా సందర్భాలు కోకొల్లలని అన్నారు. మన ఆదిలాబాద్ జిల్లాలోని మొత్తం రైతుల సంఖ్య 1,63,359 మందిలో, ప్రస్తుతం రైతు భరోసా కేవలం ఒక ఎకరం ఉన్న -11,397రెండు ఎకారులున్న రైతులు -30,199మూడు ఎకరాలున్న రైతులు -36,514నాలుగు ఎకరాలున్న -22,261 నాల్గు ఎకరాల వరకు ఉన్న రైతుల సంఖ్య - 1,00,371 మందికి మాత్రమే అని తెలిపారు. రైతు భరోసా నిదులు తమ తమ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందని రైతు స్వరాజ్య



వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. జిల్లాలో రైతు భరోసా నిధులు జమ కానటువంటి రైతుల సంఖ్య 62 వేల 978 మందికి జమ కానటువంటి పరిస్థితి దాపూరించిందని అన్నారు.ఒక పక్కరాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీలో స్పష్టత లేకపోవడంతో జిల్లాలో పంట రుణమాఫీ కానీ రైతులు 27,432 మందికి రుణమాఫీ కానటు వంటి పరిస్థితి ఉందని అయన అన్నారు.రైతు భరోసా ఇచ్చేదానిలో స్పష్టత లేదు,పంట రుణమాఫీలో స్పష్టత లేని కారణంగా రైతులు ఆర్థికంగా ఎదగాలేని పరిస్థితి ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున:పరిశీలన చేసి రైతులందరికి రైతు భరోసా నిధులతో పాటు పంట రుణమాఫీని చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో రైతులు ఎస్. రాంరెడ్డి, కె గంగాధర్, బి. చరణ్ దాస్, కె మురళీధర్ రెడ్డి, నారాయణ, ఐ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం





శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3,కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం.ఈ రోజు కూకట్పల్లి ఎమ్మెల్యే మరియు శేరిలింపల్లి బీఆర్ఎస్ ఇంచార్జ్ శ్రీ మాధవరం కృష్ణ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు , మాజీ కార్పొరేటర్ రంగారావు , గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబొయిన రవి యాదవ్ మరియు శేరిలింగంపల్లి 106వ డివిజన్ తో పాటు అన్ని డివిజన్ల సీనియర్ నాయకులతో పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు గారు సమావేశంలో ఉద్బోధన చేస్తూ,బీఆర్ఎస్ పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలి. ప్రస్తుతం శేరిలింగంపల్లి లో జరిగే విధ్వంసాన్ని తీవ్రంగా ఖండించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే విధ్వంసం గురించి ప్రజలకు వివరించాలి. ప్రతి ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికే గమనిస్తున్నారు. ప్రాణికోటి మరియు భవిష్యత్ తరాల ప్రయోజనం కోసం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హరిత హారం పేరుతో ప్రకృతిని రక్షించి, చెట్లు నాటారు.బీఆర్ఎస్ పాలనలో శేరిలింగంపల్లి అభివృద్ధి మార్గదర్శకంగా నిలిచింది. ఇప్పుడు జరిగే కాంగ్రెస్ ప్రభుత్వ విధ్వంసాన్ని ప్రజలు గమనిస్తున్నారు.

# పోక్సో-అత్యాచార బాధితులకు అండగా "పోలీస్ అక్క" ప్రోగ్రాం ద్వారా మేమున్నాం అంటూ భరోసా

**-నిర్మల్ జిల్లా పోలీసులు మీ పోలీస్ ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 03:- పోలీస్ అక్క ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలో గతంలో పోక్సో కేసు బాధితులు మరియు అత్యాచారానికి గురి అయిన బాధితులకు మేమున్నామనే భరోసా కల్పిస్తూ భరోసా నిధుల నుండి ఆ బాధిత మహిళలకు , మైనర్ ఆడ పిల్లలకు ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అందజేశారు. గురువారం జిల్లా ఎస్పీ ముఖ్య కార్యాలయంలో మొత్తం 9 అత్యాచార మహిళా బాధితులకు ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, అత్యాచారం, బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సమస్యలను ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు ఉమెన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను అక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళలు, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ అన్నారు. గతంలో చిన్న చిన్న మనస్పర్ధలతో దూరంగా ఉంటున్న కుటుంబాలకు భరోసా సిబ్బందితో కౌన్సిలింగ్ ఇచ్చి సుమారు 50 కి పైగా కుటుంబాలని కలపటం జరిగింది. జిల్లాలో మహిళల భద్రత కోసం వారి వెన్నతో ఉంటూ షి టీమ్, భరోసా సిబ్బందితో మహిళల భద్రత కోసం నిరంతరం జిల్లా పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కోర్టు లో విచారణ లో ఉన్న పోక్సో మరియు అత్యాచార కేసులను నిరంతరం ఒక ప్రత్యేక పోలీస్ అధికారులతో ఎస్పీ సూచనలతో అపరాధులకు శిక్షలు పడేవరకు ప్రాసిక్యూషన్ అధికారుల సహాయంతో సాక్షులను ప్రవేశపెట్టి నేర నిరూపణ చేయటం జరుగుతుంది. దీని ఫలితంగా గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు 9 కేసుల్లో నేర నిరూపణ అయ్యి దోషులకు శిక్షలు పడ్డాయి అని తెలియజేసారు. ఇటువంటి కేసుల పర్యవేక్షణ కోసం ఆదిలాబాద్ కోర్టులో జిల్లా నుండి ఒక పర్యవేక్షణాధికారిని నియమించటం జరిగింది. జిల్లాలో మహిళలపై అఘాయిత్యాలు చాలా తగ్గుముఖం పట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పి తో పాటు భరోసా ఇన్చార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్, భరోసా







సిబ్బంది జ్యోతి, శిరీష, స్వప్న, సుమలత పాల్గొన్నారు.

## వీణవంక మండల ప్రత్యేక అధికారిగా సల్మాన్ రాజు



**- ఘన స్వాగతం పలికిన మండల అధికారులు..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 3.వీణవంక మండల ప్రత్యేక అధికారిగా ఏప్రిల్ 2 న జిఎం ఇండస్ట్రీస్ అధికారి సల్మాన్ రాజు బుధవారంబాధ్యతలుస్వీకరించగా,వీణవంక ఎంపీడీవో మేరుగు శ్రీధర్, కార్యాలయ సిబ్బంది, పూల మొక్క అందజేసి, శాలువా కప్పి ఘన స్వాగతంపలికారు.

# మూగజీవాలపై కరుణ చూపని కాంగ్రెస్ ప్రభుత్వం

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 3,అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షురాలు వల్లెపు అనిత కొన్ని రోజులుగా హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలో జరుగుతున్న విధ్వంసాన్ని, ప్రకృతి జీవన వైవిధ్యాన్ని కాపాడాలి,విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి, ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాల వల్లేపు అనిత ప్రభుత్వానికి డిమాండ్ చేశారు , మియాపూర్ డివిజన్ ముజఫర్ అహమ్మద్ నగర్లో నుండి ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వల్లేపు అనిత మాట్లాడుతూ, గత వారం రోజులుగా సోషల్ మీడియాలో జనానికి నిద్ర లేకుండా చేస్తున్న ఒక సంఘటన హెచ్సీయూ వివాదం, ఇది చూసిన వారెవరైనా స్పందించకుండా ఉన్నారంటే వారికి హృదయం లేదనే చెప్పాలి.ఆ యూనివర్సిటీలో చదువుతున్న పిల్లల్ని అబ్బాయిలు,అమ్మాయిలు అనే తేడా లేకుండా జుట్టు పట్టుకుని ఈడ్చి కొడుతుంటే ఒక తల్లిగా స్పందించకుంటే మన%శీ% బిడ్డల్ని కన్నవాళ్ళము కాము ఎవరిచ్చారు ఈ పోలీసులకి ఇంత అధికారం, ప్రజాపాలన చేస్తాం ప్రజా ప్రభుత్వం నిర్మిస్తామని యూనివర్సిటీలో ఓట్లు అడుక్కునప్పుడు మీరు మేము ఒకటన్నారు, సంవత్సరం తర్వాత నాయకులుగా వచ్చి రేపటి తరానికి భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. ఇదంతా పట్టని జన%శీ% సన్నబియ్యం తెచ్చుకోవడానికి క్యూలు కడుతున్నారు. మరి రేపటి మన పిల్లలు ఎక్కడ చదువుకోవాలి ఎక్కడ ఆడుకోవాలి ఎలాంటి వాతావరణం లో పెరగాలి, ఎందరో మేధావుల్ని తయారు చేసిన హెచ్సీయూ కి ఈ కర్మ ఏంటి. ఢిల్లీలో లాగా పొల్యూట్ ఎయిర్ మన పిల్లలకి కావాలా, మనమే అలాంటి పరిస్థితిని రావడానికి ప్రభుత్వానికి సహకరిస్తున్నామా, చూస్తుంటే ఈ నాయకులు మయన్మార్, బ్యాంకాక్ లాగా హైదరాబాద్ ని కూడా భూకంప ప్రాంతంగా మార్చేలా ఉన్నారు.అప్పుడు మన పిల్లలు యూట్యూబ్లో రీల్స్ చేసుకొని బతకాల, ఒకసారి ఆలోచించండి.



మాట్లాడితే గుంటనక్కలనే ఈ ముఖ్యమంత్రి పెద్ద గుంట నక్క అని ఆయన మంత్రులే ఒక పెద్ద గుంట నక్కలు అని మన ప్రజలకు అర్థమైంది,కాబట్టి ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీ పిల్లల మీద పెట్టిన కేసులు సత్వరమే ఎత్తివేయాలి. ఆ భూమి మొత్తం నాలుగు వందల ఎకరాలు యూనివర్సిటీ పరిధిలో ఉందని ప్రభుత్వం .ఏ వచ్చినా దాన్ని అన్యాక్రాంతం చేయకూడదని తెలుసుకోవాలి కోర్టుని అడ్డం పెట్టుకుని ఆడుతున్న నాటకాలు వెంటనే ఆపివేయాలి, ప్రజావ్యతిరేక పనులు చేయమని ఏ కోర్టు చెప్పదు హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూర్చింది చాలు అడవులు,వనాలు,విద్యాలయాలు కూడా కూల్చేసి మట్టితో పరిపాలన చేయాలనుకుంటున్న ఈ గవర్నమెంట్ ని చూసి జనం సిగ్గు పడక ముందే ఇవన్నీ ఆపేయాలని సూచించారు,

## తెలంగాణ ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులకు పూల మొక్కలు అందించి సాదరంగా ఆహ్వానించిన ఆర్డీవో ఆలయ ఈవో

వేములవాడ,ఏప్రిల్,3, తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా లో పర్యటన నేపథ్యంలో వేములవాడ రాజన్న ను దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య, మరియు సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబూ నాయక్ ,కొంకటి



లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్,రేణికుంట్ల ప్రవీణ్,లకు ఆలయ ఈఓ కె వినోద్ మరియు ఆర్డీవో ఎస్ రాజేశ్వర్ లు ఆలయ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలు అందించి స్వాగతించారు వీరి వెంట స్థానిక తాసిల్దార్ విజయ ప్రకాష్ ఆలయ ఏ ఈ ఓ అశోక్ మరియు జిల్లా యంత్రాంగం ఉన్నారు.

